
# మచ్చలేని సంఘమునకు ఇది సమయం

దేవుడు నన్ను సంఘం లోనికి పిలిచినపుడు, ఆయన జరుగనున్న కొన్ని విషయములను నాకు ఒక దర్శనంలో చూపాడు. నేను యేసుక్రీస్తు శరీరంపై చూచిన మూడు పెద్ద మచ్చలను గురించి తెలియపరుస్తున్నాను.

ఆ సమయంలో ఆయన అన్నాడు.


**“అవి మాదిరిలు అయియున్నవి”**



---

ఈ పుస్తకము మధ్య భాగములోనున్న మచ్చను గురించి

**“దశమ భాగము”** యిచ్చు ప్రక్రియ ఆయన శరీరమైన సంఘము ద్వారా చూపబడు దైవ నీతియై యున్నది!



## రచయిత నుండి

పరలోక స్వర్గములో వివాహాలు లేవనీ ఏసుక్రీస్తు ఎందుకు తెలియపరచాడంటే, భూమిపై ప్రభువునకు, సంఘమునకు జరిగిన వివాహము స్పష్టము చేయబడినది కాబట్టి ప్రభువు నన్ను సంఘములోనికి పిలిచినపుడు ఆయన ఏసుక్రీస్తు యొక్క వధువు ధరించు అంగీని నాకు చూపాడు. అది పరలోకంలో లేదు, భూమిపై ఉంది. వివాహం చేసుకోవటమంటే నిబంధనావళి లోనికి రావటం. అయితే ప్రపంచంలోని సంఘాలు ప్రభువుకు సంబంధించిన నిబంధనావళితో చేరలేదు.

మీరు చదవబోయే విషయాలు, మీరు ప్రభువుకు ఏ విధముగా సేవ చేయగలరు, ఆయనను ఇతర ప్రజల వద్దకు మీరు ఏ విధముగా తీసుకుపోగలరు అనే విషయాలను ఒక బొమ్మ ద్వారా చూపుతుంది. మీ పేరునకు లేక మీ సంఘము యొక్క పేరునకు బదులుగా ఆయన యొక్క నామాన్ని ఏవిధముగా తీసుకుపోగలరు అను విషయాన్ని మీరు శోధించవలసియుంది.

బైబిల్ గ్రంధంలో భవిష్య కాలమున జరుగనున్న విషయములను గురించి గత కాలములోనే తెలియపరచబడినవి. అనగా గొఱ్ఱెపిల్లతో సంఘము యొక్క వివాహమునకు ప్రత్యేకమైన ఈ మచ్చను సిద్ధపరచవలసియున్నది. వివాహము చేసుకొనుటకు సంఘము ప్రభువుతో నిబంధన చేసుకొనవలసియున్నది. అప్పుడు మాత్రమే ఆయన తన యొక్క వధువును మానవ సంబంధమైన శత్రువు నుండి కాపాడగలడు. ఈ పేజీలలో ఆ రక్షణకు సంబంధించిన విషయాలు పరిశుద్ధాత్మ వలన చెప్పబడినవి. వధువు ఈ రక్షణలోనికి రాగానే, ఆమెలో ప్రభువు యొక్క మహిమను చూడగలము, ఎందుకంటే అటువంటి రక్షణను వేరొకరు ఎవ్వరు కలగచేయలేరు. ప్రభువు తప్ప, వధువు మాత్రమే అట్టి కీర్తిని పొందదు, కాని అందుకు సాక్ష్యమిస్తుంది, అదేమంటే యీ ప్రపంచానికి ఆయన ఒక్కరు మాత్రమే నిజమైన దేవుడని, ఆ దేవుడు తన కుమారుని మన పాపముల కొరకు అర్పణ చేసినాడని.

**రాయ్ సాజేక్**

---

**కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 2 :12,13**

*"దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలుసుకొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము"*

ఈ పుస్తకంలో ఈ గుర్తు మనకు అర్ధమగుటకు దేవునిచే యీయబడిన "ఆత్మ సంబంధమైన విషయాన్ని" గుర్తిస్తుంది.



## విషయ సూచిక


1. మంచివారు ఎందుకు పోతారు, చెడ్డవారు ఎందుకు జీవిస్తారు? పనివారల దశాంశమునకు, ఏసుక్రీస్తు శరీరము ద్వారా దేవుని యొక్క నీతిమంతము అనేదానికి నా పరిచయము. ... పేజీ -4
2. శిష్యులు ప్రభువు యొక్క సంపదను ఏవిధంగా విడుదల చేయవలెనని తెలుసుకొన్నారు ... పేజీ -5
3. ఆయన సంపదను ఖర్చు చేయవలసి విషయంలో దేవుడు ఏమి చెప్పచున్నాడు ... పేజీ -10
4. ప్రభువునకు దశాంశముగా ఇవ్వబడినపుడు సిలువ వద్ద ఏమి మార్పు చెందింది ... పేజీ -14
5. నేను నా దశాంశాన్ని ఇవ్వనట్లయితే ఏమి జరుగుతుంది? లేక విశ్వాసముతో ఒక సంఘానికి తెలియక వచ్చినట్లయితే అది వ్యభిచార సంబంధమైన విషయముల కొరకు ఆ సంఘము ఖర్చు చేస్తున్నట్లయితే ఏమి జరుగుతుంది? ... పేజీ -15
6. మానవ సంబంధమైన బాకీ విషయంలో నా అనుభవము - లేక కారణము లేకనే శాపము సంభవించదు. సామెతల గ్రంధం 26:1,2 బాధలనుండి ఆయన రక్షణ (శాపం) ... పేజీ -23
7. ప్రభువు న్యాయ సమ్మతముగా ఆయన యొక్క వధువును రక్షించగోరుచున్నాడు ... పేజీ -26
8. నా ఆలోచనకన్న మిన్నగా దేవుడు ఆయన యొక్క రక్షణను చూపాడు ... పేజీ -31
9. దేవుడు చాలా తేలికగా చూపాడు. సామెతల గ్రంధం 26:1,2 బాధల నుండి ఆయన రక్షణ (శాపం) ... పేజీ -37
10. అదనం, అదనం హైవే రహదారిపై ఆపద సంభవించినపుడు స్త్రీ ఆత్మ సంబంధమైన కారణాన్ని కనుగొంటుంది ... పేజీ -41
11. దేవుడు నన్ను అడిగాడు "గడచిన సంవత్సరము కన్నా నీవు ఆరోగ్యముగా ఉన్నావా?" అని ... పేజీ -44
12. మలాకి 3 మన కాలానికి సంబంధించి భవిష్యత్తును తెలుపుతుంది ... పేజీ -47
13. ప్రకృతిలో పాపరహితమైన వెండితో తయారుచేసిన ఒక మనిషిని నేను చూచాను... పేజీ -50
14. దయ్యముల సంబంధమైన వానిని ఏసుక్రీస్తు శోధించాడు మరియు ప్రభువు సంపదను విమోచించు విషయంలో చిన్న సలహా మరియు సహాయము ... పేజీ -61
15. నీవు ఇప్పటికీ నన్ను విశ్వసించుచున్నావా? ... పేజీ -63

## మంచివారు ఎందుకు పోతారు?
## చెడ్డవారు ఎందుకు జీవిస్తారు?

### పనివారల దశాంశమునకు, ఏసుక్రీస్తు శరీరము ద్వారా దేవుని యొక్క నీతిమంతము అనేదానికి నా పరిచయము.

చాలా సంవత్సరముల క్రిందట అనగా నాకు 20 సంవత్సరాల వయస్సులో నాకొక మంచి క్రైస్తవ స్నేహితుడుండేవాడు. అతడు సమాజము కొరకు కష్టపడి పనిచేసేవాడు. ఒక విషయంలో అతడు నాకు 4-హెచ్ నాయకుడు. చాలా చిన్న వయస్సులో క్యాన్సరు వ్యాధివల్ల చనిపోయాడు. నాకు మరొక ముసలి వ్యక్తి 100 సంవత్సరముల వయస్సు కలిగి క్రూర స్వభావము కలవాడు. నేను నా క్రైస్తవ సోదరుని గురించి ఏమి చెబుతానో, దానికి వ్యతిరేకంగా అతడు మాట్లాడేవాడు. ఏమైనప్పటికీ, నా క్రైస్తవ సోదరుడు చనిపోయిన తరువాత, నేను తీవ్రముగా ప్రభువును అడిగాను. "మంచివారు ఎందుకు పోతారు, చెడ్డవారు ఎందుకు జీవిస్తారు?" నాకు సమాధానం రాలేదు. ఇది దేవుడు చేసే రహస్యమని, అటువంటి వాటిని మనము అర్థం చేసుకొనలేమని నేను సమాధానపడ్డాను.

**ప్రస్తుతము,** 30 సంవత్సరాల తరువాత నేను తెలుసుకొన్నాను. "ఎందుకు" అనే మాటకు సంబంధించిన బొమ్మను గూర్చి దిగువ వ్యాసాలలో తెలియపరచబడినది. ఆ వ్యాసాలలో దేవుడు బోధించిన వాటిని, వివిధమైన గోతులను చూపుటను మీరు చూడగలరు; అట్టి గోతులు సంఘ సంబంధమైనవి, మీరు చదువుతున్న కొద్ది వ్యభిచరించు సంఘమునకు, మచ్చలేని సంఘమునకు (వధువు) గల తేడాలను మీరు తెలుసుకొనగరు. వ్యభిచారము, వధూత్వము, దశాంశము, శాపములు లేక మొదలగు వాటిని గురించి దిగువన ఏదో ఒక వ్యాసంలో తెలియపరచబడవచ్చును. ఇది చాలా తేలిక ఎందుకంటే అవి ఒకదానితో ఒకటి కలిపి పెనవేయబడినవి.

మీరు, రక్షణను గురించి నేను మాట్లాడతానేమోనని మీరు చూస్తున్నారు. యోబు వ్రాసిన గ్రంథమునకు భిన్నముగా వ్రాయబడిన ఒక పుస్తకమును మీరు చూడగలరు. దేవుడు యోబు గ్రంధాన్ని గూర్చి నాతో మాట్లాడాడు. ఏసుక్రీస్తు రక్షణ మార్గములో నడిచాడు. ఆయనకు ఒక కంచె ఉన్నది ఎందుకంటే ఆయన దేవుడు కాబట్టి. దేవుని కొరకు సిద్ధపరచబడిన వధువు రాకడను తెలుపు స్థితి.




## శిష్యులు ప్రభువు యొక్క సంపదను ఏ విధముగా విడుదల చేయవలెనో తెలుసుకొన్నారు.

మనము వ్యక్తిగతముగాను, లేక ఒక సంఘముగాను ఒక రాజుకు సేవ చేయుచున్నామని అర్థం చేసుకోవలసియున్నది. ఆయన రాజే కాదు "రాజులకు రాజు". లేఖనములో దేవుడు రాజు యొక్క చిత్రమును, రాజు యొక్క సామ్రాజ్యమును చూపియున్నాడు. ఎందుకంటే అవి ఆయన యొద్దకు చేరు మార్గములు. క్రైస్తవులమైన మనము ఆ చిత్రాలను చూచి తెలుసుకోవలసి యున్నది.

శిష్యులు ఏసుక్రీస్తును తమ యొక్క రాజుగా నమ్మారు. రాజుతో కూడియుండి ఆయనకు సేవ చేయటాన్ని మీరు ఊహించగలరా? రాజుకు ఒక గౌరవము, మర్యాద, ఆయన కార్యాలయము పట్ల గౌరవము, రాజు స్థానములో ఉండిన వ్యక్తి పట్ల చూపవలసియున్నది. పరిస్థితులు సక్రమముగా యుండినపుడు, నేను మీకొక విషయం చెబుతాను, మీరు చేయవలసినది ఏమీ లేదు. రాజును గురించి మీరు కలవరపడవలసిన పనిలేదు. ఆయన కొరకు సిద్ధపరచడిన వధువు పట్ల కూడా వ్యాకులత చెందవలసిన పనిలేదు. (సంఘం, వదువు).

నీవు ఒక సేవకుడివై యుండి, రాజుకు ఒక రాయబారి వలె యుండినట్లయితే, ఆయన యొక్క వ్యాపారాన్ని నీవు ఏ విధంగా చేస్తావు? రాజు నిన్ను వేరొకరికి కారును గాని, డబ్బును గాని ఆయన కొరకు ఇమ్మని చెప్పినట్లయితే ఆ పనిని నీవు నెరవేర్చిన పిదప నీవు ఏమి చెప్పెదవు? నీవు ఏమని చెప్పెదవంటే ఆ వ్యక్తితో 'రాజు నీకు దీనిని పంపియున్నాడు' లేక 'రాజు దీనిని నీకు ఇవ్వమని చెప్పినాడు'. నీవు దానిని ఇచ్చినట్లయితే అందులకు ఘనత నీవు పొందుదువు గాని, రాజు కాదు. ఏసుక్రీస్తు ప్రజలకు ఎల్లవేళలా ఇచ్చియున్నాడు. ఒక శిష్యుడు ఈ సంపదను ఒక విధవరాలికి, లేక బీదవానికి లేక ఒక అణచివేయబడిన వానికి ఇచ్చినపుడు వారేమంటారంటే "ప్రభువు దీనిని నీకు ఇమ్మని చెప్పియున్నాడు" వారు ప్రభువు సంపదను ఆయన నామమున యిచ్చియున్నారు ఎందుకంటే వారు ఆయనను రాజుగా సంపదను ఆయన నామమున వినియోగించుచున్నట్లయితే, ఆ యొక్క ఘనత ఎవరు పొందుతారు? నీవు గాని, సంఘము గాని రాజు కాదు, మీరు ఆయనకు సేవచేయువారు మాత్రమే.




కొద్ది సంవత్సరాల క్రిందట, ప్రభువు నాతో సంబంధము ఏర్పాటు చేసుకొనినపుడు, ఆయన మరల మరల ఆయనచే సంతకములు చేయబడిన చెక్కులను రాత్రి సమయములలో నాకు చూపాడు. ఈ చెక్కులన్నియు ఆయనచే సంతకములు చేయబడి, వాటి పై ఎడమ భాగంలో ఖాతా యజమాని హోదా 'ఏసుక్రీస్తు' అని యున్నవి. దిగువ ఎడమ చేతి మూల భాగంలో ఈ విధంగా వ్రాయబడి ఉంది "యేసు". ఈ విషయాన్నింటిని నేను అర్థం చేసుకొనలేదు, కొంతకాలము గడిచిన పిమ్మట ప్రభువు నిజముగా ఏమి చెప్పినాడు అనే విషయములు అర్థం చేసుకొన్నాను. ఈ చెక్కులన్ని వేరువేరు వ్యక్తుల కొరకు,

వేరువేరు మొత్తములతో వ్రాయబడి ఉండినవి. కాని అందుకు సంబంధించిన సమాచారం, సంతకము, ఖాతా, ఎవరి నుండి, ఎందుకొరకు అనే విషయాలు అన్ని 'ఏసు' కొరకు, మొదట్లో నేను ఆశ్చర్యపోయేవాడిని, ఎందుకంటే ఆ చెక్కులలో ఏ ఒక్కటీ నాకు చెంది యుండలేదు, నేను నమ్మి కలిగినవాడిని అయినప్పటికిన్నీ.

మీరు జీవితాలను మార్చదలచుకొన్నారా? మీ సంఘం జీవితాలను మార్చాలను కొంటున్నారా? మంచిది– మీరు గాని, మీ సంఘము గాని ఆ పనిని చేయలేరు. యేసు మాత్రమే నిజమైన జీవితములను మార్చేవాడు, మీరు గాని, మీ సంఘము గాని ఏసు కొరకు ద్వారము తెరుచువారు మాత్రమే ఏసు మాత్రమే నిజముగా జీవితములను ఒకరి తరువాత ఒకరుగా మార్చువాడు. ఆయన సంపదను, ఆయన నామమున వారి యొద్దకు తీసుకొనిపోవుట సంభవించున్నారు. వారు ఎక్కడ ఉన్నప్పటికి, ఏసును వారితో ముఖాముఖి పరిచయము చేసి, ఆ సమయములో ప్రభువుతో వారికి గల సంబంధమును స్థిరపరచవలసియున్నది. లేఖనము ఏమి చెబుతున్నదంటే ఏసు గ్రంథకర్త, ప్రజల యొక్క విశ్వాసమును నెరవేర్చువాడు అని. నేను కాని, సంఘముగానీ, మీరు కాని కాదు. ఆయన నామములో ప్రభువు యొక్క సంపదను విమోచించుట అంటే ప్రభువు ఆ వ్యక్తి యొక్క విశ్వాసముపై పనిచేయుచున్నాడు అని అర్ధం.

యేసు ఒక నాస్తికుడిని, అనుమానాస్పదుడిని తనకు తాకుటకు అనుమంతిచాడు. అనుమానాస్పదుడు అవిశ్వాసి ఇదివరలో ఎవ్వరునూ బోధించని గొప్పవైన ధార్మిక ఉపన్యాసాలను విన్నాడు. చనిపోయినవాడు మృతులలో నుండి లేపబడుటను అతడు చూచాడు. అంతేకాక ఎన్నో అద్భుతాలు మరియు ఆయన నమ్మికగొనని ఎన్నో విషయాలు చూచాడు. ఆయన పేరు తోమా.

*"తరువాత తోమాను చూచి – నీ వ్రేలు ఇటు చాచి నా చేతులు చూడుము, నీ చెయ్యి చాచి నా ప్రక్కలో ఉంచి, అవిశ్వాసివి కాక విశ్వాసివై ఉండుమనెను"* –యోహాను 20:27

యేసు తోమా అవిశ్వాసమును పోగొట్టుటకు తనను తాకుటకు అనుమతించినాడు. తోమా తరువాత విశ్వాసి అయినాడు.

ప్రభువు యొక్క శక్తి నిరూపణకు ఒక ఉదాహరణ మాత్రమే. నా తోటి సేవకునితో నేను పొందిన అనుభవాన్ని మీతో పంచుకొనదలిచాను. ప్రభువు ఆయన సేవ చేయు పూజారిని గూర్చి బోధచేయునట్లు నేను జీవించియున్న యేసుక్రీస్తుతో నా యొక్క అనుభవాన్ని ప్రజలతో పంచుకొనుచున్నాను. నేను పొందిన అనుభవాలను ప్రజలతో పంచుకొనుమని ప్రభువు నాతో చెప్పిన విషయమును నేను ఎరుగుదును. చివరిగా, పరిశుద్ధాత్మ ఒక తోటి సేవకునితో ఏమి చెప్పినదంటే, ప్రభువుకు చెందిన కొంత సంపదను ఒక వ్యక్తి వద్దకు తీసుకుపొమ్మని, మేము ఆ వ్యక్తి ఇంటిలోనికి ప్రవేశించి, సంపదను ఆమెకు అందచేసినపుడు, పరిశుద్ధాత్మ ఈ విధంగా నడిపించాడు' ప్రభువు ఈ సంపదను నీకు ఇమ్మని చెప్పినాడు" ఆమె "శపించుట మరియు వాగ్ధానాలు చేయుట ప్రారంభించింది. ఆమె ప్రార్ధనా ఫలము ఖచ్చితంగా ఆ మొత్తం. ఆమె స్వలింగ సంపర్కముగల జీవితాన్ని ఆమె కొనసాగించుటను మీరు చూడగలరు. ఆమె ప్రభువుతో, ఆమె కోరిన మొత్తమును ఆయన ఇచ్చినచో, తన జీవన విధానాన్ని మార్చుకొని, సంఘమునకు వెళ్లగలనని ఆమె చెప్పింది. ముఖ్యమైన విషయమేమిటంటే, ప్రభువు ఆమె జీవితముపై ప్రభావము చూపగలడు. ఆమె శుభ సందేశాన్ని గురించి తెలిసినది కాదు, దేవుడొకడున్నాడని నమ్మిక గల వ్యక్తి. (ఆమెకు ప్రస్తుతం ఒక



చిన్న కుమార్తె ఉన్నది).

పరిశుద్ధాత్మ తీసుకొనమని మిమ్ములను కోరినపుడు నిజంగా ఏమి జరుగుతుంది. బహుశా 850 డాలర్లు ప్రభువు యొక్క సంచి నుండి ఒక హేతువాదికి లేక ఒక అనుమానస్పదునికి ఇచ్చినట్లయితే మీరంటారు "ప్రభువు దీనిని మీకు ఇమ్మనినాడు" అది ఆ వ్యక్తికి అవసరతలు తీర్చుకొనుటకు కావలసిన ఖచ్చితమైన మొత్తము. ఈ వ్యక్తిగతంలో శుభ సందేశాన్ని విన్నాడు కానీ దానిని తిరస్కరించాడు. ప్రస్తుతం ఏమి జరుగుతుంది? జరగనున్న విషయాన్ని ప్రభువు నాకు చూపాడు, అపనమ్మకము అనే కఠినమైన పెంకును పగులగొట్టాలి, ఎందుకంటే జీవించియున్న, ప్రేమాస్పదుడైన యేసుక్రీస్తును ఆ వ్యక్తి వద్దకు తీసుకుపోవుటకు, ప్రజలు, వారి నమ్మకాలు, పరిస్థితులు ఏమైనప్పటికీ, వారు నమ్మికగలవారుగా ఉండాలని యేసుక్రీస్తును కోరుకొనుచున్నాడు.

హేతువాది విషయంలో, లేఖనముల ద్వారా వానినుండి మనము ఏమియును ఆశించలేము. ఎందుకంటే హేతువాది శుభ సందేశాన్ని తిరస్కరించాడు కాబట్టి. ఆ స్త్రీ తప్పుగా జీవిస్తున్నానని తెలిసినప్పటికి, తాను మార్పు చెందుతానని దేవునికి వాగ్ధానము చేయలేదు. లేఖనములను బట్టి ఆమె తెలిసియు తప్పుగా జీవనము చేయుచూ, మార్పుచెందుటకు సిద్ధపడనందున చేయవలసినదేమియు లేదు. ఆమెను జీవించియున్న యేసుక్రీస్తు ప్రేమించుచున్నాడని, ఆమె యున్న పరిస్థితులలో ఆమెను తాకుతున్నాడని ఆమెకు తెలుపవలసియున్నది. ఆమెను ఆమె యొక్క అవసరతలో ఆయన స్వయముగా కలుసుకొనగలడు.

దేవుడు మనకు బోధించుచున్నప్పుడు మనము ఎన్నో అద్భుతాలను అనుభవిస్తాము. ఒక విధవరాలి తలుపు తట్టి, ప్రభువు సొమ్ము ఆమెకు అందజేస్తూ "ప్రభువు దీనిని నీకు ఇమ్మనినాడు" అని చెప్పినట్లయితే, అది ఆమెకు, ప్రభువుకు మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తుంది. దీనిని వేరొక మార్గము ద్వారా పొందలేము. ఆ విదవరాలు ఆ నెలకు సంబంధించిన చెల్లింపులు చేయుటకు కావలసిన ద్రవ్యమును దయచేయమని ప్రభువును మిక్కిలిగా ప్రార్ధన చేసినపుడు అది ఎంతో ఘనమైనది. ప్రభువు వేరొకరికి తన సొమ్మును ఆమెకు అందచేయుమని కోరినట్లు ఆమె తెలుసుకొనినట్లయితే, ఆమె విశ్వాసము పెంపుచేయబడును. విధవరాండ్రకు తాను ఇచ్చిన మాటను నెరవేర్చుటలో ప్రభువు సమర్ధుడు. ఇందుకు ఇక్కడ మరిన్ని కారణాలున్నవి.

సరియయిన మార్గంలో ప్రభువు సంపదను విమోచించుట ద్వారము తెరచియుంచుట మాత్రమే. అది అపనమ్మకమును సూచిస్తుంది. అది ఒకరి తరువాత ఒకరిని ప్రభువుతో సంబంధము ఏర్పరుస్తుంది. అది ఎల్లప్పుడు ప్రభువు కొరకు ద్వారమును పగులగొడుతుంది. అది నూరు శాతం అవకాశమనే ద్వారమును, ఒక వ్యక్తి యొక్క రక్షణ కొరకు, రక్షణ పనివారలు అర్ధం చేసుకొనుటకు ఉపయోగపడుతుంది.

పరిశుద్ధాత్మ సూచన మేరకు ప్రభువు దశాంశమును సరియయిన మార్గములో విమోచించుటకు ప్రజలు ఏదో ఒక సమస్య కొరకు దేశమంతటా తిరగుతున్నట్లు నటిస్తారు. ప్రభువు నాకు బోధించునపుడు ఈ సమస్యను గురించి నాతో చర్చించినాడు. మీరు "ప్రభువు దీనిని నీకు ఇమ్మని చెప్పినాడు" అని చెప్పినట్లయితే, అది తప్పనిసరిగా ఆయన యొక్క దశాంశ భాగము నుండి వస్తుంది. వారితో వ్యవహారము జరుపుటకు ఆయన కోరినట్లయితే ఆయనకు న్యాయపరమైన హక్కు ఉండినది.

మధ్యమునకు బానిసైన ఒక వీధుల యందు సంచరించే వ్యక్తికి ప్రభువు సంపదను "ప్రభువు దీనిని నీకు ఇమ్మనినాడు" అని ఇచ్చినట్లయితే వానికి సహాయము చేయుటకన్నా ఆ దినమున ఆహారము కొని ఇచ్చుట మంచిది. తరువాత చెప్పబడిన విషయము మంచిది, కానీ అది ప్రభువు యొక్క పనిని నెరవేర్చజాలదు. బహుశా మనము అన్ని పరిస్థితులలోను పరిశుద్ధాత్మ వైపునకు తిరగవలసియున్నది. ఎందుకంటే ప్రతి పరిస్థితి వేరుగా యుండును గనుక ప్రభువు నాకు ఈ ఆలోచనను ఇచ్చాడు. "వారు నా డబ్బును త్రాగనట్లయితే, నేను వారితో వ్యవహారము జరుపలేను, ఏ విషయము మిమ్ములను ఆలోచింపజేస్తుంది. ఆ పానీయం వారి కడుపులో కాల్చబడవలెనని నేను కోరుకుందునని మీరు ఆలోచించరా?

మీరు ప్రభువు డబ్బును విమోచించినపుడు అది మీ వలన కాదు. ఆయన వలన ఒక్క విషయమేమంటే మీరు ఆయన నామమున విమోచన చేయుచున్నారు. వారు అడగకుండినట్లయితే మీరు వెళ్లు సంఘములలో వేరేవరికిని చెప్పరాదు. ఆ వ్యక్తిని లేఖనముతో ప్రభావితము చేయరాదు. మీరు ఆ పనిని చేసినట్లయితే ఆ వ్యక్తిని మీరు "ఒకరి తరువాత ఒకరు" నుండి వేరుపరచిన వారగుదురు. మీరు ఆ వ్యక్తి వద్దకు ప్రభువును, ఆయన యొక్క ప్రేమను తీసుకుపోవలసియున్నది. ప్రభావితము చేసి వేరొకరిని మీ సంఘమునకు రమ్మని చెప్పుటకు ప్రయత్నించుట, ఇట్టి స్థితిలో వ్యభిచరించుటయే కాగలదు. అది వ్యభచరించు భార్య చేయు క్రియ అయియున్నది. ఆమె ఆమె భర్త ప్రభువు కన్నా విలువను ఎక్కువగా ఆకర్షిస్తుంది. ఆయన మాత్రమే నిజముగా జీవితమును మార్చగలిగినవాడు. ఆమె కాదు.

సంఘమును గూర్చి మరింత సమాచారము తెలుసుకోవలెనంటే ఆమె కొరకు ప్రభువు కన్నా పురుషులను ఆకర్షించు విషయములో, గతంలో నిజముగా జరిగియున్న, మంచిగా కనిపించుచు, సంఘమునకు, ప్రపంచమునకు సంబంధించి ఒక చిత్రాన్ని నేను చిత్రించియున్నాను. న్యూయార్క్ నగరమునకు చెందిన అత్యంత భాగ్యవంతమైన ప్రదేశము, మరియు అదే నగరానికి చెందిన మిక్కిలి బీదలు నివసించే ప్రదేశములకు సంబంధించిన ఒక కథ టెలివిజనులో వచ్చుచుండగా నేను చూస్తున్నాను. అది చాలా సంవత్సరముల క్రిందట ప్రారంభించబడి, మూసివేయబడు సమయములో ఆ ప్రజలను నడుపుటకు వేరొక వ్యక్తి పంపబడినాడు; అతడు శక్తిమంతుడు, ఆ ప్రదేశము జన సమ్మర్ధముతో నిండియుండుటచే, వారు ఒక పెద్ద నూతన భవనాన్ని లక్షల డాలర్ల ఖర్చుతో నిర్మాణము చేయుట ప్రారంభించినారు. వార్తా, టెలివిజన్ మాధ్యమాలు బీదవారి కొరకు భవనాన్ని ఏ విధముగా నిర్మాణము చేయుచున్నారో తెలుపుచున్నారు. ప్రజలతో సంభాషించు సందర్భములలో, వారు వారి సంఘాన్ని గూర్చి మాట్లాడుచున్నారు, మరియు ఆ వ్యక్తి చేసిన మంచి పనులను గూర్చి మాట్లాడుచున్నారు. అయితే, సంఘము మరియు ఆ ప్రధానమైన వ్యక్తి ఘనతను పొందుట నేను అంగీకరించుటలేదు. ప్రజల యొక్క సాక్ష్యముల వలన, వారు యేసుక్రీస్తు యొక్క సంపదను ఖర్చు చేయుచున్నారని మీరు చెప్పుదురు. కానీ ఆయన ఘనతను పొందుట లేదు. ఇది ఒక భార్య వ్యభిచరించు క్రియ, యేసుక్రీస్తు యొక్క సంఘము.

ప్రభువు సమూహమునకు చెందిన వారిని సమావేశపరచి మాకు తెలియచేసిన విషయాలను నేను జ్ఞప్తిచేసుకొన్నాను. సాధారణ సంఘ విషయాలను మాత్రము చేయు మేము మరింతగా చేయాలని ఆశించుచున్నాము. ప్రభువు ఏమి చెప్పాడంటే "మీరు ఏమైతే చేయుచున్నారో అది



మంచిది, కానీ అది నాకు సంబంధించినది కాదు".

ఏ ప్రధాన గుడిని గురించి అయితే నేను గమనిస్తున్నానో, దానిని గురించి నేను మీకు పెద్దది చేసి చెప్పుచున్నాను. అందువలన ఎవరు ఘనత వహించుచున్నారు? ఏ వ్యక్తి అయితే సంఘాన్ని నిర్మించాడో ఆ వ్యక్తి ఘనత వహించును. యేసుక్రీస్తు తనకు తాను గురించి చెప్పవలసిన పనిలేదు. ఇంటర్వ్యూ చేయబడిన ప్రజలు "ప్రభువు నా కొరకు దీనిని చేసినాడు" ఇది ఎంతటి గొప్ప సాక్ష్యము.

లక్షల కొలది డాలర్లు తెలియపరచబడిన వారికి ప్రభువు నామమున విడుదలచేసినపుడు, అది వ్యక్తిగత బంధుత్వాన్ని ప్రభువుతో ఏర్పాటుచేస్తుంది. అది ప్రభువు యొక్క సామ్రాజ్యాన్ని నిర్మిస్తుంది. అంతేగాని సంఘము యొక్క సామ్రాజ్యాన్ని కాదు. మీరు ఒక అడుగు వెనుకకు వేసి ఇక్కడ సన్మానము పొందినట్లయితే, ఈ ప్రధాన గుడియొక్క సామ్రాజ్యాన్ని చూచియుందురు. ఈ బొమ్మను మీరు చూస్తున్నట్లయితే భూమిపై యుండియున్న సమాజములకు చెందిన సామ్రాజ్యములను కూడా మీరు చూడగలరు. వారు, వారి పేరుపై ఏమి చేయుచున్నారో చూడడు. ప్రతి సామ్రాజ్యము తాను చేయదలచిన దాని పేరుపై చేస్తుంది. సంఘము ప్రభువు సామ్రాజ్యాన్ని నిర్మించదలచినట్లయితే, అది తప్పక ప్రభువు నామమున చేయవలసియున్నది. అంతేకాని వారిపేరుపై కాదు.

రక్షణ క్రియ కాక, యేసుక్రీస్తు నుండి వ్యక్తిగతముగా ఒకరి తరువాత ఒకరిని తాకుట చాలా ముఖ్యమైన విషయము. ఎందరో ప్రజలు సంఘము ద్వారా దీవించబడినవారై ఏమి చెప్పదరెంటే "ఆ ప్రజలు ఆ సంఘము వద్ద వారు తప్పక చక్కని ప్రజలైయున్నారు". ప్రభువు యొక్క సంపదను ఆయన పేరు మీద విమోచన చేసినపుడు ఆ విధముగా జరుగదు. అది సరియయిన మార్గము.

ప్రారంభ దినాలలో సంఘము ఆ విధముగా చేసి తనకు తెలిసిన ప్రపంచాన్ని క్రైస్తవ్యమునకు మార్చింది. నేను మిమ్ము ఒక ప్రశ్న అడుగుతాను. అపనమ్మిక గలవారిని గురించి నిజముగా మీరు జాగ్రత్త తీసుకుంటారా వారు శుభ సందేశాన్ని తిరస్కరించినప్పటికి యేసుక్రీస్తు ఆ విధంగా చేశాడు, ఆయన తన యొక్క దశాంశముతో ఇప్పటికీ జాగ్రత్త తీసుకొనుచున్నాడు. మన చేతులను ఆయన కోరుచున్నాడు.

పరిశుద్ధాత్మ తెలియచేసిన సాక్ష్యాన్ని చూడండి. ఆ సేవకునికి ప్రభువు సంపదను కోరిన మొత్తమును పాపములో జీవించు స్త్రీకి విడుదల చేయుమని చెప్పినపుడు, యేసుక్రీస్తు ఆమెను గూర్చి జాగ్రత్త తీసుకొనుట నిరూపణ చేయుచున్నది. మనము ఆ విధముగా చేయగలమా? మనము నిజముగా ప్రజలను గూర్చి జాగ్రత్త తీసుకుంటున్నామా? మనము అణగ ద్రొక్కబడినవారిని గూర్చి జాగ్రత్త తీసుకొనుచున్నామా? అలాగే అనాదల గురించి అయితే యేసుక్రీస్తు వారిని మరింతగా ప్రేమించుచున్నాడు. వారికి అపారమైన తన నిధి నుండి చాలినంత ఇచ్చుటకు సిద్ధముగా యున్నాడు. మనము తెలియక కొన్ని పనులను ఆయన పేరుపై కాక మన పేరుపై చేయుదుము. నిజంగా మనము ఎవరిని ప్రేమిస్తున్నాము?

నేను చెప్పే విషయాలను మీరు హృదయముతో తీసుకొనుటలేదని నేను అనుకొనుచున్నాను. పరలోకములోని ప్రభువు వద్ద నిలవబడిన ఒక మనిషి వలె, మీరును ఆయన వద్ద నిలబడియున్నప్పుడు నేను మీకు చెప్పెదను. "మీరు జాగ్రత్త తీసుకోవాలి".

ప్రభువు సంపదను విమోచన చేయవలసినపుడు, సంఘము ప్రభువుకు ఫలవంతముగా ఏ విధముగా సేవచేయుచున్నది తెలుసుకొనినప్పుడు ఆశ్చర్యపోదుము. ఆయన కొరకు ఫలవంతము,

తరువాత సంఘము ఆక్రమంలో ప్రస్తుతం ప్రపంచంలో ఒక ఆలోచనా మాదిరియుండినది. అది సంఘాన్ని ఫలవంతం చేస్తుంది, తరువాత ప్రభువు కొద్దిగా వ్యతిరేకంగా. అవునా?

## ఆయన సంపదను ఖర్చు చేయవలసిన విషయంలో దేవుడు ఏమి చెప్పుచున్నాడు

ఆయన నీతిమంతమైన అవసరతలకు మాత్రమే ఖర్చుపెట్టును.

కీర్తనల గ్రంధం 145:17 *"యెహోవా తన మార్గములన్నిటిలో నీతిగలవాడు, తన క్రియలన్నిటిలో కృప చూపువాడు"* ఈ లేఖనము వలన మనము తెలుసుకొన్నదేమంటే ప్రభువు చేసే పక్రియ అయినప్పటికి అది నీతిమంతముగా యుండును.

యోహాను వ్రాసిన మొదటి పత్రిక 3:7– *"చిన్నపిల్లలారా! యెవనిని మిమ్మును మోసపరచనీయకుడి. ఆయన నీతిమంతుడై యున్నట్లు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు"*

యేసుక్రీస్తు ఆయన సంపదనంతయును నీతిమంతమయిన క్రియల కొరకు ఖర్చుచేసెను. యేసుక్రీస్తు ఎవరిని నీతిమంతులని చెప్పెనో మనము చూచినట్లయితే, ఆయన గావించిన ప్రతి పనిని గమనించినట్లయితే అవి ఒక బొమ్మగా యుండి దేవుని బొమ్మకు దగ్గరగా యుండును.

మత్తయి సువార్త 25:34–37 *"అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి– నా తండ్రి చేత ఆశీర్వదించబడినవారలారా, రండి లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి, దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి, పరదేశినైయుంటిని నన్ను చేర్చుకొంటిరి, దిగంబరినైయుంటిని నాకు బట్టలిచ్చితిరి, రోగినైయుంటిని నన్ను చూడవచ్చితిరి, చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరని చెప్పును. అందుకు నీతిమంతులు ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహారమిచ్చితిమి, నీవు దప్పిగొనియుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి, ఎప్పుడు పరదేశివైయుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి, దిగంబరివైయుండుట చూచి బట్టలిచ్చితిమి"?*

యేసుక్రీస్తు యీ ప్రజలను నీతిమంతులని పిలిచాడు. వారు వారి జీవితములో వేరొక ప్రదేశములో పాపము చేసినప్పటికి, చేయనప్పటికి వారు నీతిమంతులు. దేవుని యొక్క దశాంశమును విమోచించుటలో వధువుకు, వ్యభిచారిణికి మధ్యగల ఒక తేడాను మీరు గమనించగలరు. దయచేసి దీనిని అర్ధము చేసుకొనుడి. ప్రతి నీతిమంతమైన క్రియ ఒక వ్యక్తి విషయములో ప్రత్యక్షముగా నెరవేర్చబడును. దిగువ తెలియపరచిన లేఖనములో దేవుడు తన దశాంశమును ఒక వ్యక్తికి ప్రత్యక్షముగా ఈయబడును.

ద్వితీయోపదేశకాండము 26:12,13

*"పదియవ భాగమిచ్చు సంవత్సరమున, అనగా మూడవ సంవత్సరమున నీ వచ్చుబడిలో పదియవ వంతును చెల్లించి, అది లేవీయులకును, పరదేశులకును, తండ్రి లేనివారికిని, విధవరాండ్రకును ఇయ్యవలెను. వారు నీ గ్రామములలో తిని తృప్తిపొందిన తరువాత నీవు నీ దేవుడైన యెహోవా సన్నిధిని – నీవు నా కాజ్ఞాపించిన నీ ఆజ్ఞలన్నిటి చొప్పున నా యింటినుండి ప్రతిష్ఠితమైన దానిని తీసివేసి, లేవీయులకును, పరదేశులకును, తండ్రి లేనివారికిని, విధవరాండ్రకును నేనిచ్చియున్నాను.*



*నీ ఆజ్ఞలలో దేనిని నేను మీరలేదు, దేనిని మరచిపోలేదు"*

ఈ వాస్తవాన్ని మనము అర్ధం చేసుకోవాలి. మీ కొరకు బైబిలు గ్రంధం చూడండి. అందులో "నీవు విమోచించిన తరువాత, అప్పుడు.... ఏమైనప్పటికి" లేఖనములో ఆ విధముగా చెప్పబడినది.

మీరు అనవచ్చు, "నా సంఘములోని ప్రజలు నూరుశాతం దేవుని దశాంశమును నేరుగా దేవుడు ఆయన నామమున చెప్పబడినవారికి విమోచించవలెనని దేవుడు కోరుకొనుచున్నాడా?". ఔను ఆయన సంపదను నిర్వహించుటలో నీవు ఆవిధముగా చేయవలసియున్నది.

ప్రారంభంలో సంఘమునకు ఇది ఒక పెద్ద సమస్యగా ఉండినది. అయితే అది ప్రపంచములోని ప్రజలను మార్చుటకు అది ఒక ప్రధాన పరికరము. ఈనాడు కూడా సంఘమునకు ఇదియే సమస్యగా ఉండినది.

ప్రారంభంలో సంఘము దీనిని నిర్వహించుటకు ప్రధాన పూజారులను పూర్తికాలం నియమించినది. ఆయన నామమున ఆయన సంపదను ఆయనచే తెలియపరచబడినవారికి విమోచన చేయవలసియున్నదని వారు అర్ధము చేసుకొనినారు. ఈ విషయమును పరిశీలించుటకు బైబిలులో తెలియపరచబడిన ఏడుగురు వ్యక్తులను ఎన్నుకొనుట జరిగినది. ఇది దశాంశమును సరియయిన మార్గములో విమోచన చేయదగిన క్రియ. మనము ఆ విధముగా నియమించబడిన వ్యక్తులయొక్క ప్రవర్తనను, నడవడికను తెలుసుకోవలసియున్నది. ప్రస్తుతము సంఘము దేవుని సంపదను శక్తివంతముగా చేయుట లేదు.

అపోస్తలుల కార్యములు 6:2–4

*"అప్పుడు పండ్రెండుగురు అపోస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహమును పిలిచి – మేము దేవుని వాక్యము బోధించుట మాని, ఆహారము పంచిపెట్టుట యుక్తము కాదు. కాబట్టి సహోదరులారా, ఆత్మతోను, జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన ఏడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమితము. అయితే మేము ప్రార్ధన యందును, వాక్యపరిచర్యయందును ఎడతెగక యుందుమని చెప్పిరి".*

వారు ఏడుగురు మనుష్యులను, జ్ఞానముతోను, మంచిపేరు పొందిన వారిని ఎన్నుకొనమని చెప్పిరి. మనము ఇక్కడ నిజాయితితో యుండవలెనని తెలుపబడియున్నది. ఈ విధులను నిర్వర్తించుటకు మీరు మంచి జ్ఞానము పొందినవారైయున్నారా? "నిజాయితితో కూడిన నివేదిక" మీరు ఆలోచించే దానికన్నా మిక్కటమైనది. "నిజాయితీతో కూడిన నివేదిక" అనగా వారు గత జీవితకాలము నుండి నిజాయితీతో గడిపినట్లు నిరూపణ చేయబడుట.

"ఆత్మతోను, జ్ఞానముతోను, నిజాయితితో కూడిన నివేదిక పరిశీలిస్తే సంఘము ప్రధాన పూజారుల యెడల నమ్మికగలిగి దేవునియొక్క సంపదను ప్రపంచములోని వ్యక్తులను విమోచించుట, దేవుని మార్గములో యీ క్రియను చేయుట అయియున్నది. ప్రధాన పూజారులు మిక్కుటమైన సంపదను సరియయిన మార్గములో విమోచించు బాధ్యతను నిర్వహించ వలసియున్నది.

జ్ఞానముతో ధనాన్ని విధవరాండ్రకు, అనాధలకు, అణిచివేయబడిన వారికి ప్రభువు దరికి చేరు ఆగంతకులకు, వారి అణచి వేతలో విమోచన చేయుట దేవుని కోరికయై యున్నది.

పరిశుద్ధాత్మ ఒక మనిషికి అంతర్గత జ్ఞానాన్ని కలుగజేస్తుంది. బైబిలులో తెలియపరచబడిన విధముగా ప్రధాన పూజారి ప్రభువు సంపదను ఆపదలోను అవసరములలో నున్నవారికి సరియయిన

దేవుని మార్గములో విమోచన చేయవలసి యున్నది.

కాబట్టి సంఘము ఎవరు దేవుని సంపదను విమోచన చేయటానికి? ప్రధానంగా, అణచి వేయబడినవాడు, వాస్తవముగా ఆయనకొరకు పనిచేయుచున్నవారు చిత్రములో చూపబడిన విధముగా పొందుదురు. దేవుడు నాకు నేర్పిన దిగువ తెలియపరచిన సమాచారాన్ని ఇందులో జతపరచియున్నాను.

ద్వితీయోపదేశకాండము 26:12

*"పదియవ భాగమిచ్చు సంవత్సరమున, అనగా మూడవ సంవత్సరమున నీ వచ్చుబడిలో పదియవ వంతును చెల్లించి, అది లేవీయులకును, పరదేశులకును తండ్రిలేనివారికిని, విధవరాండ్రకును ఇయ్యవలెను"*

లేవీయులు, అపోస్తలుడు, ప్రవక్త, ఉపాధ్యాయుడు, సువార్తికుడు, సేవకుడు, ఆగంతకుడు, యేసుక్రీస్తునకు తెలియని వారు ఎవరైనప్పటికీ తండ్రి లేనివారు, అనాధలు అనగా తండ్రులచే వదిలివేయబడినవారు, మరియు విధవరాండ్రు ఎవరి కుటుంబములైతే వారిని గూర్చి శ్రద్ధ తీసుకొనరో అటువంటి వారు.

విధవరాండ్రుకు సంబంధించి మరింత చిన్న సమాచారము.

తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక 5:16

*"విశ్వాసురాలైన యే స్త్రీ యింటనైనను విధవరాండ్రుండిన యెడల, సంఘము నిజముగా అనాధలైన విధవరాండ్రకు సహాయము చేయుటకై దాని మీద భారము లేకుండా ఆమెయే వీరికి సహాయము చేయవలెను"*

నెహెమ్యా 13:10

*"మరియు లేవీయులకు రావలసిన పాళ్లు వారికి అందకు పోవుటచేత సేవచేయు లేవీయులను తమ పొలములకు పారిపోయిరని తెలిసికొని నేను అధిపతులతో పోరాడి– దేవుని మందిరమును ఎందుకు లక్ష్యపెట్టలేదని అడిగి, వారిని సమకూర్చి తమ స్థలములలో ఉంచితిని"* పాటలు పాడువారు దేవుని సంఘములు దేవునిచే అభిషిక్తము చేయబడిన ప్రజలు, ఆయన కొరకు సేవచేయువారు మరియు ఇతరులు, వారి ప్రావీణ్యము ప్రదర్శించకూడదు. ప్రభువు నుండి క్రొత్త పాటలు పొందినందులకు పరిశుద్ధాత్మ చెప్పునది వినండి.

నెహెమ్యా 12:47

*"జెరుబ్బాబెలు దినములలో నేమి నెహెమ్యా దినములలోనేమి ఇశ్రాయేలీయులందరును వారి వంతుల చొప్పున గాయకులను, ద్వారాపాలకును భోజన పదార్థములను అనుదినము ఇచ్చుచు వచ్చిరి. మరియు వారు లేవీయుల నిమిత్తము అర్పణలను ప్రతిష్ఠించుచు వచ్చిరి. లేవీయులు అహరోను వంశస్తులకు వాటిని ప్రతిష్ఠించిరి"*

**ద్వార పాలకుడు :** ఈ దినములలో వలె సమస్యలను మోసుకువెళ్ళేవాడు కాదు, కాని ద్వారపాలకుడు. ఇతర దేవాలయము యొక్క తలుపులను గురించి జాగ్రత్త తీసుకొనువాడు. వారు తలుపులను గమనించిరి. ద్వారపాలకునికన్న ఎక్కువైనవాడు.

అపోస్తలుడు, ప్రవక్త, బోధకుడు, సువార్తికుడు, సేవకుడు, గాయకుడు, ద్వారపాలకుడు వీరందరూ ప్రభువునకు పూర్తికాలము పనిచేయువారు. మీరు దేవుని దశాంశము కొరకు చూచి ఈ ప్రజలకొరకు



తీసుకొనినట్లయితే, ఆయన కొరకు, ఆయన సంపద వ్యక్తులకు పంచగలరు.

ఇవియన్నియు చెప్పిన పిదప, గత క్రైస్తవ యూదులు భవన నిర్మాణము కొరకు సమాజ మందిరములలో పీఠములను భవన నిర్మాణము కొరకు సమాజ మందిరములలో పీఠములను కొనుగోలుచేసినారు. వారు ఎన్నడును దేవుని దశాంశమును అనైతిక పద్ధతులకు వాడియుండలేదు. నీతిమంతమైన అవసరముల కొరకు ఆయన యొక్క దశాంశములను విమోచించుట ద్వారా వారు దేవునికి సేవ చేశారు. మాటలాడుటకు వారు ఆయన చేతులు మరియు పాదములై యున్నారు.

మత్తయి సువార్త 6:19,20

*"భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు, ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు. పరలోకమందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి, అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దాని తినివేయదు".*

దేవుడు ఆయన సంపదను ఎచ్చటనైతే ఆయన సామ్రాజ్యము నిర్మింపబడవలసియున్నదో, అచ్చట మనుష్యులయందుంచును. భవనాలు కాదు విలాసవంతమైన వస్తువులు కాదు, సమావేశాలు, కాగితాలు కాదు ఎందుకంటే అవి తుప్పు పుట్టను. శుభ సందేశము వ్యాపింప చేయుటలో ముద్రణ చేయబడిన విషయముల కొరకు చెల్లింపులు చేయవలసి యున్నది.

నేను మిమ్ములను సవాలు చేయుచున్నాను, దేవుని పొందుమని, "దేవుని సంపద ఎచ్చట ఖర్చు చేయవలెను" అనే విషయము నిజమా? కాదా? అనే విషయములో.

నేను ఈ వ్యాసము వ్రాసిన తరువాత, అందరి వ్యాకరణము, అచ్చు తప్పులను గురించి వదిలివేయవలెనని ఆలోచించాను. ఆ సాయంత్రం "మరునాటి ఉదయం పూర్తి చేయవచ్చునను" ఉద్దేశ్యముతో వదిలివేశాను. కానీ, ఆ రాత్రి ప్రభువు నాకొక కల ఇచ్చాడు. ఆ కలలో నేను ఒక బాప్టిస్టు స్త్రీ కొరకు ఎదురుచూచుచున్నాను. ఆమె ప్రభువును ప్రేమిస్తుంది. దేవుని పది ఆజ్ఞలను చెప్పమని ఆమెను కోరటమైనది. ఆమె చెప్పి, ఆవిధముగా చెప్పినందులకు అతిశయపడింది. ఆ విధంగా ఆమె రెండుసార్లు చెప్పింది. రెండుసార్లూ మిక్కిలి వేగంగా చెప్పింది. ఆమెను అర్థం చేసుకొనుటకు ఆ గదిలో ఎవ్వరూ లేరు. ఆమె అంత తొందరగా చెప్పినందులకు నేను ఆశ్చర్యపోయాను. నేను కలనుండి మేల్కొన్నాను. ప్రభువు నాతో ఏమి చెప్పినాడంటే నా దశాంశమును గురించి మీరు మాటలాడినపుడు మొట్టమొదటియును, గొప్పదియును అయిన ఆజ్ఞను ఉపయోగించవలెను. నా ప్రజలకు దాని అర్థమేమో తెలియదు".

మత్తయి సువార్త 22:37,38

"అందుకాయన– నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననుదియే, ఇది ముఖ్యమైనదియు మొదటియునైన ఆజ్ఞ"

ఆయన తెలియపరచినవారికి దేవుని దశాంశమును విమోచన చేయునపుడు, ఆయన తనకు వారు సేవచేయవలెనని కోరుకొనుచున్నాడు. ఆయనకు సేవచేయటయనగా ఆయను స్వయముగా ప్రేమించుటయే" నీ భూ సంబంధమైన తల్లిదండ్రులు 800 మిలియన్ డాలర్లు, వారు చనిపోవునపుడు నీకు యిచ్చి దానితో కొన్ని పనులను చేయమని నిన్ను కోరినపుడు, ఆ డబ్బును నీ జీవితావసరముల కొరకు ఉపయోగించవద్దని చెప్పినపుడు మీరు ఏమి చేస్తారు? "వారు ఇక్కడ లేరు, వారు చనిపోయారు" కాబట్టి నీవు ఆ మొత్తమును నీవు కోరుకొనినట్లు ఖర్చు చేస్తావా? యేసుక్రీస్తు ఇదే విషయాన్ని

ఆయన కుటుంబమైన సంఘముతో చేశాడు. సంఘమునకు తన సంచిలో డబ్బున్నది. దానికి మిమ్ములను ఆయన బాధ్యత తీసుకొనువానివలె యుంచినాడు.

శ్రీ లేక శ్రీమతి క్రైస్తవుడా, ప్రభువును మీరు మరింతగా ప్రేమించుచున్నారా? మీ హృదయముతోను, ఆత్మతోను, మనస్సుతోను నిజమైన వధువు ఆమె కళ్లను తన భర్తపై యుంచి ఆమె హృదయముతోను, ఆత్మతోను, మనస్సుతోను ఉంచి ఆయనను ప్రసన్నము చేసుకొని, గౌరవించి అనుసరించాలని అనుకొంటుంది.

## ప్రభువునకు దశాంశముగా ఇవ్వడినపుడు సిలువ వద్ద ఏమి మార్పు చెందింది

ద్వితియోపదేశకాండము 26:12,13

*"పదియవ భాగమిచ్చు సంవత్సరమున, అనగా మూడవ సంవత్సరమున నీ వచ్చుబడిలో పదియవ వంతును చెల్లించి అది లేవీయులకును పరదేశులకును తండ్రిలేనివారికిని, విధవరాండ్రకును ఇయ్యవలెను. వారు నీ గ్రామములలో తిని తృప్తిపొందిన తరువాత నీవు నీ దేవుడైన యెహోవా సన్నిధిని, నీవు నా కాజ్ఞాపించిన నీ ఆజ్ఞలన్నిటి చొప్పున నా ఇంటనుండి ప్రతిష్ఠమైన దానిని తీసివేసి, లేవీయులకును, పరదేశులకును, తండ్రి లేనివారికిని, విధవరాండ్రకును నేనిచ్చియున్నాను. నీ ఆజ్ఞలలో దేనిని నేను మీరలేదు. దేనిని మరచిపోలేదు".*

నేను ఈ లేఖనమును పైన తెలిపియున్నాను. మరియొకసారి మీకు గుర్తుగా నుండుటకు, ఆయన ప్రజల యొక్క దేవుడు. ఇశ్రాయేలీయుల దేవుడు. దశాంశమును విమోచన చేసినపుడు ప్రతివారు అది ఇశ్రాయేలీయుల దేవుని వద్దనుండి వచ్చినదని తెలుసుకోవాలి. అందువలన ఆయన ఘనత చెందును.

సిలువ వద్ద దేవుడు తన కుమారుని లేపెను. ఆయనను భూమి లోపలను, భూమిపైనను, స్వర్గములోను ఆయన కుమారుని రాజులకు రాజుగా ఎప్పటికిని యుండులాగున ప్రతిష్ఠాపన చేసెను. దేవుడు తన కుమారుని ప్రేమించును. బైబిలు ఏమి చెప్పుచున్నదంటే స్వర్గములో ఆయన అన్నిటికన్న పైన యుండినట్లు ఘనత వహించెను. దీనిని నిజమని నిరూపించుటకు నాకొక దర్శనమును దేవుడు కలుగజేసినాడు. ఆ దర్శనంలో యేసుక్రీస్తు సింహాసనము కన్న పొడవైన వానిగా ఉన్నాడు. దేవుని విషయంలో అసూయ పడనవసరము లేదు. భూమిపై నీతిమంతుడైన తండ్రి ఆవిధముగానే చేయును. ఆయన సంపదనంతటిని తన కుమారునికి ఇచ్చివేయును. అది ఆయనకు వారసత్వముగా వచ్చినది.

దేవాలయములో దశాంశమును విమోచించుటలో దేవుడు ఘనత వహించును. దేవుడు ఒక వ్యక్తిని రక్షింపబడుటకు అభిషేకించినప్పటికిని, వారు వారి యొక్క నమ్మికను అంగీకరించ వలసియున్నది. ఎందుకంటే భూమిపై దేవుడు తన కుమారుని ఘనత వహించునట్లు చేయును. దశాంశమునకు సంబంధించి సిలువ వద్ద మార్పు చెందినది అట్లే. ఎంతటి నీతిమంతమైన దేవునికి మనము సేవచేయుచున్నాము.



## నేను నా దశాంశాన్ని ఇవ్వనట్లయితే ఏమి జరుగుతుంది? లేక విశ్వాసముతో ఒక సంఘానికి తెలియక ఇచ్చినట్లయితే అది వ్యభిచార సంబంధమైన విషయముల కొరకు ఆ సంఘము ఖర్చుచేస్తున్నట్లయితే ఏమి జరుగుతుంది?

మోరిస్‌సెరుల్లో ఒక విషయాన్ని ఈ విధంగా చెప్పగా నేను విన్నాను. "ఒక సమయము రాబోతున్నది – దేవుడు సాతానుతో "నీవు ఏ మాత్రము నా ప్రజలను తాకలేవు" స్త్రీ, పురుషులారా, అది న్యాయబద్ధమైనదైతే తప్ప దేవుడు దీనిని చేయడు. ఈ విధముగా చేయుటకు దేవునికి ఇది న్యాయబద్ధము కాదు, ఎందుకంటే సంఘము దేవునితో నీతిమంతముగా లేనట్లయితే మొట్టమొదటి చర్య ఆయనను దోచుకొనుట ఆపాలి.

యేసుక్రీస్తు దేవుని నిధులను ఖర్చుచేయుటలో చాలా జాగ్రత్త వహించాడు. ఆయన ఇందుకు సంబంధించి మత్తయి సువార్త 17:24-27లో చాలా స్పష్టంగా చెప్పాడు. "వారు కపెర్నహోమునకు వచ్చినప్పుడు అరషెకెలు అను పన్ను వసూలు చేయువారు పేతురునొద్దకు వచ్చి – మీ బోధకుడు ఈ అరషెకెలు చెల్లించడా అని యడుగగా– చెల్లించునని చెప్పెను. అతడు ఇంటిలోనికి వచ్చి మాటలాడక మునుపే యేసు ఆ సంగతి ఎత్తి – సీమోనా, నీకేమి తోచుచున్నది? భూరాజులు సుంకమును పన్నును ఎవరియొద్ద వసూలు చేయుదురు? కుమారుల యొద్దనా, అన్యుల యొద్దనా అని అడిగెను. అతడు – అన్యుల యొద్దనే అని చెప్పగా యేసు అలాగైతే కుమారులు స్వతంత్రులే. అయినను మనము వారికి అభ్యంతరము కలుగజేయ కుండునట్లు నీవు సముద్రమునకు పోయి, గాలము వేసి, మొదట పైకివచ్చు చేపను పట్టుకొని, దాని నోరు తెరచిన యెడల ఒక షెకెలు దొరుకును, దానిని తీసుకొని నా కొరకును నీ కొరకును వారికిమ్మని అతనితో చెప్పెను".

ఇక్కడ యేసు పేతురును దేవుని డబ్బు సంచి నుండి దూరముగా పంపి ప్రపంచమునకు చెందిన డబ్బును తెచ్చి ఆయన కొరకు ఆయన శిష్యుల కొరకు సుంకము చెల్లించమని చెప్పెను. యేసు దేవునికి చెందిన ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు.

మరల యేసు డబ్బుకు సంబంధించి మత్తయి సువార్త 22:17-21లో ఈ విధంగా చెప్పాడు "గాని వారు వానిని స్వస్థపరచలేకపోయిరని చెప్పెను. అందుకు యేసు– విశ్వాసములేని మూర్ఖ తరమువారలారా మీతో నేనెంత కాలముందును? ఎంతవరకు మిమ్ము సహింతును? వానిని నా యొద్దకు తీసుకొని రండని చెప్పెను. అంతట యేసు ఆ దెయ్యమును గద్దింపగా అది వానిని వదిలిపోయెను. ఆ గడియ నుండి ఆ చిన్నవాడు స్వస్థత నొందెను. తరువాత శిష్యులు ఏకాంతముగా యేసునొద్దకు వచ్చి – మేమెందు చేత దానిని వెళ్లగొట్టలేకపోతిమని అడిగిరి. అందుకాయన మీ అల్ప విశ్వాసము చేతనే, మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి– ఇక్కడ నుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును, మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో చెప్పెను".

ప్రపంచంలో ప్రజలు ప్రజలకు శ్రద్ధాంజలి వహిస్తారు. యేసు క్రీస్తు ఏమి చెప్పుచున్నాడంటే

మనము ప్రభుత్వములకు, దాని నాయకులకు ప్రభుత్వములో యున్న వారిపై నేరము మోపరాదు. కాబట్టి ఒక సంఘానికి దానిని అన్వయించుకుంటే, ఆ సంఘము ఆలోచన లేకుండా వ్యభిచార సంబంధమైన విషయాలకు ఖర్చుచేస్తుంటే - మనము దేవుని, మనిషిని ఈ మొత్తం దేశాన్నే దొంగిలినట్లు అవుతుంది.

మలాకి 3:8,9

"అయితే మీరు మార్గము తప్పితిరి, ధర్మశాస్త్ర విషయములో మీరు అనేకులను అభ్యంతరపరచి, లేవీయులతో చేయబడిన నిబంధనను నిరర్ధకము చేసియున్నారు. నా మార్గములను అనుసరింపక ధర్మశాస్త్రమును బట్టి విమర్శించుటలో మీరు పక్షపాతులు కనుక జనులందరి దృష్టికి మిమ్మును తృణీకరింపదగిన వారినిగాను నీచులనుగాను చేసియున్నాను అని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు".

మనము ఇచ్చట ఆటలాడుట లేదు. మనము దేవుని దొంగిలినట్లయితే మొత్తము దేశాన్నే దొంగిలించినవారమౌదుము. అప్పుడు మీరు మరియు దేశము మొత్తము శాపగ్రస్తులగుదురు.

మీరనవచ్చు "మేము తెలియక చేశాము, దేవుడు క్షమించువాడు" అని. నేను అంగీకరిస్తాను, అయితే మనము కొన్ని ఫలితాలను పరిశీలిద్దాము. ఆయన మిమ్ములను క్షమించినప్పటికి మొట్టమొదటగా దేవుని యొక్క ఒక లక్షణాన్ని పరిశీలిద్దాము. అదేమంటే దేవుడు నీతియంతటకు దేవుడు" ఆయన నీతిమంతముగా నీతి కొరకు పనిచేయును. నీతిమంతమైన విషయములన్నియు ఆయనకు తెలియును. ఆయనకు మరుగైనదేమియు లేదు.

1. మన వద్ద ఒక 1000 డాలర్లు ఉన్నాయనుకుందాం. అందులో 100 డాలర్లు దేవునికి చెందినవి. అది ఆత్మ సంబంధమైన న్యాయము. ఆ 100 డాలర్లలోని ఒక డాలరు దేవుని యొక్క నిరేశితమైన పనులను చేయలేదు. 100 డాలర్లకు సరిచూచు జాబితా (ఇది వ్యక్తులకు వర్తిస్తుంది).

దేవుడు పూర్తిగా నీతిమంతుడైనందున దానిని సీయోను పర్వతము వద్ద నమోదు చేయవలసియున్నది. దీనిని ఇంకా వివరంగా చెప్పాలంటే, ఒక బ్యాంకు వారు 100 డాలర్లను (దశాంశము)ను వేరొక బ్యాంకునకు పంపినవాడనుకొందాము. అయితే ఆ రెండవ బ్యాంకు 99 డాలర్లు మాత్రమే అందుకుంటుంది. వాస్తవంగా అయితే, దశాంశము పూర్తిగా చేరలేదు ఎందుకంటే అది 100 డాలర్లు. 99 డాలర్లు దశాంశము కాదు.

2. జ్ఞానము లేకపోవుటచే ఈ విధముగా జరిగినది.
   బహుశా అన్ని విషయాలు నమోదైనవి, దేవుడు నీతిమంతుడైన దేవుడు. (అవును)
3. అది విశ్వాసముతో ఇవ్వబడినది అది నిజము. (అవును)
4. దొంగతనము జరిగినదని నమోదు కాబడినది, మనము దేవుని దొంగిలించినాము. (అవును)

ఎందుకంటే 100 డాలర్లులో 1 డాలరు దొంగిలించబడినది. అందువలన మనము దేవుని దొంగిలించినట్లు నమోదైనది. వేరొకరు చెప్పవచ్చు "99 డాలర్లు ఖచ్చితముగా వాడబడినవి అందువలన దేవుని దొంగిలించలేదు" అని. అయితే ఆ ఒక్క డాలరు ఆ పని చేస్తుంది. అవును మీరు ఒక బ్యాంకును దొంగిలించుటకు పోయి 5,00,000 డాలర్లలో 50 డాలర్లు తీసుకున్నట్లయితే, బ్యాంకువారు న్యాయ స్థానంలో 50 డాలర్లు దొంగిలించినందుకు గాను నేరారోపణ చేయుదురు.



వాస్తవము ఏమంటే మీరు బ్యాంకును దొంగిలించినారు. అది ఒక్క డాలరైనప్పటికి ఆవిధముగా నమోదు కావలసియున్నది.

మనము ఇంకా అర్థం చేసుకోవలసినదేమంటే జ్ఞానము లేకపోవుట అనునది క్షమార్హము కాదు, అది దొంగిలించుటకు కారణము కాదు. బహుశా ఒక విదేశీయుడు అమెరికా వచ్చి ఒక కారు నడుపుతు వీధి మూలలో యుండు దీపములేమిటో అర్థం కాలేదనుకొందాము. అతడు తెలియక దాటిపోతాడు. అతడు పట్టుబడినపుడు, ఎర్రని దీపము వెలుగుతున్నప్పటికి కారు నడుపుకుంటూ పోవుట నేరమని తెలియదు. వాస్తవము నమోదు కాబడుతుంది.

ఒక విషయములో మనము యోబు గ్రంథం చదవలసియున్నది. యోబు నీతిమంతముగా పనిచేసి దేవుని భయపడి, విధేయతగలవాడైనాడు. కొందరు బోధించినట్లు యోబు ఏ తప్పుయును చేయలేదు. దేవుడు యోబు చుట్టూ యున్న కంచెను పైకెత్తెను.

సాతాను ముద్దాయి. అతడు మీపై దేవుని ముందు నేరము మోపును. దేవుడు న్యాయాధిపతి. యేసుక్రీస్తు నీ తరుపున వాదించు న్యాయవాది. మీరు "మహానుభావా, యేసుక్రీస్తు నా న్యాయవాది, కాబట్టి ఏ విధముగా నేను నష్టపోతాను?" కాబట్టి వాస్తవము అనేది స్వర్గములో యుండునని తెలుసుకోవలసియున్నది.

ఈ విషయాలను గురించి తెలుసుకొనిన మీదట, సాతానుకు సంబంధించి కొన్ని వాస్తవాలను యోబు వ్రాసిన గ్రంథములో తెలుసుకొందాము.

**యోబు 1:6,7**

"దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను. ఆ దినమున అపవాదియగువాడు వారితో కలిసి వచ్చెను. యెహోవా –నీవు ఎక్కడ నుండి వచ్చితివని వానినడుగగా అపవాది– భూమి మీద ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచు వచ్చితినని యెహోవాకు ప్రత్యుత్తరమిచ్చెను".

తరువాత జరుగనున్న విషయములను గూర్చి ఆలోచించుడి. దేవుడు యోబుతో సాతానును గురించి చెప్పెను. సాతాను దేవుని ముందుకు యోబుపై నేరారోపణ చేయుటకు సమావేశమునకు రాలేదు. ఒక విషయము మనము అర్థం చేసుకోవలసినదేమంటే సాతాను దేవునికి యోబును గూర్చి చెప్పుటకు మూగవాడు కాదు. ఈ విషయములో అతడు జయము పొందలేడని అతనికి తెలియును. కాబట్టి సమయమును అతడు వృధాగా వెచ్చించదలచలేదు.

యోబు గ్రంథం 1:8

"అందుకు యెహోవా - నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా? అతడు యదార్థవర్తనుడును న్యాయవంతుడునై దేవుని యందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు, భూమిమీద అతని వంటివాడెవడును లేడు".

ఎందుకంటే దేవుడు సాతానుకు తలుపు తెరిచెను. తరువాతి లేఖనములలో సాతాను దేవుని యెదుట నిరూపింపబడలేదని ఆరోపణను యోబుపై చేసెను. అంతయు దేవుని యొక్క ప్రణాళిక.

యోబు 1:9-11

"అని అడుగగా అపవాది - యోబు ఊరకనే దేవుని యందు భయభక్తులు గలవాడాయెనా? నీవు అతనికిని అతని ఇంటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివి గదా?

నీవు అతని చేతి పనిని దీవించుచుండుట చేత అతని ఆస్తి దేశములో బహుగా విస్తరించియున్నది. అయినను నీవు ఇప్పుడు నీ చేయి చాచి అతనికి కలిగిన సమస్తమును మొత్తిన యెడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించి, నిన్ను విడిచిపోవును అని యెహోవాతో అనగా"

యోబును ఎదుర్కొనుటకు సాతాను విడవబడినాడని, అతడు మనుష్యులను చంపుట, దొంగిలించుట మరియు నాశనకారియని మనము యెరిగియున్నాము. లేఖనము యోబు గ్రంథం 9:11 గమనించినట్లయితే యోబు దేవుని మనిషి యని తెలియుచున్నది.

ఈ దినములలో క్రైస్తవులమైన మనము యోబు వలె ఎందుకు ఉండుటలేదు? ఈ దినములలో క్రైస్తవులమైన మనము యేసు వలె ఎందుకు ఉండుట లేదు? క్రైస్తవులు శత్రువుపై విజయము సాధించినారని చెప్పుటను నేను వినియున్నాను.

దేవుని ఆలోచనకు సంబంధించి నా మొదటి పరిచయములో దేవుడు నా పెన్ను తట్టున యుండి నాకు దశాంశమును గూర్చి బోధించినాడని, ఆయన నన్ను మొట్టమొదటిగా బైబిల్ గ్రంథంలోని యెషయ 58:6-8 నకు తీసుకుపోయినాడని అక్కడ దేవుడు నిరాహారామును గూర్చి మాట్లాడుచున్నాడు. ఎందుకంటే దేవుడు నిరాహారిగా యున్నాడు, దేనిని ఆశించక, ఆయన దశాంశము అణచి వేయబడినవారికి ఉచితముగా చేరుటకు కోరియున్నాడు. మనకు చెప్పినది ఆయన చేసియున్నాడు.

యెషయా 58:6-8

"దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు కాడిమాను మోకులు తీయుటయు బాధింపబడినవారి విడిపించుటయు ప్రతి కాడిని విరగగొట్టుటయు నేనేర్పరచుకొనిన ఉపవాసము గదా నీ ఆహారము ఆకలిగొనినవారికి పెట్టుటయు నీ రక్తసంబంధికి ముఖము తప్పించుకొనుటయు దిక్కుమాలిన బీదలను నీ ఇంట చేర్చుకొనుటయు వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రములిచ్చుటయు ఇదియే గదా నాకిష్టమైన ఉపవాసము ఆలాగున నీవు చేసినయెడల నీ వెలుగు వేగువ చుక్కవలె ఉదయించును నీ నీతి నీ ముందర నడుచును యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును"

దేవుడు ఈ లేఖనములను గూర్చి నాకు చెప్పినపుడు ఆయన మనము దేవుని చేతులు (సంఘము) మరియు పాదములని, మనము ఆయన సంపదను నిర్వహించుచున్నామని, ఆయన దశాంశము ఒక ఉద్దేశ్యముతో అణచివేయబడినవారికి చేరును. మనము ఆయన ఆశయములను నేరవేర్చు పాత్రలము. దేవుని మహిమపరచుటకు ఈ క్రియలను మనము చేసినట్లయితే, దేవుడు మన వెన్ను తట్టున మనకు కంచెవలె యుండును.

యోబుకు సంబంధించి ఆయన ఏ విధముగా దేవుని ఆశయములను నీతిమంతముగా నెరవేర్చవలెనో తెలిసికొనెను. యోబు గ్రంథం 29 వ అధ్యాయములో అతడు గతములో ఏమి చేసియున్నాడో వివరిచబడియున్నది.

యోబు గ్రంథం 29:12-17

"యేలయనగా మొర్రపెట్టిన దీనులను తండ్రి లేనివారిని, సహాయము లేనివారిని నేను విడిపించితిని. నశించుటకు సిద్ధమైయున్నవారి దీవెన నా మీదికి వచ్చెను. విధవరాండ్రు హృదయమును సంతోషపెట్టితిని నేను నీతిని వస్త్రముగా ధరించుకొని యుంటిని గనుక అది నన్ను ధరించెను. నా న్యాయ ప్రవర్తన నాకు వస్త్రమును పాగాయును ఆయెను. గ్రుడ్డివారికిని నేను



కన్నులైతిని, కుంటివారికి పాదములైతిని దరిద్రులకు తండ్రిగా ఉంటిని ఎరుగని వారి వ్యాజ్యెమును నేను శ్రద్ధగా విచారించితిని దుర్మార్గుల దవడ పళ్లను ఊడగొట్టితిని వారి పళ్లలో నుండి దోపుడు సొమ్మును లాగివేసితిని అప్పుడు నేనిట్లనుకొంటిని – నా గూటి యొద్దనే నేను చచ్చెదను"

ఈ విధముగా యోబు చేయుటవల్ల దేవుడు ఆయనకు కంచెగా నిలిచెను. మనము కూడా ఒక కంచెను కలిగియున్నాము. దేవుడు నేను చూచిన వానిని, వినిన వానికి సాక్ష్యముగా ఉండవలసినదిగా దేవుడు నన్ను కోరియున్నాడు. ఆయన పట్ల విధేయతతో నా మొదటి అనుభవమును మీతో పంచుకొనినాను.

దేవుడు నన్ను సంఘము లోనికి పిలిచినప్పుడు నేను వ్యవసాయము పట్ల ప్రేమ కలిగియున్నాను. కొద్ది సంవత్సరముల తరువాత నేను విడాకుల పరిస్థితిలో యున్నాను, ఎందుకంటే నా మొదటి భార్య నా నుండి విడాకులు కోరినది. ఆ విధముగా ఆమెకు విడాకులు ఇచ్చిన పిదప దేవుడు నా జీవితములోనికి ప్రస్తుత భార్యను తీసుకువచ్చినాడు. ఇది యంతయు సంఘము యొక్క పని కొరకు జరిగినదని చెప్పినాడు. తరువాత నేను వ్యవసాయమును, ఇంటిని పోగొట్టుకొనినాను. నా ప్రస్తుత భార్య ఈ పరిస్థితుల గురించి ప్రార్థన చేయుచున్నది. దేవుడు ఆమెకు ఒక కల ఇచ్చాడు. ఆ కలలో సాతాను సహాయకులు నా పశువులను, నా సమస్తమును ఒక చోటకు చేర్చుచున్నట్లు కల కనినది. ఈ కల యొక్క భావమేమో నాకు అర్థము కాలేదు.




అప్పుడు ఒక రాత్రి దేవుడు నాకు సంఘము ఒక గుర్తు క్రింద యుండుటను చూపాడు. ఆ దృశ్యంలో నేను గుర్తుకు పై భాగమున ఉన్నాను. గుర్తుకు దగ్గరగా యుండి నా వైపు నుండి గుర్తుపైన నున్నవాటిని చదువలేకున్నాను. అప్పుడు ప్రభువును ఆ గుర్తు ఏమై యున్నది అని అడిగాను. ఆయన నన్ను ద్వితీయోపదేశకాండము 28:15-45 నకు తీసుకుపోయినాడు. అవిధేయత వలన వచ్చు శాపములను గురించి ఆయన మాట్లాడుచున్నాడు. ఆ శాపములు మన ఆయన ఆజ్ఞల పట్ల అవిధేయులై యుండుట వల్ల యేర్పడునని తెలిపినాడు. తరువాత నేను ఆ లేఖనమును చదివాను.

ద్వితీయోపదేశకాండము 28:30

"స్త్రీని ప్రధానము చేసుకొందువు గాని వేరొకడు ఆమెను కూడును. ఇల్లు కట్టుదువు గాని దానిలో నివసింపవు ద్రాక్షతోట నాటుదువు కాని పండ్లు తినవు"

నేను శపించబడినానా అని ఆలోచించాను. నీవు వేరొకరి భార్యతో వ్యభచరించునపుడు, వేరొకడు ఆమెతో అబద్ధములాడును. ఇదే నా పట్ల జరిగినది. ఆమె అవిశ్వాసి నీవు ఇల్లు కట్టుదువు గాని అందులో నివసింపవు. నేను ఒక పెద్ద ఇంటిని నిర్మాణము చేసియున్నాను, కానీ దానిని నేను పోగొట్టుకున్నాను. లేఖనము 31 చదివాను. అందులో జంతువులను పోగొట్టుకొనుట గురించి చెప్పబడి ఉంది. నా పశు సంపదను పోగొట్టుకొన్నాను. తరువాత దీనిని చూచాను.

ద్వితీయోపదేశకాండము 28:32

"నీ కుమారులను, నీ కుమార్తెలును అన్యజనమునకు ఇయ్యబడుదురు. వారి నిమిత్తము నీ కన్నులు దినమెల్ల చూచి చూచి క్షీణించిపోవును గాని నీచేత నేమియు కాకపోవును"

నా పెద్ద కుమార్తె ఇల్లు విడిచి వెళ్లిపోయింది, నాతో యున్న వేరొక కుమార్తె ఆమె తల్లితో వెళ్లిపోయింది వేరే రాష్ట్రంలో ఉంటుంది. నీ కుమార్తెలును అన్యజనులకియ్యబడును.. నీ చేతనేమియు కాకపోవును. దేవుడు నా భార్యకు ఇచ్చిన కలను గుర్తుచేసుకొన్నాను. తరువాత ఆయన క్లుప్తముగా తెలియచేసిన దిగువ భాగమును తెలుసుకొనినాను.

ద్వితీయోపదేశకాండము 26:45,46

"ఈ శాపములన్నియు నీ మీదికి వచ్చి నిన్ను తరిమి నిన్ను పట్టుకొనును, ఏలయనగా నీ దేవుడైన యెహోవా నీకాజ్ఞాపించిన ఆయన ఆజ్ఞలను ఆయన కట్టడలను అనుసరించి నడుచుకొనునట్లు నీవు ఆయన మాట వినలేదు. మరియు అవి చిరకాలము వరకు నీ మీదను, నీ సంతానుమ మీదను సూచనగాను, విస్మయ కారణముగాను ఉండును"

ఆయన ఈ దృశ్యాన్ని ఆ రాత్రి నాకు ఎందుకు ఇచ్చాడో నేను చూచాను.

పాత నిబంధన గ్రంథంలో, ఒక వ్యక్తి వారు శాపములో యున్నట్లు తెలుసుకొనినట్లయితే, యాజకుని వద్దకు వెళ్ళి, అప్పుడు ఆ యాజకుడు ఆ పాపము నుండి విమోచించుటకు ఒక పరిత్యాగము చేయును. పాత నిబంధన గ్రంథంలో దేవుడు, ఒక వ్యక్తి శపింపబడకుండా యుండుటకు ఒక అద్భుతమైన మార్గాన్ని ఏర్పాటు చేశాడు. పాత నిబంధన గ్రంథంలో యాజకుని వద్దకు వెళ్లిన వ్యక్తి, బలి పరిత్యాగములు చేసిన మీదట, దేవుని ఆజ్ఞలను మీరకుండునట్లు, ఏ విధమైన శాపములకు దూరముగా యుండును. యేసు ఇదే విషయాన్ని వ్యభిచారము చేయుచున్న ఆ స్త్రీతో ఈ విధంగా చెప్పాడు. "వెళ్లుము, వెళ్లి మరల పాప కార్యములు చేయకుము".

ఒక సంఘముగా యున్న మనము "ఎప్పటికి నీ యొక్క విత్తు" నందు భాగమై యున్నాము. మీ చుట్టూ పరిశీలించి చూడండి, మనకు చెప్పబడిన, ఈయబడిన గుర్తులను చదవండి, అవి మనము శాపములో యున్నట్లు చెప్పుచున్నవి. విడాకులు, లైంగిక సంపర్కము మరియు ఇట్టి విధములైన అన్ని గుర్తులు ద్వితీయోపదేశకాండములో చర్చించబడి సంఘములలో తరచు జరుగుచుండుటను పరిశీలించవచ్చును.

ఒకసారి నేను ఒక సంఘములో పనిచేస్తున్నప్పుడు, శాపములను గురించి మాట్లాడుచున్నప్పుడు దేవుడు నన్ను ఒక క్రైస్తవునిగా ఒక శాపములో యుండినట్లు చూపినాడు. వారు నేను చెప్పు విషయముల పట్ల శ్రద్ధ వహించుట లేదని నేను అర్థం చేసుకొనినాను. పరిశుద్ధాత్మ అప్పుడు నాలో లేచినందున, నేను నా చేతిని వారివైపు చూపి వారిని గురించి వారు పాత నిబంధన గ్రంథం పట్ల శ్రద్ధ వహించుట లేదని చెప్పినాను. నేను గతంలో నేర్చుకొనిన విషయములను ఆ ప్రజలలో గల ఒక స్త్రీతో నేరుగా ఈ విధంగా చెప్పాను. "నీ ముగ్గురు బిడ్డలు వేరు వేరు సమయాలలో మీ యింటి ఎదురుగా గల వీధిలో చనిపోయినారు. అది నీకు శాపము కాకుండినచో మరి అదేమిటో నాకు తెలియదు". పరిశుద్ధాత్మ కదిలింది, ఆ స్త్రీ ముందు వరుస లోనికి వచ్చి అరుస్తూ, నాతో మాట్లాడుతుంది, వారి జీవితాలలో ఏ విధంగా శాపముల నుండి బయటకు రావలెను అని అడుగుతుంది. ఇప్పుడు నాకు తెలిసియున్న జ్ఞానము అప్పుడు నాకు తెలియలేదు.

సాతాను సంఘములలో కదులుచున్నాడు. ఎందుకని? ఎందుకంటే మనలో ఎవ్వరూ మన వెనుకతట్టున చూచుట లేదు. ప్రభువుకు సంఘము ఒక భార్యగా యుండుటను మీరు గమనిస్తే, అతడు సంతోషముగా ఆమెకు భర్తగా యుండి ఆమెను రక్షించును. కాని మనము దేవుని దొంగిలినంత



కాలము, సాతాను దేవుని యొద్దకు పోవు హక్కును కలిగి యుండి మనపై నేరారోపణ చేయును. అది న్యాయ క్రియ.

బైబిలు గ్రంథం మనలను యేసువలె జీవించుమని చెప్పుచున్నది. యేసు ఎన్నడూ అపవాది చేత ఎదుర్కొనబడియుండలేదు. ఆయన దేవుని రక్షణలో యున్నాడు. యేసు ఎన్నడూ దేవుని దొంగిలించలేదు, న్యాయాన్ని అతిక్రమించలేదు, సాతాను ఎన్నడూ ఆయనపై నేరారోపణ చేయలేదు. యేసు దేవుని నిబంధనల మేర నడచి, ఆయన చుట్టూయున్న కంచె వలన ప్రయోజనములు పొందినాడు. అపవాదికి యేసు ఎవరో తెలియును, ప్రతిచోట, ప్రతి మార్గములో యేసును ఎదుర్కొనుటకు అపవాది ప్రయత్నము చేసినాడు. కానీ యేసుక్రీస్తు చుట్టు కంచె వేయబడియుండుట వలన అపవాది ఆయనను ఏమియు చేయలేకపోయినాడు.

దేవుడు చేసిన పాతవైన వాగ్దానాలలో, నాశనము చేయువానిని తాను గద్దించుదునని చెప్పియున్నాడు. కొందరు క్రైస్తవులు నాశనము చేయువారిని గద్దించు అధికారము తమకు కలదని చెప్పుదురు. కాని అది దేవుడు చేయవలసిన క్రియ అయియున్నది. యోబు పాపము చేయకుండా యుండినప్పటికి, యోబు విషయంలో దేవుడు దీనిని చేసియున్నాడు. యోబు దేవునికి భయపడి నీతిమంతముగా పనిచేసినాడు. ఆయన దేవుని దొంగిల లేదు, వాస్తవంగా దశాంశములను ఎక్కువగా ఇచ్చినాడు.

కొత్త నిబంధన గ్రంథములో యోబుకు సరియయిన ప్రతిరూపం కొర్నేలి, అతడు కూడా యెషయ గ్రంథం 58:6-8 ప్రకారం నడచుకొనినాడు. అతడు కూడా దేవునికి భయపడి బీదలకు దానములనిచ్చినాడు. కొర్నేలి చూచియుండనటువంటి విషయములను గూర్చి దేవుడు జాగ్రత్త తీసుకొనినాడా? సమాధానం 'ఔను' అని వస్తుంది. దేవుడు ఆయనను రక్షించి పరలోక జీవితాన్నిచ్చాడు. తనకు ఏమి కావలసియున్నవో కొర్నేలీకి తెలియదు. కానీ దేవుడు ఆయనకు వానిని ఇచ్చినాడు.

మలాకీ పుస్తకంలో, మనము దశాంశమును ధనాగారమునకు తెచ్చినచో ఆయన మనను దీవించునని చెప్పబడియున్నది. ఆ రోజులలో ప్రజలు దేవుని సంపదను ఖచ్చితముగా నిర్వహించుట లేదు. అందువలన వారి ప్రాంతములలో వారు వ్యభిచారమునకు పాల్పడినారు. అందువలన మలాకీ ప్రభువు నుండి అనుమతి పొందినవాడై వారిని వారి మార్గములను సరిచేసుకొనమని చెప్పినాడు.

మలాకీ 3:11

*"యూదావారు ద్రోహులైరి, ఇశ్రాయేలీయుల మధ్య యెరుషములోనే హేయక్రియలు జరుగుచున్నవి, యూదావారు యెహోవాకు ప్రియమైన పరిశుద్ధ స్థలమును అపవిత్రపరచి అన్యదేవత పిల్లలను పెండ్లిచేసుకొనిరి".*

నాశనకారిని గద్దించెదనని దేవుడు చెప్పినాడు. నీ యొక్క పనిని అపవాది నాశనము చేయుచున్నాడని తెలుసుకొనవలసినది. సంఘము తప్పక అర్థం చేసుకొనవలసినదేమంటే దేవుని దొంగిలినగాని లేక నాశనము చేయుటకు ప్రయత్నించినను లేక ఆజ్ఞలను అతిక్రమించినను, అపవాది నిన్ను ఎదుర్కొనుటకు అవకాశము ఇచ్చినవారగుదురు. సాతాను అపవాది సోదరుడు, ఆయన, ఆయన కాలములో ఆయన చిత్త ప్రకారము దీనిని చేయును.


సాధారణంగా అపవాది మీరు ఏమియు పాపము చేయకుండినట్లయితే మీపై నేరారోపణ చేయడు. దేవుని యెదుట ఆయన సమయమును వృధా చేసుకొనడు, ఆవిధముగా దేవుని మోసగించలేడు. దేవుని నుండి మరుగైనదేదియు లేదు. నేను దేవుని అతిక్రమించిన రెండు సందర్భాలను మీ దృష్టికి తీసుకురాదలిచాను. ఆయన యోబు గ్రంధమును గూర్చి ఆయన నాకు జ్ఞాపకము చేసియున్నాడు. గుర్తుంచుకొనండి, అవిధేయత శాపాన్ని తీసుకువస్తుంది.

కొద్ది సంవత్సరాల క్రిందట దేవుడు నన్ను వేరొక వివాహమును తీసుకొనమని చెప్పినాడు. నాకు అప్పటికే ఒక వ్యాను నిండియున్నది. అది గ్యాసుతో నడుస్తూ, అప్పుడప్పుడు మరమ్మత్తులకు వస్తుంది. కొన్ని సందర్భాలలో దానిని నడుపుటకు ఎక్కువ వ్యయముతో కూడినదైనది.

తరువాత ఆరు మాసములకు వీధిలో వేరొక వాహనమును నా వ్యాను వెనుక భాగమును తాకి నష్టపరచినది. నాకు వేరొక వాహనము లేదు. ఈ సంఘటనను గూర్చి నేను ప్రార్ధన చేసినాను, అప్పుడు ప్రభువు నాకు యోబు గ్రంధమును చదవమని చెప్పినాడు. నేను ఆ విధముగా చేసినందు వలన, దేవుడు అపవాదిని నాపై దాడిచేయమని చెప్పుచూ నన్ను చంపవద్దని మాత్రము చెప్పినాడని నేను తెలుసుకొనినాను. నేను ఆ సంఘటనలో తప్పనిసరిగా మరణించి యుండేవాడిని, ఎందుకటే ఆ తాకిడికి, నా వ్యాను పల్టీలు కొట్టి ప్రక్కనున్న పొలము లోనికి దొర్లినది. ఇందును గురించి నేనేమి తెలుసుకొన్నానంటే వ్యాను విషయములో నేను దేవుని ఆజ్ఞను అతిక్రమించానని, అందువలననే ఈ సంఘటన జరిగినదని గ్రహించాను. అపవాది తన క్రియలను తమాషాకు చేయడు.అతడు దేవుడు చేయు క్రియలను ఆపుటకు ప్రయత్నించును. అతడు చంపుటను, దోచుకొనుటను, నాశనము చేయుటను కోరును. అతడు నిన్ను అణచివేయుటకు ప్రయత్నించును.

తరువాతి సంఘటన ఒక సంవత్సరము క్రితం జరిగినది. ఆర్ధికముగా నా పరిస్థితి బాగుపడుచున్నది. నా అప్పులను కొంతవరకు తగ్గించుకొనినాను. అప్పుడు ప్రభువు నన్ను ఒక మంచి కంప్యూటరు తీసుకొనమని చెప్పినాడు. అయితే, ఒక మంచి కంప్యూటరు కొనుటకు నేను బాకీపడవలసియున్నది. నేను కొంతకాలము ఆలస్యము చేశాను.

చివరకు నేను ఒక మంచి కంప్యూటరు కొని దానిని ఇంటికి తెచ్చినాను. మరుసటి రోజు క్రొత్త సంవత్సరపు ప్రారంభపు రోజు. కంప్యూటరును కారు నుండి బయటకు తీయలేదు.




ఇట్లుండగా ప్రభువు మరికొందరికి ప్రేరణ కలుగచేసి “ఆత్మ సంబంధ విషయముల” ద్వారా నేను ఇంటర్‌నెట్ సౌకర్యము పొందినాను. ఈ సమాచారం వలన ప్రభువు నన్ను క్రొత్త కంప్యూటరు ఎందుకు తీసుకొనమని చెప్పినాడో నేను తెలుసుకొనినాను. నేను త్వరలో ఒక క్రొత్త కంప్యూటరుకు యజమానిని అయినాను. నేను ఆదాయపు పన్నును చెల్లించు సమయములో, దేవుని ప్రేరణతో క్రొత్త కంప్యూటరు కొనుట వలన నా ఆర్ధిక పరిస్థితి బాగుగా లేదని తెలుసుకొన్నాను. క్రొత్త కంప్యూటరు ధర తక్కువ చేసి చూపకపోయినట్లయితే ప్రభుత్వమునకు నేను పెద్ద మొత్తములో ఆదాయపు పన్ను చెల్లించవలసియుండెనని నేను తెలుసుకొన్నాను.

అప్పుడు నేను దేవుని పట్ల చూపిన అవిధేయతను గూర్చి



ఆలోచించుచున్నాను. నేను ప్రభువును అడిగాను “సాతాను దేవుని ముందు నాపై నేరారోపణ చేయునా? నీ ఆజ్ఞను అతిక్రమించుట వలన సాతాను నా ఆర్ధిక పరిస్థితులపై దాడిచేయునా? ప్రభువు నుండి ఒక స్పష్టమైన సమాధానం వచ్చింది. ఇప్పుడు నీవు సరియయిన ప్రశ్న వేశావు”.

దేవుడు అన్నాడు. “నా ప్రజలు జ్ఞానము లేకపోవుట వలన శాపము నాశనమైనారు”

నీవు నీ దశాంశాన్ని పొరపాటుగా వేరొకరికి యిచ్చినా లేక తెలియకపోవుటచే వ్యభిచరించు వేరొక సంఘమునకు ఇచ్చినా ఏమి జరుగుతుంది?

1. నీవు వ్యభిచారము నందు భాగముగా వ్యభిచారమును శాశ్వతము చేయగోరుచున్నావా?
2. నీవు దేవుడు న్యాయపరముగా నిన్ను మరి యితరులను కాపాడుటలో దేవుని ఆటంకపరచుచున్నావా?
3. నీవు దేవుని దొంగిలించి, నీ వెనుక తట్టున తలుపు తెరచి యుంచి శత్రువు ప్రవేశించుటకు ఆయన చిత్తము చొప్పున అవకాశము కల్పించితివా?
4. తేలికగా నిజమేమంటే; నీవు శాపములో యుండి దేవుని దొంగిలించుచున్నావా?

## క్షమాపణ సంబంధమైన బాకీ విషయములో నా అనుభవము – లేకకారణము లేకనే శాపము సంభవించదు

### సామెతల గ్రంధము 26:1,2

కొద్ది సంవత్సరాల క్రిందట నాకు దశాంశమును గురించి బోధించుచుండగా, కొలెరాడో రాష్ట్రంలో మోరిన్ నెర్లైలో ఏర్పాటు చేసిన సమావేశమునకు వెళ్లుట గురించి చెప్పినాడు. ఆ రాత్రి నాకు ఆయన, నేను ఆ సమావేశమునకు వెళ్లినట్లయితే ఏదో పొందగలనని చెప్పాడు.

నేను ఆ సమావేశమునకు వెళ్లుటకు ముందు ప్రభువు నాకు వేరొక విషయాన్ని గూర్చి చెప్పాడు. ఆ సమయంలో ఆయన చెప్పినది నాకు అర్ధము కాలేదు. ప్రజలకు ఇచ్చుటకొరకు దొంతరలుగా పేర్చిన, ప్రభువుచే సంతకములు చేయబడిన చెక్కుల విషయాన్ని గూర్చి ఆయన చెప్పాడు.

నేను, నా భార్య నా తల్లిదండ్రులతో ఆ సమావేశానికి వెళ్లాము. జాన్ అవాంజిని ఆ రోజు ఉపన్యాసకురాలు. ఆమె చెప్పునది వినుమని ప్రభువు నన్ను కోరినాడు.

ఆ సమావేశంలో జాన్ అవాంజిని ప్రభువు అతనికి తెలియజేసిన వానిని గురించి చెప్పుచున్నాడు. నేను మొట్టమొదటి సారిగా దేవుడు తెలియజేసిన విషయాలను అవాంజిని చెప్పగా విన్నాను.

అవాంజిని తన ఉపన్యాసంలో దశాంశము అనేది కొత్త నిబంధన గ్రంధము మరియు పాతనిబంధనల గ్రంధములలో యున్నదని, ప్రతి మనిషి దేవునికి ఒక దశాంశము బాకీ పడియున్నాడని, ఆ ఋణమును తీర్చుకొనుటకు మనిషికి సాధ్యపడదని. దేవుని దొంగిలించినందు వలన వచ్చు శాపమును గురించి కూడా అతడు మాట్లాడినాడు.

మలాకీ 3:8,9

“అయితే మీరు మార్గము తప్పితిరి, ధర్మశాస్త్ర విషయములో మీరు అనేకులను అభ్యంతపరచిరి, లేవీయులతో చేయబడిన నిబంధనను నిరర్ధకము చేసుకొని యున్నారు. నా మార్గములను

అనుసరింపక ధర్మశాస్త్రమును బట్టి విమర్శించుటలో మీరు పక్షపాతులు గనుక జనులందరికి దృష్టికి మిమ్మును తృణీకరింపదగిన వారినిగాను నీచులనుగాను చేసియున్నాను అని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు".

అవాంజిని తన ఉపన్యాసంలో మనము మన జీవితాలలో శాపములో జీవించుచున్నామని, కాని దేవుడు దానినుండి బయటకు వచ్చుటకు ఒక మార్గము యేర్పరచినాడని. అంతేకాక, అవాంజిని ఒక ఉదాహరణ చెప్పుచూ బ్యాంకునకు క్షమాపణ చెప్పు విషయము ప్రస్తావించినాడు. అదేమంటే ఒక వ్యక్తి బ్యాంకునుండి ఋణము తీసుకొని, కొన్ని పరిస్థితుల వలన చెల్లింపలేక ఆ బ్యాంకునకు వెళ్లి నేను మీకు పూర్తి మొత్తమును చెల్లించలేను. కావున మీరు కొంత భాగమునకు నన్ను క్షమించి మిగిలిన దానికి నాతో ఒప్పందము చేసుకొనినట్లయితే, మన ఇరువురము బాగుపడుదుము, లేనిచో నేను జీవించుటకు బ్యాంకునకు ఎగవేయవలసియున్నది". ఈ విషయంలో ఏమి జరుగుతుంది? బ్యాంకు ఋణమునందలి కొంత భాగమును రద్దుచేయునా? అందువలన ఇరువురు బాగుపడెదరా? అది న్యాయపరముగా జరుగునా?

నా యొక్క కథను వినిన తరువాత, అవాంజిని ప్రతివారిని దేవుని కొరకు ప్రార్ధన చేసి ఎంత మొత్తమును ఆయన ఆమోదించునో కోరమని చెప్పినాడు. ఇది నాకు ఎంతో కష్టమనిపించింది, ఎందుకంటే దేవుడు నాకు ఎన్నడూ డబ్బును గురించి మాట్లాడియుండలేదు. నేను ప్రభువుతో చెప్పాను నాకు సరియయిన అంకె ఎంతో తెలియదు గనుక, ఆయన తెలియచేసిన మీదట నేను సరిచేసుకోగలను. అవాంజిని మాపై శాపము పోవులాగున దేవుని నామమున ప్రార్ధన చేసినాడు. నేను ఋణ విముక్తుడనే ఆ సమావేశము నుండి వచ్చినాను, ఎందుకంటే నేను తెలియకనే దేవుని దొంగిలినాను.

ప్రతి ఒక్కరూ అర్ధం చేసుకోవలసినదేమంటే దేవుడు ఆయన మాటను చేసి చూపును. నాతో ఆయన అదే పని చేయుచున్నాడు. సమావేశము నుండి వచ్చుటకు ముందు నేను చెల్లించవలసియున్న 50 డాలర్లను విశ్వాసపూర్వకముగా చెల్లించినాను. దేవుని శాపము నుండి విమోచించబడుటకు మొట్టమొదటిగా నేను చెల్లించిన కానుక అది. నేను దశాంశాన్ని ఇచ్చుట లేదు, కానుకను ఇచ్చుచున్నాను. ఈ తడబాటులో నేను గతంలో హాజరైన వేరువేరు సమావేశములలో దేవుడు తెలియచేసిన విషయములను మరచిపోయినాను. ప్రజలకు పంచుటకు దొంతరలుగా పేర్చబడిన చెక్కులుపై ఎవరు సంతకములు చేసినారో నాకు తెలియదు. "యేసు క్రీస్తు".

నేను ఇంటికి తిరిగి వచ్చాను. ఒక వారం రోజులలో ప్రభువు ఒక జంటను నాకు 5000 డాలర్లు ఇవ్వవలసినదిగా ప్రేరణ కలుగజేసినాడు. ఒక సమయంలో ఈ విషయం వారికి వేరువేరుగా చెప్పినాడు. కాబట్టి నాపై శాపము తొలగిపోయినందున ఆర్ధికముగా బాధపడవలసిన పనిలేదని నేను ఆలోచించాను. ఎందుకంటే నేను దేవునికి కానుకగా ఇచ్చిన దానిని వంద రెట్లుగా పొందియున్నాను గనుక తప్పు.

కాలము గడిచిపోతుంది, జీవనము కొరకు నేను పనిచేయుచున్నాను. పునాదిని గూర్చియు, "యేసు క్రీస్తు" చే సంతకములు చేయబడిన సంతకములు చేయబడిన చెక్కుల గూర్చియు నాకు అర్ధమగునట్లు చెప్పిన పిదప, నేను ఆయనను దొంగిలుచున్నట్లు, అపవిత్రమైన కార్యములకు ధర్మము చేయుచున్నట్లు నాకు చెప్పాడు. అపవిత్రమైన ధర్మములేవనగా సంఘములు. ఎందుకంటే



అవి దేవుని సొమ్మును నీతిమంతముగా నిర్వహించుట లేదు. కాబట్టి నేను మరల శాపము లోనికి వచ్చినట్లు తెలుసుకున్నాను. ఆ కారణము వలన నేను తెలియకనే ఆయనను దొంగిలించున్నాను. అందుకని ఆయన నీతిమంతము కాని కానుకలను ఆయన గౌరవించడు.

కాబట్టి నేను మరల ప్రార్ధించాను. దేవుని దొంగిలించినందుకు క్షమించమని కోరినాను. ఆయనకు ఋణపడియున్న మొత్తమును ఆమోదించవలసినదిగా కోరియున్నాను. అవాంజిని సమావేశమునకు వచ్చిన వారందరూ వారు సంపాదించినదానిని పోగొట్టుకొనినారని, ఎందుకంటే వారు దేవుని సొమ్మును అపవిత్ర ధర్మములకు ఇచ్చి దొంగిలించుట ప్రారంభించినారని, నాకు తెలిసియున్న ఒక అపోస్తలుడు, ఆయన భార్యకు ప్రభువు, వారు ఒక అపవిత్ర ధర్మచేయుచున్నారని చెప్పినాడు. దేవుడు ఈ విషయాన్ని చెప్పుచునే యున్నాడు, ఇందులో క్రొత్త ఏమియును లేదు, కాని ఎవరూ అర్ధం చేసుకొనరు?

అవాంజిని యొక్క బోధనలను గతములో ప్రజలతో పంచుకొనినాము. నిజం చెప్పాలంటే, నేను ఇతరులతో పంచుకొనుట మానివేశినాను. ఎందుకంటే వారు అపవిత్ర ధర్మము చేయుట మంచిది కాదు; దేవుని సొమ్ము అనీతిమంతమైన క్రియలకు ఉపయోగించు సంఘాలు. అవి శత్రువు ద్వారము తెరిచినట్లవును.

దేవుడు నాకు చూపిన పునాది అనగా ఆయన నామమున ఆయనచే తెలియపరచబడిన వారికి దశాంశమును ఇచ్చుటను మాత్రమే ఆయన ఆమోదించును.

శత్రువు ఏమి చెప్పుచున్నాడంటే ఇది తెలివితక్కువ పని అని, మన మనస్సులోనికి అన్ని రకములైన విషయములను ఎక్కించుట వలన, హవ్వ విషయమున జరిగిన మాదిరిగా, అది చాలా కష్టతరమనియు, మిక్కిలి ఇబ్బందికరమనియు ఆయన చెబుతాడు. కానీ నేను అది చాలా తేలిక అని చెబుతాను. దేవుని దశాంశమును సంఘమునకు అప్పగించుట కష్టమైన పని కాదని, వ్యభిచరించి సంఘమునకు అప్పచెప్పుటకన్న ఈ విధముగా చేయుట సక్రమము. సంఘములో మార్పు చెందుటకు ఇది సమయము.

కీర్తనల గ్రంధం 55:19

"పురాతన కాలము మొదలుకొని ఆసీనుడగు దేవుడు మారుమనస్సు లేనివారై తనకు భయపడనివారికి ఉత్తరమిచ్చును"

మీరు ప్రార్ధించుటకు ఇది సమయము. ప్రార్ధనలో మీరు ఆయనకు ఋణపడియున్న పాత ఋణమును ఆయనకు దశాంశములు ఇచ్చుట ద్వారా తాను మీ వెన్నుతట్టున యుండి రక్షణ కలుగచేయమని అడుగుడి. మీకు సొమ్ము సమకూడిన యెడల, ఒక చెక్కును వ్రాసి, ఆయన మీకు ఏమి చెప్పునో ఆ విధముగా చేయుడి. దేవుడు ఈ విదంగా చెబుతాడు ఇది వ్రాయబడియున్నది. "ఆ ఋణము జాగ్రత్త తీసుకొనును". అపవాదిని ఎదుర్కొనుటకు యేసుక్రీసు మత్తయి సువార్త 4:1-10లో వివరముగా చెప్పియున్నాడు.

మరల దొంగిలించకుండా యుండుడి. అందువలన మీ యొక్క పూర్తి దశాంశము సక్రమ మార్గములో వినియోగించబడును. ఆయన మీకు బోధించదలచినాడు. మీరు ఇంకనూ మొదలు పెట్టకపోయినట్లయితే "ది చర్చ్ వెస్ట్ ఆఫ్ డాల్టన్"ను సంప్రదించండి, వారు మీకు సహాయము చేయుదురు.

**మనము సంక్షిప్తంగా సమీక్షించుదాం :**

మొదటి అడుగు :

ఋణ క్షమాపణ కొరకు చెల్లించవలసిన మొత్తమును తెలుపమని దేవుని ప్రార్థించి అడుగుడి.

రెండవ అడుగు :

ఆ మొత్తమును మీకు ఇచ్చినందుకు దేవునికి వందనములు. యేసు నామములో శాపమును విమోచించుడి; అప్పుడు ఆ మొత్తమును ఇవ్వవలసినది.

మూడవ అడుగు :

అప్పటి నుండి మీ దశాంశము సక్రమముగా ఈయబడినదని ఖచ్చితముగా నుండుడి.

# ప్రభువు న్యాయ సమ్మతముగా ఆయన యొక్క వధువును రక్షించగోరుచున్నాడు

### ఒక పరిపూర్ణుడైన భర్తగా!

దేవుడు రాత్రి వేళందు చూపు వానిని గూర్చి ఇంటి భాగము నుండి చప్పట్లు కొట్టమని దేవుడు చెప్పుచున్నాడు. కాబట్టి ఇక్కడ నేను మీతో "ఆత్మ సంబంధ విషయాలకు" చెందిన విషయాలను గూర్చి మీతో పంచుకొనదలచినాను. ఇందుకు సంబంధించిన రెండు వ్యాసములను వెబ్‌సైట్‌లో ఉంచినాను. నేను నా దశాంశాన్ని ఇవ్వనట్లయితే ఏమి జరుగుతుంది? లేక విశ్వాసముతో ఒక సంఘానికి తెలియక ఇచ్చినట్టయితే అది వ్యభిచార సంబంధమైన విషయముల కొరకు ఆ సంఘము ఖర్చుచేస్తున్నట్లయితే ఏమి జరుగుతుంది? క్షమాపణ సంబంధమైన బాకీ విషయములో నా అనుభవము - లేక కారణము లేకనే శాపము సంభవించదు. సామెతల గ్రంథం 26:1,2.

నేను పై తెలిపిన వ్యాసాలను వ్రాసి, వెబ్‌సైట్‌లో ఉంచుతున్నప్పుడు నేను ప్రభువును అడిగాను. "రక్షణ అనే వాక్యము ఎక్కడ ఉన్నది అని". వేరు మాటలతో మీ చుట్టూ కంచె ఉన్నప్పుడు ఏమి జరుగనున్నది లేక ఏమి జరుగకుండా ఉండినది? ఇక్కడ ఐదు దృశ్యాలున్నాయి. వాటిలో నాలుగు "రక్షణకు సంబంధించినవి".

డిసెంబరు 16, 198న ఇవ్వబడినది.

మొదటి రెండు దృశ్యాలు మలాకీ 3:9-11 సూచిస్తున్నవి.

*"ఈ జనులందరు నా యొద్ద దొంగిలించునేయున్నారు. మీరు శాపగ్రస్తులై యున్నారు. నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసుకొని రండి, దీని చూసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను, అవి మీ భూమి పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను, అవి మీ భూమి పంటను నాశనము చేయవు, మీ ద్రాక్షచెట్లు అకాల ఫలములను రాల్పక యుండునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు".*

మొదటి దృశ్యము బలమైన తరంగము వల నాపై వచ్చుచున్న గోడపై నుండి వచ్చు డబ్బుతో




కూడిన సారాయి వలె యున్నది. అది చాలా పొడవుగా ఉండి నేను చూచుచుండగా నాకు కుడి, ఎడమ వైపులకు వెళ్లుచున్నది.

నేను దేవుని ప్రక్క నిలబడియున్నాను. గోడపై నుండి డబ్బు ప్రజల వైపు నుండి నా వద్దకు వచ్చుచున్నది.

సామెతల గ్రంథం 13:22 "మంచివాడు తన పిల్లలను ఆస్తికర్తలుగా చేయును. పాపాత్ముల ఆస్తి నీతిమంతులకు ఉంచబడును".

పరిశుద్ధాత్మచే ఈయబడిన గోడపై నుండి వచ్చు డబ్బును మీరు చూచియున్నారని నేను ఆశించుచున్నాను. ఈ విషయమును గూర్చి మలాకీ 3:9-11 మరియు సామెతల గ్రంథం 13:22 నందు స్పష్టముగా తెలుపబడింది. ఈ రెండు లేఖనముల నుండి మంచి సందేశములను నేను వినియున్నాను. ఆ సందేశాలను బోధించి కొన్ని సంఘాలు నిర్మాణము జరిగినట్లు నేను విన్నాను. కానీ లేఖనములలో తెలిపిన విధముగా అటుల జరిగియుండలేదు.

రెండవ దృశ్యమేమనగా ఒక విధమైన రక్షణకు సంబంధించిన బొమ్మ




మీరు అర్థము చేసుకొనుటకు వీలుగా దీనిని ఒక బొమ్మ రూపంలో తెలియచేస్తున్నాను. పొలము ఒక సముద్రపు కయ్య చెట్ల గుండా వెళుతుంది. ఇక్కడ రెండు కయ్యలు ఆ పొలాన్ని అనగా వరదగీత బామ్ ఆయన ఇంటికి, రెండవ కయ్యకు మధ్యనున్న పెరడు పొలాన్ని నష్టపరుస్తున్నాయి. వరద గీత ఎక్కడ వరద కయ్య ఉన్నదో నాకు తెలియును, బొమ్మలో దానిని చూపినాను.

పరిశుద్ధాత్మ ఈ దృశ్యాన్ని నాకు చూపినపుడు, నేను నా తండ్రి ఇంటి నుండి దిగువనయున్న ఆ పొలము వంక చూచుచున్నాను. ఆ పొలము సుమారు 800 అడుగుల దిగువున యున్నది. ఈ పొలమును ఏవిధముగా సేద్యము చేయనున్నదో తెలుసుకొని ఆశ్చర్యపోయినాను.

తక్షణమే నేను భూమిపైన పెరడులో బయటయున్నాను, ఇది వంగపండు రంగులో సూచించుటమైనది.

మీరు చూచుటకు గాని నేను మరియొక బొమ్మను, ఈ దిగువన ఇస్తున్నాను.



నేను క్రొత్తగా నిర్మాణము చేయబడిన రెండు కాంక్రీటు గోడల మధ్యన నిలబడియున్నాను. లోపలి వైపున గల ఏటవాలుగాయున్న గోడను నేను చూచుచున్నాను. నేను ఎడమవైపున యున్న గోడవైపు చివరిదాకా వెళ్లిచూడగా ఆశ్చర్యముగా ఆ గోడ బయటవైపున పైకి మరియు క్రిందకు ఉ ఒడినది. అది వరద గోడ. నేను బయటకు వెళ్లి ఆ గోడను తాకినాను. నేను మరల వెనుకకు రెండు గోడల మధ్యకు వెళ్లినాను. దృశ్యము అయిపోయింది.

డబ్బుకు సంబంధించిన దృశ్యము, శత్రువు యొక్క వరద నుండి రక్షణకు గాను నిర్మాణము చేసిన వరద గోడలకు సంబంధించి మలాకీ 3:9-11 నందు వివరముగా తెలుపబడినది.

నేను వాటివలన విసుగు చెందినాను. అందులో నేను భాగము కాదలచలేదు. అందుకే నేను చాలా తక్కువగా బోధించెదను. దేవుడు ఈ "ఆత్మ సంబంధమైన విషయాలను" మనము విశ్వాసమును ఏర్పాటు చేసుకొనుటకు ఇచ్చియున్నాడు. ఆ గోడ దూరము నుండి చూచుటకు కొంగువలె యున్నది. పరీక్షగా చూస్తే నేను ఆశ్చర్యపోయినాను ఎందుకంటే అది నిజం, ఖచ్చితంగా కొంగు కాదు. ప్రభువు నాకు, మీకు చెప్పుచున్నాడు. అది కొంగు కాదని, ఇది నిజం. అటుల యుండుటకు ఇది ఒక మార్గం. మీరు నా దశాంశమును సక్రమముగా నన్ను దొంగిలించకుండా ఇచ్చినట్లయితే ఇది నిజం.

ఈ పొలాన్ని ఏవిధముగా సేద్యము చేయవలెనోయని నేను ఆశ్చర్యపోవుచున్నాను. బొమ్మను చూచినట్లయితే ఈ పొలమును సేద్యము చేయుటకు చేరవలెనన్న ఒకే ఒక మార్గము పెరడు మార్గము. అక్కడకు చేరుటకు వేరొక మార్గము లేదు. పెరడు మీ వెన్ను తట్టున యుండి దేవుడు దానిని రక్షించుచున్నాడు. దేవుడు మీ వెన్నుతట్టును రక్షించగోరుచున్నాడు. ఈ విషయములను గురించి నేను గత వ్యాసములలో తెలిపియున్నాను. ఆ దృశ్యము నుండి పరిశుద్ధాత్మ మనకు ఏమి ఇచ్చినదంటే, రక్షణ మన యొక్క పెరడు భాగము నుండి ప్రారంభమైనదని, అది మీ భూమిని చుట్టియుండగలదని.

ఆ గోడ మిమ్ములను దేని నుండి రక్షిస్తుంది? ఇందును గురించి బైబిలు నందు ద్వితీయోపదేశకాండము 28వ అధ్యాయములో తెలియపరచబడింది.

శత్రువు వరదవలె వచ్చును. యోబు జీవితంలో అతడు వరదవలె ఎట్లు ప్రవేశించెనో చూడుము.

యోబు గ్రంధము 1:13-19

"ఒక దినమున యోబు కుమారులును, కుమార్తెలును తమ అన్న యింట భోజనము చేయుచు ద్రాక్షారసము పానము చేయుచుండగా ఒక దూత అతని యొద్దకు వచ్చి - ఎద్దులు నాగలి దున్నుచు, గాడిదలు వాటి సమీపమున మేయుచుండగా షెబాయీయులు వాటి మీద పడి వాటిని పట్టుకొనిపోయి ఖడ్గముతో పనివారిని హతము చేసిరి. జరిగినది నీకు తెలియచేయుటకు నేనొక్కడినే తప్పించుకొని వచ్చియున్నాననెను. అతడు యింకా మాట్లాడుచుండగా మరి యొకడు వచ్చి - దేవుని అగ్ని ఆకాశము నుండి పడి గొర్రెలను పనివారలను రగులబెట్టి కాల్చివేసెను; దానిని నీకు తెలియచేయుటకు నేనొక్కడినే తప్పించుకొని వచ్చియున్నాననెను. అతడు ఇంకా మాట్లాడుచుండగా మరియొకడు వచ్చి- కల్దీయులు మూడు సమూహములుగా వచ్చి ఒంటెల మీద పడి వాటిని కొనిపోయి ఖడ్గము చేత పనివారిని చంపిరి. నీకు దానిని తెలియచేయుటకు నేనొక్కడినే తప్పించుకొని వచ్చియున్నాననెను. అతడు మాట్లాడుచుండుగా వేరొకడు వచ్చి నీ కుమారులును, నీ కుమార్తెలును తమ అన్న యింట



భోజనము చేయుచు ద్రాక్షారసము పానము చేయుచుండగా గొప్ప సుడిగాలి అరణ్య మార్గముగా వచ్చి ఆ యింటి నాలుగు మూలలను కొట్టగా అది యౌవ్వనుల మీద పడినందున వారు చనిపోయిరి; దానిని నీకు తెలియచేయుటకు నేనొక్కడినే తప్పించుకొని వచ్చియున్నాననెను;

అప్పుడు సాతాను యోబు శరీరముపై దాడిచేయుటకు అనుమతి పొందినాడు.

యోబు 2:5-8

"ఇంకొకసారి నీవు చేయి చాపి అతని యెముకను అతని దేహమును మొత్తిన యెడల అతడు నీ ముఖము యెదుటనే దూషించి నిన్ను విడిచిపోవును అనెను. అందుకు యెహోవా- అతడు నీ వశమున నున్నాడు. అతని ప్రాణము మాత్రము నీవు ముట్టవద్దని సెలవిచ్చెను. కాబట్టి అపవాది యెహోవా సన్నిధి నుండి బయలు వెళ్లి, అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు బాధగల కురుపులతో యోబును మొత్తెను. అతడు ఒళ్లు గోకుకొనుటకై చిల్లపెంకు తీసుకొని బూడిదలో కూర్చుండగా అతని భార్య వచ్చి - నీవు ఇంకనూ యదార్థతను వదలక యుందువా? దేవుని దూషించి మరణము కమ్మనెను".

**డిసెంబరు 22వ తేదీన ఇవ్వబడినది. దేవుని రక్షణకు సంబంధించిన వేరొక చిత్రము**

ఆ దృశ్యంలో ఈ విధముగా చెప్పబడియున్నది. నేను దేవుని నిబంధనల ప్రకారము నడచినట్లయితే, "ఆత్మ సంబంధమైన విషయాలను" అనుసరిస్తే నేను అతింద్రియ శక్తివల్ల రక్షించబడుదును. ఆ దృశ్యం చివరలో నేనొక ప్రజల సమూహములో నడుస్తున్నాను. వారు నాపై తమ చేతులు ఉంచి నన్ను నాశనము చేయవలెనని నాకు దగ్గరగా 2 అడుగుల వరకు వచ్చినారు, కానీ వారు నాపై తమ చేతులను ఉంచలేకపోయినారు. నేను బయటకు వెళ్లి వాస్తవంగా ఒక వ్యక్తిని నా చేతితో తాకి, దయగల ఒక మాట మాట్లాడినాను. కాని వారు నన్ను తాకలేదు.

ఇది యేసుక్రీస్తు యొక్క అతింద్రియ రక్షణను గురించి తెలియపరచింది. ఎందుకంటే ఆయన, ఆయన తండ్రిచే యేర్పరచబడిన నిబంధనల మేర భూమిపై "ఆత్మ సంబంధ విషయములకు" విధేయత కలిగి నడిచినందున ఈ విషయము తేటతెల్లమయినది.

లూకా సువార్త 8:28-30

"వాడు యేసును చూచి, కేకలు వేసి ఆయన యెదుట సాగిపడి- యేసూ, సర్వోన్నతుడైన దేవుని కుమారుడా, నాతో నీకేమి? నన్ను బాధపరచకుమని నిన్ను వేడుకొనుచున్నాను, అని కేకలు వేసి చెప్పెను. ఏలయనగా ఆయన ఆ మనుష్యుని విడిచి వెలుపలికి రమ్మని ఆ అపవిత్రాత్మను ఆజ్ఞాపించెను. అది అనేక పర్యాయములు వానిని పట్టుచు వచ్చెను గనుక వానిని గొలుసులతోను కాలి సంకెళ్లతో కట్టి కావలియుంచిరి గాని, వాడు బంధకములను తెంపగా దయ్యము వానిని అడవి లోనికి తరుముకొని పోయెను".

ఎవ్వరును ఆయన జీవితమును తీసుకొనజాలరని యేసుక్రీస్తు చెప్పెను. ఎందుకని? ఆయన తండ్రి యొక్క నిబంధనతో కూడిన రక్షణ వలన.

**డిసెంబరు 25వ తేదీన ఇయ్యబడినది. రక్షణకు సంబంధించి వేరొక చిత్రం.**

నేనొక విశ్రాంతి గదిలోనికి తీసుకొనిపోబడినాను. అది ఒక ఆడిటోరియం అంత పెద్దది. దాని నేల, గోడలు చెక్కతో చేయబడియున్నవి. ఉత్తర-తూర్పు వైపు గోడవైపు చాలా తలుపులు, దీర్ఘచతురస్రాకారములోను, చతురస్రాకారములో యున్నవి. అవి సుమారు 15-16 అడుగుల

ఎత్తులో ఉన్నవి. తలుపులన్నియు మూసివేయబడియున్నవి. వాటిని తెరచుటకు ఒకటే మార్గము, లోపలి నుండి ఆ దృశ్యంలో సంఘములోని పనివారికి ఈ గది యున్నట్లు తెలియదు.

ఆ గది విశ్రాంతి తీసుకొనుటకు, రక్షణ కొరకు ఉపయోగించబడినది. శత్రువు ప్రవేశించు అన్ని తలుపులు మూయబడినవి. దశాంశము ప్రభువుది, అది నీవు విమోచించినపుడు నీవు ఇవ్వవలసినదేమియు లేదు. ఆయన ఆ పనిని చేయమని నీకు అప్పజెప్పినాడు, కానీ నీవు ఆయనను దొంగిల చూచినట్లయితే, నీవు ఈ స్థానము లోనికి నీకు దారి లేదు.

**డిసెంబరు 26వ తేదీన ఇవ్వబడినది - రక్షణకు సంబంధించిన వేరొక చిత్రము.**

ఆ దృశ్యంలో నేనొక జైలులో ఉన్నాను, అక్కడ నాకు తెలియని కొంతమంది ఒక మంచి పనిచేయుటకు నన్ను చంపవలెనని కోరుచున్నారు. వారిలో ఎవరు నన్ను చంపాలను కొనుచున్నారో నాకు తెలియదు. నేను దాగుకొనుటకు ప్రయత్నించుచున్నాను. అప్పుడు ఒక జంట "ఇక్కడ ఉండండి" అన్నారు. నేను అక్కడ కూర్చున్నాను. ఆ జంట కూడా నాకు వెనుకగా కూర్చున్నారు. నన్ను చంపవలెనని కోరువారు వచ్చినారు. వారు నన్ను కనుగొనలేకపోయినారు. ఎందువలన నాకు కలుగజేసిన రక్షణ వలన.

ఈ చిత్రంలో దేవుడు కొన్ని సమయాలలో, ఆయన రక్షించదలచినవారిని కొందరు వ్యక్తుల ద్వారా రక్షించకోరును.

**అపోస్తలుల కార్యములు 18:9-10**

"రాత్రివేళ దర్శనమందు ప్రభువు - నీవు భయపడక మాటలాడుము, మౌనముగా ఉండకుము. నేను నీకు తోడైయున్నాను. నీకు హాని చేయుటకు నీ మీదకి ఎవడును రాడు, ఈ పట్టణములో నాకు బహు జనమున్నదని చెప్పగా"

ప్రభువు తనకు న్యాయ బద్ధముగా కానున్న వధువును రక్షించును. త్వరలో పెండ్లి చేసుకొన నున్న ఒక యువకుడు, నాకు కానున్న నేను మిక్కిలి రక్షణ తీసుకొనుచున్న వధువుతో నాకు జరగనున్న పెండ్లికి వచ్చాడు. నేను మీకు చెప్పేదేమంటే, పరలోకంలో ప్రభువు తనకు కావలసియున్న వధువును రక్షించగోరుచున్నాడు. ఆయన మనపట్ల చూపు ప్రేమను గూర్చి తెలుసుకోవలెనంటే, యేసు మనకు చేసిన విషయములు మీకు తెలిసేయున్నవి. ప్రభువు సంఘాన్ని శత్రవు నుండి రక్షించవలెనని కోరుకొనుచున్నాడని తెలుసుకొనుడి. ఈ విషయమును అర్థము చేసుకొనుటకు నేను చిత్రమును చూపుచున్నాను.

ఒక బాలికతో వివాహము కానున్న ఒక మనిషిని చూస్తున్నాము. ఆమె ఇతరులతో వ్యభిచరించు అలవాటు గలది. ఈ మనిషి ఆయన భార్యను అమితముగా ప్రేమించును. ఒక రోజు పోలీసులు ఆమెను అరెస్టు చేసి తమ ఆధీనములోనికి తీసుకొనిరి. ఆమెను ప్రేమించు భర్త, ఈ విషయములో చేయదగినది ఏమియు లేదు, అయినప్పటికి ఆమెను అతడు క్షమించినాడు. ఆమె పోలీసుల ఆధీనములో యున్నది. అది న్యాయ సంబంధ విషయము. యేసుక్రీస్తు యొక్క సంఘం/వధువు విషయములో సమాంతరి స్థితిని వహించుచున్నాడు. అసలైన ప్రవచనంలో దేవుడు ఏమి చెప్పినాడంటే "నేను నీకు బహుమానమును ఇవ్వదలచినాను". నాకు ఈ విషయము అర్థం కాలేదు, నేను ఆలోచించాను. ప్రపంచాన్ని సృష్టి చేసిన ఈయన మాటలు, ఆయన మనకు ఈయవలెనన్నచో ఎందుకు ఇవ్వడు దేవుడు స్వయముగా దీనిని నాకు చెప్పాడు. "నేను చించివేయుటకు వీలుకాని



ఒకదానిని నిర్మాణము చేయదలచినాను" వధువు దేవుని దొంగిలుంచుచున్నట్లయితే ఆయన ఆమెను రక్షించడు. అది న్యాయ సమ్మతము కాదు.

## నా ఆలోచనకన్న మిన్నగా దేవుడు ఆయన యొక్క రక్షణను చూపాడు

**పరిచయము :**

ఇది అందరికి సంబంధించిన విషయమైనప్పటికి, నా తల్లిగారికి తెలిసినవారు దీనిని చదవదగినది. నా తల్లిగారు ప్రభువు నందు నిద్రించినది. ఆమె గతించిన తరువాత నేను ఆమె నివసించు గదిలోనికి వెళ్లాను, ఆమె ఈ మాటలు నాకు చెప్పింది. "రాయ్, నేను ఎన్నో విషయాలు అర్థము చేసుకొనలేకపోయాను. నేను వ్రాసిన గ్రంథములు మరియు 'ఆత్మ సంబంధ విషయాలకు' సంబంధించిన రికార్డులు తీసుకొనవలసినది వాటిని నీ ప్రకారము వాడుకొనవలసినది, వారికి చెప్పవలసినది, ఆమె ఈ విషయాలు నాకు ఎందుకు చెప్పిందో మీరు అర్థం చేసుకొని ఉంటారనుకొంటాను. నా తల్లిగారు మరణించిన తరువాత ప్రభువు నన్ను ఈ విధముగా అడిగాడు. "నీవు నీ తల్లిని గౌరవించబోవుచున్నావా? ఈ వ్యాసం ఆమె నాతో మాట్లాడిన విషయాల యందు ఒక చిన్న భాగము మాత్రమే.

**నా ఆలోచనకన్నా మిన్నగా దేవుడు ఆయన యొక్క రక్షణను చూపాడు :**

దేవుడు ఒకసారి నాకు తెలిసియున్న ఒక విషయాన్ని చెప్పాడు. "దశాంశము ఇచ్చుట ముఖ్యము". భూమిని, పరలోకమును సృష్టి చేసిన దేవుడు ఆయన నోటి ద్వారా ఈ మాటలు చెప్పాడు "దశాంశము ఇచ్చుట ముఖ్యము" అది నిజంగా ముఖ్యము. ప్రభువు దశాంశమును సక్రమ మార్గములో ఇవ్వవలెనని మాట్లాడుచున్నాను. తప్పుడు మార్గములో దశాంశమును ఇచ్చుటను ఆయన అంగీకరించడు.

కొద్ది కాలము క్రిందట ప్రభువు ఆయన రక్షణ విషయమై చెప్పియున్నాడని మీకు తెలిసియున్నాను. మార్చి 13, 1999వ తేదీన ఒక రాత్రి ఒక దృశ్యంలో ప్రభువు ఈ విషయము చెప్పాడు. ఆయన రక్షణ నా ఆలోచన కన్న మిన్నగా యున్నది". ప్రభువు నాకు తెలిపిన ఈ విషయాన్ని ఇతరులతో పంచుకొనమనినాడు. రక్షణకు సంబంధించిన బొమ్మను ఆయన పెద్దది చేసి చూపుచున్నాడు.


**శనివారం మార్చి 13, 1999 వ నాటి దృశ్యం**

నేను మా తండ్రిగారు నివసించు గదిలో నా కుటుంబముతో కూర్చొనియున్నాను. ఆ గదిలో దక్షిణ వైపున కిటికీకి తగిలించబడియున్న ఒక పెద్ద బొమ్మను చూచాను. అందులో దేవుడు శత్రవు వలన ఏర్పడు వరదల నుండి రక్షణను చూపుచున్నాడు. ఆ రోజు చాలా ప్రశాంతమైన రోజు. ఆకస్మాత్తుగా ఒక పెద్ద సుడిగాలి మా యింటి వైపునకు రావటం చూశాను. సూర్యుడు ఇంకా ప్రకాశిస్తూ ఉన్నాడు. నేను పరుగెత్తి వెళ్లి అందరు రక్షణ ప్రదేశమునకు వెళ్లమని చెప్పాను. వారు అక్కడ నుండి కదలలేదు. నేను వారిని వెళ్లమని చెప్పుచున్నాను. వారిని ఎక్కడ ఉంచితే రక్షణ కలుగునోయని నేను ఆలోచిస్తున్నాను. నేను మా యింటి వెనుక భాగమున గల తలుపు నుండి సుడిగాలి వస్తుందేమో అని చూచాను. నా కుటుంబ సభ్యులతో, సుడిగాలి మన ధాన్యపు కొట్టు వద్దకు వచ్చియున్నదని, రక్షణ ప్రదేశమునకు వెళ్లుదని వారిని కోరాను. నా తండ్రి చివరిగా మా వంట గది కిటికీ నుండి కనిపించినాడు. మా పెద్దన్నను వంట గదిలో యుండుటను చూచాను. నా

చిన్నన్న వంట గదిలో యున్నాడు, కానీ సరిగా కనిపించలేదు. నేను బిగ్గరగా వారిని రక్షణ ప్రదేశమునకు వెళ్లమని కేకలు పెట్టినాను, అయిననూ వారు కదల లేదు. పెద్ద సుడిగాలి వస్తున్నదని నేను చెప్పే మాటలు వారు నమ్మలేదు. అకస్మాత్తుగా నా తండ్రిగారు పడిపోయినాడు. ఆయనను నేను క్రింది అంతస్తుకు తీసుకొని రాలేకపోయినాను. నేను క్రింది అంతస్తుకు వెళ్లి చూడగా అది మందపాటి గోడలతో కట్టబడి చాలా గట్టిగా యుండి రక్షణ కలుగచేయు శక్తి కలిగినది. “నా ఆలోచనకన్నా రక్షణ చాలా మిక్కుటమని నేను చూచాను”. ఇంకా మరింత రక్షణ కొరకు ఎచ్చటకు పోవలెనను విషయములో నేను ఆశ్చర్యపోయాను. ఇంతలో సుడిగాలి పెరటి వద్దకు వచ్చుటను నేను గమనించాను. నేను ఆత్మలో చూచాను అక్కడ ఒక ప్రదేశము సిమెంటు పునాదితో వేయబడియున్నది. అది మంచి ప్రదేశమని నేను భావించాను. ఈ దృశ్యము అంతమగు సమయములో నేను ఈ ప్రదేశము వంక చూచుచున్నాను.

నా జీవితములోను, మరియు నా తండ్రి, తల్లి జీవితాలలో జరిగిన కొన్ని విషయాలను నేను మీకు చెప్పదలచుకొన్నాను.

మొట్టమొదటిగా, పునాది వేయబడిన గోడ మందముగాను, నాణ్యతగల కాంక్రీటుతో నిర్మాణము చేసినట్లయితే అది పొలానికి మంచి రక్షణనిస్తుంది. కాబట్టి మనము మాట్లాడుకునే రక్షణ ఏదైతేయున్నదో అది “ప్రభువు న్యాయసమ్మతంగా ఆయన యొక్క వధువును రక్షించగోరుచున్నాడు” అనే వ్యాసంలో వివరించబడింది.




ప్రభువు ఈ దృశ్యము నిచ్చుటకు ఒక కారణమున్నది. అది మొదటి దృశ్యమునకు పొలము సంబంధించినది రక్షణ. అది పునాది వేయబడిన రక్షణ మనకు. వరదగీత కొట్టు పెరడు నీటి కయ్య ఈ బొమ్మను మీ మనస్సులోనికి తీసుకొనుటకు ఇచ్చియున్నాను. దూమ్ర వర్ణము గల గీత వరద గోడ. శత్రువునకు వ్యతిరేకముగా మొదటి దృశ్యములోని రక్షణ.


కొద్దికాలము క్రిందట ప్రభువు నన్ను మా అమ్మగారు జీవితమునకు సంబంధించి ఒక అనుక్రమణ పట్టికను తయారుచేయమని చెప్పాడు. ఎందుకంటే ప్రభువు నుండి ఆమె “ఆత్మ సంబంధమైన విషయములను” పొందినది కావున. ఈ వ్యాసంలో అటువంటి “ఆత్మ సంబంధమైన విషయాన్ని” గురించి చెప్పదలచుకున్నాను.

మా అమ్మగారు మంచి విశ్వాసురాలైన వ్యక్తిగా ఎందరికో తెలియబడి ఎంతోమందిచే ప్రేమించబడినది. ఆమె యుక్త వయసులో యున్నప్పుడు డెన్వర్‌లో సంఘ సేవలో ప్రార్థించి గుండె సంబంధమైన సమస్యల నుండి బాధపడు ఎందరినో స్వస్థపరచినది. ఆమెకు వైద్యముచేసిన వైద్యుడు ఆమె గుండె సమస్య నుండి స్వస్థత పొందినది. ప్రస్తుతము ఆమె గుండె 16 సంవత్సరముల వయస్సు గలదానివలె యున్నదని చెప్పినాడు. కొందరు ప్రజలు ఆమె వచ్చి “ప్రభువు ఏమి చెప్పుచున్నాడు” అని అడుగుటను నేను చూచాను. ఆమె గొప్ప ప్రార్థనాపరురాలు. ఒక దర్శనంలో



నా కొరకు మా అమ్మగారు ప్రార్థించుచున్నందులకు నేను వందనములు తెలుపవలసి యుండుటను నేను చూచినాను. నేను దానిని చేసినాను.

ఈ వృత్తాంతముల వలన మనము మా అమ్మగారి అనుక్రమణ పట్టికలోని ఒక భాగమునకు పోవుదుము. ముఖ్యముగా ఆమె చివరి సంవత్సరములను గురించి తెలుసుకుందాము. మా అమ్మగారు జబ్బుపడి పెద్దప్రేగు సంబంధమైన క్యాన్సరు వ్యాధితో బాధపడుచున్నట్లు వైద్య పరీక్షల వలన తెలిసినది. ఆమెకు ఎన్నో రకముల వైద్యము చేయబడినది. ఎందరో క్రైస్తవులు ఆమె కొరకు ప్రార్థనలు చేసిరి. ఆమె పెద్ద ప్రేగు తీసి వేయుటకు ఆపరేషను కొరకు సిద్ధపరచబడినది. ఆపరేషన్ జరిగిన మరుసటి రోజు నేను, నా భార్య ఆమెను చూచుటకు వెళ్లినాము. ఆమె ఒక కలగనినట్లు, ప్రభువు ఆమెను ఆ కల గురించి నాకు చెప్పమని చెప్పినాడని చెప్పినది.



ఆ కలలో ఆమె ఒక పార్కులో ఒక అందమైన బలమైన చెట్టును చూచినట్లు, ఆ చెట్టు చుట్టూ ఒక కందకము మురికి నీటితో యున్నట్లు, ఆ మురికిక నీటిలో గడ్డి చాటున ఒక పాము ఉన్నట్లు, అది కదలకుండా ఉన్నట్లు.

మా అమ్మగారు నాతో ఆమె ఆ చెట్టు అని ఆమెకు తెలియునని చెప్పినది. ఆరోజు ఉదయం మా అమ్మగారికి వైద్యము చేసిన డాక్టరుగారు క్యాన్సరు వ్యాధి నుండి మా అమ్మగారు పూర్తి స్వస్థత పొందు విషయమై ఖచ్చితమైన సమాచారము తెలుపలేదు. ఆ రోజు ఉదయం ప్రభువు చెప్పిన ఆ చెట్టు చుట్టూ యున్న అపరిశుభ్రమైన నీటిని గుర్తుకు తెచ్చుకున్నాను. నేను తప్పు చేశాను. పరిశుద్ధాత్మ మా తల్లిగారి పరిస్థితిని గూర్చి స్పష్టమైన బొమ్మను ఇచ్చింది. ప్రభువు ఆ కలను గూర్చి నన్ను తెలుసుకొనమన్నాడు.

స్పష్టమైన బొమ్మ ఏమనగా ఆ పాము సాతాను అయియున్నాడు. ఆ చెట్టు మా అమ్మగారై యున్నది. ఆ చెట్టు చుట్టూ మనుష్యులు కందకము ఏర్పాటు చేశారు, చెట్టుకు రక్షణగా యుండగలందులకు కందకములో యున్న నీరు చెట్టును బలముగా యుండునట్లు ఆ నీరు శుభ్రముగా యుండిన యెడల మా అమ్మగారు గాని, మరెవరుగాని చెట్టును సమీపించు ఆ పామును చూపియుండెడివారు.

మా అమ్మగారి జీవితమును గూర్చి చెప్పుకొంటూపోతే ఆమె ఎందరో వైద్యుల చేత పరీక్షలు చేయించుకొనినది. ఆమె విశ్వాసము వలన గాని లేక ఇతరుల విశ్వాసము వలన గాని, ఆమెకు వైద్యము చేసిన వైద్యుడు ఆమె శరీరము క్యాన్సరు వ్యాధి నుండి విముక్తి పొందినట్లు చెప్పినాడు. మా కుటుంబము మరియు ఇతర క్రైస్తవులు ‘దేవునికి మహిమ కలుగును గాక” “యేసు క్రీస్తుకు వందనములు” అని చెప్పినాము.

తరువాత మా అమ్మగారు విశ్వాసము వలన ఆరోగ్యముగాను కలలో చూపిన విధముగా యున్నది.

అయితే వైద్యుడు మా అమ్మగారి ఆరోగ్యమును గూర్చి ఆమె పూర్తిగా స్వస్థత పొందినది చెప్పిన కొద్ది వారములకు మా అమ్మగారికి సుస్తీ చేసినది. మా అమ్మగారు వైద్యుని వద్దకు వెళ్లి పరీక్షించబడిన పిమ్మట ఆమె నాతో ఆమె శరీరము పూర్తిగా క్యాన్సరు వ్యాధితో నిండిపోయినట్లు చెప్పినది.

ఆ సమయములో దేవుడు నాకొక దర్శనాన్ని ఇచ్చినాడు. ఆ దర్శనములో మా అమ్మగారు మా

ఇంటి పెరడులో నిలబడియున్నట్లు, ఒక పెద్ద సర్పము ఆమెను తింటున్నట్లు చూచాను. సాతాను మా అమ్మగారిని బాధించుచున్నదని నేను తెలుసుకొన్నాను. మా అమ్మగారు ఒక నిముష కాలము ఆరోగ్యముగా యుండుట, మరుక్షణం పూర్తిగా క్యాన్సరులో నుండుట ఎందులకో గూడా నేను తెలుసుకొన్నాను.

ఆమె ఇంటి వద్ద నాతోపాటు ఎందరో సమూహములు ఆమె ఆరోగ్యము బాగుపడుట కొరకు ప్రార్ధనలు చేసినాము. ఎవరు చేయవలసినవి వారు చేస్తున్నప్పటికి, మా అమ్మగారి ఆరోగ్యము క్రమక్రమముగా క్షీణిస్తుంది. ఆ సమయంలో నాకొక కల వచ్చినది, ఆ కలలో గొర్రెలు ఆ పామును తినుటకు ప్రయత్నించుచున్నవి. ఆ విధముగా జరుగదని నాకు ఆ కలలో చూపబడినది. అపవాదిని ఎదుర్కొనవలసివచ్చినపుడు న్యాయ పరముగా దేవుడు చేసిన విధముగా చేయుట ఒక్కటే మార్గము.

ఒక రోజు ఉదయం ప్రభువు నన్ను ఆజ్ఞాపించాడు. నన్ను ఒక కుమారుని వలె కాక, ఒక ప్రవక్త వలె మా అమ్మగారి వద్దకు వెళ్లి వాక్యాన్ని వినిపించమనినాడు. ఆయన నాతో "ఆమెతో నిజము చెప్పు". నేను ఆమెను చూచుటకు వెళ్లాను, ఆ రోజు ఉదయం దేవుడు నాకు చెప్పిన విధముగా చేశాను. ఆమెతో నేను, ఒక కుమారుని వలె కాక, ఒక ప్రవక్త వలె మాట్లాడుటకు వచ్చినానని చెప్పినాను. మా తండ్రిగారు ఆమె ప్రక్కన కూర్చొనియున్నారు. నేను ఎన్నో విషయాలను గురించి ఆమెకు వివరించి చెప్పాను. ఆమెకు దశాంశాన్ని గురించి, దానిని విమోచించుట గురించి, సంఘ నీతిమంతమును గూర్చి నేను తెలుసుకొనిన విషయముల గురించి ఆమెకు చెప్పాను. దర్శనములో పాము ఆమెను పెరడులో తినుటకు ప్రయత్నించు విషయము కూడా చెప్పాను. ఒకరోజు ఆమెతో నేను జరిపిన సమావేశములో, ఆమె మా నాన్నగారితో దశాంశమును గూర్చి నేను చెప్పు విషయము ఆమె చూచినదని, అందువలన ఆమె దశాంశములనన్నింటిని నేను వెళ్లు సంఘమునకు ఇవ్వవలసినదిగా మా నాన్నగారికి చెప్పినది నేను ఆలోచించాను. "నాన్నగారు దీనిని ఏవిధంగా నిర్వహిస్తారు?". ఆయన చేయలేదు. ఆయన దశాంశములోని సగము భాగము వారు వెళ్లు సంఘమునకు ఇచ్చుటకు నిర్ణయించుకొనినారు. ఈ రోజు వరకు ఆయన ఆ విధముగానే చేయుచున్నారు. అందుకే పరిశుద్ధాత్మ ఏమని చెప్పిందంటే నాన్నగారు రక్షణ విషయములో సగము దారిలో యున్నారని.

మీ ఇంటి పెరడు మీ వెనుక తట్టును సూచిస్తుంది. మీరు దేవుని యొక్క కవచమును కలిగియుండినట్లయితే మీరు మీ వెనుకతట్టును చూడలేరు.

నేను ప్రభువును అడిగాను "మా అమ్మగారు ప్రస్తుతము ఇక్కడ ఉండినట్లయితే, పిలుపును పూర్తిచేసి, నీ నుండి ఆమె దొంగిలకుండా తెలియక నీ యొక్క దశాంశమును వ్యభచరించు పనులు చేయు సంఘమునకు ఇచ్చుచున్నది". కలలో ప్రభువు నాకు ఇందును గూర్చి సమాధానమిస్తాడని అనుకొన్నాను. కానీ ఆయన నన్ను లేఖనములకు ఏ విధముగా దశాంశమును విమోచించవలెనో నాకు చెప్పుటకు తీసుకుపోయినాడు.... ప్రభువు యొక్క మహిమ మీకు బహుమానము (రక్షణ - కెజెపి).

యెషయా గ్రంథం 58:6-8

"దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు
కాడిమాను మోకులు తీయుటయు
బాధింపబడినవారిని విడిపించుటయు
ప్రతి కాడిని విరగగొట్టుటయు
నీ ఆహారము ఆకలిగొనువారికి పెట్టుటయు నీ రక్తసంబంధికి ముఖము
తప్పింకుండుటయు
దిక్కుమాలిన బీదలను నీయింట చేర్చుకొనుటయు
వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రములిచ్చుటయు
ఇదియేగదా నాకిష్టమైన ఉపవాసము
ఆలాగున నీవు చేసిన యెడలనే వెలుగు వేగువ చుక్క వలె ఉదయించును"
(రక్షణ - కెజెపి)

### ఈ లేఖనములకు సంబంధించి :

గుర్తుంచుకోండి, ప్రభువు ఉపవాసము చేయుచున్నాడు. అది ఒక్కటి మాత్రమే ఆయన తన కొరకు ఉంచుకొనినాడు. అణచివేయబడిన వారికి ఆయన దశాంశము ఉచితముగా ఈయబడినది. సంఘస్థులమైన మనము ఆయన పాత్రులైయున్నాము. ఆయన చేతులు ఈ భూమిపై ఆచరణలో పెట్టుటకు ఉండినవి. ఖచ్చితంగా ఈ విషయాలు చేసినట్లయితే, దేవుని కీర్తించినవారమై అది మన వెన్నుతట్టున రక్షణగా నిలుచును. కాబట్టి ఆయన మనకు రక్షణగా యుండి, మన పరిస్థితుల ననుసరించి ఆయన యేమైనను చేయుటకు సిద్ధపడును.

దేవుని ధర్మ నియమాలు ఎన్నడునూ అంతము కావు. ఇదియొక వాగ్దానము. మా తల్లిగారు మరణించిన తరువాత ప్రభువు మాకు నివసించుటకు ఒక కొండపైన పెద్ద రెండంతస్తుల భవనము చూపినాడు. ఆయన అడిగాడు "ఇది అందముగా ఉండకపోయి యున్నట్లయితే మీ అమ్మగారు ఇందులో ఎక్కువ కాలము నివసించిన యుండెడివారు కాదు" సాతాను మా అమ్మగారిని తిని యుండకపోయినట్లయితే ఆమె మరణించి యుండెడిది కాదు. జ్ఞానము లేకపోవుట వలన ఆమె కాల నిర్ణయము ప్రకారము దేవుని ఇంటికి చేరినది. దేవుడు చెప్పాడు చేయుటకు సిద్ధపడును.

దేవుని ధర్మ నియమాలు ఎన్నడునూ అంతము కావు. ఇదియొక వాగ్దానము. మా తల్లిగారు మరణించిన తరువాత ప్రభువు మాకు నివసించుటకు ఒక కొండపైన పెద్ద రెండతస్తుల భవనము చూపినాడు. ఆయన అడిగాడు "ఇది అందముగా ఉండకపోయి యున్నట్లయితే మీ అమ్మగారు ఇందులో ఎక్కువ కాలము నివసించియుండెడివారు కాదు" సాతాను మా అమ్మగారిని తిని యుండకపోయినట్లయితే ఆమె మరణించియుండెది కాదు. జ్ఞానము లేకపోవుట వలన ఆమె కాల నిర్ణయము ప్రకారము దేవుని ఇంటికి చేరినది. దేవుడు చెప్పాడు "హోషేయ గ్రంథం 4:6.

నా ప్రజలు జ్ఞానము లేకపోవుట వలన నశింపబడిరి..."

"నా కుమారులారా చెవియొగ్గుడి
నా నోటి మాటలు నాలకింపుడి
జార స్త్రీ మార్గముల తట్టు నీ మనస్సు తొలగనియ్యకుము
దారి తప్పి అది నడుచు త్రోవల లోనికి పోకుము
అది గాయపరచి పడద్రోసినవారు అనేకులు
అది చంపినవారు లెక్కలేనంతమంది

దాని ఇల్లు పాతాళమునకు పోవు మార్గము" - సామెతల గ్రంథం 7:2-27

మా తల్లిగారు ఒక బలమైన క్రైస్తవురాలు. ఆమె ఎందరో ప్రజలను ప్రభువు వద్దకు నడిపించింది. దేవుడు మనలందరిని వ్యభిచారము (సంఘము) నుండి వెలుపలకు రమ్మని పిలుచుచున్నాడు, అది మనకు మంచి జరుగుట కొరకు.

**సోమవారం ది.03-05-1999న దేవుడు నాకు కలుగజేసిన దృశ్యములోని ఒక భాగమును మీతో పంచుకొనదలచినాను.**

నేను ఆందోళనతో నిండిన మనస్సుతో ఒక నది నీటి కయ్యవద్ద కొందరు చేపలు పట్టుచుండగా నిలబడియున్నారు. (ఈ మనుష్యులు మనుష్యులను పట్టువారు). నా పాదాల వద్ద ఒక పెద్ద పాము చనిపోయినందున ఏమాత్రము కదలికలేక యున్నది. నేను నా కాలు పైకెత్తి మడమతో పాము తలపై గట్టిగా త్రొక్కినాను. అది ఒక అడుగు ఎత్తున గుండ్రముగా చుట్టుకొని నాపై దాడి చేయదలచినది. అప్పుడు నేను నా మడమతో దాని తలపై మరల మరల గట్టిగా త్రొక్కినాను. నేను దాని తలపై మరల మరల త్రొక్కుట వలన అది గుండ్రని స్ప్రింగు మాదిరిగా యుండినది.

ఈ దృశ్యము ఏమి చెప్పుచున్నదంటే, క్రైస్తవులమైన మనము శత్రువు నుండి రక్షణ కొరకు ఒక రక్షిత ప్రదేశమునకు రావలసియున్నది. విశ్వాసము వలన మీరు మాట్లాడవచ్చు, ప్రభువు మీ వెన్నుతట్టున ఉండి రక్షించుచున్నాడని కాని ఆ విధముగా జరుగదు. అయితే క్రైస్తవుడైనవాడు విశ్వాసము వలనను, నమ్మిక వలనను నీటి యందు బాప్తీస్మము పొందినయెడల అది మిమ్ములను రక్షించును. సక్రమమైన విశ్వాసాన్ని నీవు అభ్యసించవలెనంటే మీ వెన్నుతట్టున రక్షణ యుండవలెను.

యెషయా గ్రంథం 58:6-8 పరిశీలిస్తే అది వాగ్దాన నిబంధన అయియున్నది. "నీవు దీనిని చేయి, నేను దానిని చేస్తాను". దేవుడు చెప్పునదేమంటే మనము దశాంశాన్ని ఖచ్చితముగా ఇచ్చినట్లయితే ఆయన మన వెన్నుతట్టులను రక్షించును. మనము చేయవలసిన పనిని అర్థము చేసుకొనలేకపోవుట వలన సక్రమముగా చేయలేకపోవుచున్నాము.

మా తల్లిగారు నీతిమంతమైన తీర్పును పొందింది. మా తల్లిగారి దశాంశమును ఖచ్చితముగా ఏ విధముగా ఖర్చుచేసినది దేవుడు నాకు ఒక దర్శనంలో చూపాడు. చూచుటకు బాగానే యుంది. కానీ అంతిమంలో మరణం సంభవించినది. దశాంశమును తప్పుగా ఇచ్చుట వలన, సంఘములో వ్యభిచార సంబంధమైన క్రియలు జరిగి మరణమునకు దారితీయును. అందులకే మా అమ్మగారు చనిపోయినది. ఆ విధముగా మీరు ఆయనను దొంగిలించుటకు ప్రయత్నము చేయకుడి.

మీరు ఒక కుటుంబమునకు పెద్ద అయియున్నట్లయితే, మీ జీవితము వలె కాక, దేవుని రక్షణ మీ కుటుంబముపై యుండునని నేను మీకు ఖచ్చితముగా చెప్పియుండెడివాడను. దేవుడు ఏమి చెప్పుచున్నాడంటే కుటుంబ పెద్దలు రక్షణ లోనికి వచ్చినట్లయితే, వారి కుటుంబములు రక్షింపబడును. యోబు కుటుంబము ఆయన నీతిమంతమైన క్రియలవల్ల రక్షింపబడినది. కాబట్టి దేవుడు కుటుంబ పెద్దలతో సంబంధము ఏర్పరచుకొనినాడు. ఎందుకంటే వారు అపవాది నుండి వారి కుటుంబములు రక్షణ పొందుటకు బాధ్యత వహించుదురు.



## దేవుడు చాలా తేలికగా చూపాడు. సామెతల గ్రంథం 26:1,2
## బాధల నుండి ఆయన రక్షణ (శాపం)

సామెతల గ్రంథం 26:1,2

*"ఎండాకాలమునకు మంచు గిట్టదు కోత కాలమునకు వర్షము గిట్టదు అటువలె బుద్ధిహీనునికి ఘనత గిట్టదు. రెక్కలు కొట్టుకొనుచు తారాడుచున్న పిచ్చుకయు దాటుచుండు వానకోవెలయు దిగకుండునట్లు హేతువులేని శాపము తగులకపోవును".*

దీనికి చిన్న వివరణ ఇవ్వవలెనంటే, కొద్ది సంవత్సరముల క్రిందట ప్రభువు ఈ సభ్యులను కాన్సాస్ రాష్ట్రమునకు తీసుకువచ్చినపుడు, మొదట ప్రారంభించి నాటి కన్న మిక్కిలి చిన్నదిగా యుండునని ప్రభువు చెప్పినాడు. ఆయన మనకు బోధించుచున్నాడు. ఆ విధముగా చేయుటలో ఆయన విశ్వాస పాత్రుడు. ఈ వ్యాసం పరిశుద్ధాత్మ, ఆత్మ సంబంధ విషయాలు ఆత్మ సంబంధమైన వాటితో పోల్చుతూ బోధించుచున్నాడు.

ప్రథమములోనే ప్రభువు మన జీవితములు తెరచియుండిన పుస్తకమువలె యుండవలెనని తెలిపియున్నాడు. నేను వ్రాసే వ్యాసాలతో నా జీవితము కొంచెము ఎక్కువచేసి చూపుతున్నట్లు మీరు గమనించగలరు. ఈ వ్యాసం నా జీవితాన్ని కొంచెం ఎక్కువచేసి చూపుచూ, మా సంఘములోని వేరొక వ్యక్తి జీవితములో భాగమైయున్నది. నేను ఈ వ్యక్తిని బి- వ్యక్తి అని పిలిచెదను.

ఈ సంఘమునందలి సభ్యుల సంఖ్య వలన, గడచిన సంవత్సరం కొందరు ప్రజల అవిధేయత వలన, నేను తక్కువ ఆదాయ వర్గముల వారి జాబితాలో చూపబడినాను. చట్ట ప్రకారము నేను ప్రభుత్వము నుండి పరిహారమునకు పాత్రుడను. బి- అనే వ్యక్తి ఒక్క వ్యక్తి మాత్రమే. ఆమె కూడా ప్రభుత్వము నుండి పరిహారమునకు పాత్రురాలు. నేను మరియు బి- అనే వ్యక్తి చట్ట ప్రకారము పరిహారము పొందుటకు పాత్రులము, ఎందుకంటే ఆ డబ్బు మాకు చెందినది కనుక.

మలాకీ పుస్తకం 3 వ అధ్యాయంలో దేవుడు ఆయన ప్రజలు తనను, తన జాతిని, దశాంశములు ఇవ్వకనే దొంగిలుచున్నారని చెప్పుచున్నాడు. 11వ వాక్యంలో, ఆయన చెప్పిన విధముగా చేసిన ప్రజలకు తాను ఏమి చేయమన్నాడో చెప్పినాడు.

*"ఇశ్రాయేలీయుల మధ్య యెరుషలేములోనే హేయ క్రియలు జరుగుచున్నవి. యూదావారు యెహోవాకు ప్రియమైన పరిశుద్ధ స్థలమును అపవిత్రపరచి అన్యదేవతల పిల్లలను పెండ్లి చేసుకొనిరి"* - మలాకీ 3:11

ఈ లేఖనము ద్వారా నేను తెలుసుకొనినదేమనగా శత్రువు తన సమయములో ఉత్పత్తి చేసి, చేతికి అందివచ్చు ఫలసాయమును నష్టపరచును. దేవుడు ఇచ్చుట ఒక వాగ్దానము చేయుచున్నాడు. అదేమనగా మనము సక్రమముగా దశాంశమును ఇచ్చినట్లయితే తాను శత్రువును నాశన క్రియకు దూరముగా నుంచెదనని, అందువలన మన ఫలసాయము సకాలములో చేతికి అందివచ్చునని.

1988వ సంవత్సరము చివరలో ప్రభువు నాకు దశాంశమును గురించియు, పాత ఋణమును గురించియు గుర్తు చేసియున్నారు. బి- అనే వ్యక్తి పాత ఋణమును, దశాంశమును సక్రమముగ చెల్లించెను. మొదట పరిస్థితులు సక్రమముగా యుండి, దేవుడు ఆమెను ఎన్నో విధముగా ఆశీర్వదించుచున్నట్లు చెప్పినది. తరువాత ఆమె పరిస్థితులు సక్రమముగా లేక బిల్లులు, దశాంశములు

చెల్లించుట కష్టమైనది. ప్రభుత్వము వారి నుండి తనకు డబ్బు వచ్చునని ఆమెకు తెలియును. వరుసగా జరిగిన సంఘటనలకు ఈ దిగువున అనుక్రమణ పట్టిక "ఆత్మ సంబంధ విషయములకు" సంబంధించి ఈయబడినది.

**ఫిబ్రవరి 21, 1999:**

నేను వ్రాయుచున్న వ్యాసములు కొంత స్పష్టముగా యుండవలెనని ప్రభువు నాకు తెలియపరచినాడు.

**ఫిబ్రవరి 23**

బి– అనే వ్యక్తి మరియు ఆమె కుమార్తె బరువు చూచుటకు వెళ్ళుచున్నారని నాకు చూపబడినది. ఆ బరువు కూడా ఒక విధమైన రక్షణయే.

**ఫిబ్రవరి 25**

ప్రభువు ఒక దృశ్యంలో నా కారును, ఆ కారును తయారుచేసినవారు దానికి ఉపయోగించిన ఎఱ్ఱని రంగు (నిబంధన). దానికి ముందు భాగమును 'బంపర్లు' యుండి వేరొక వ్యక్తి కలిగియున్న ఎఱ్ఱ రంగు కారును ఎదుర్కొనుచున్నది. వేరొక వ్యక్తియొక్క కారుకు 'బంపర్లు' లేవు. దృశ్యములో నా కారు వేరొక వ్యక్తి యొక్క కారుకు ముందు భాగము గల అద్దమును ఢీ కొట్టినట్లయితే అది పగిలియుండలేదు. దీని ద్వారా దేవుడు ఏమి చెప్పుచున్నాడంటే నేను రక్షణ కలిగియున్నానని, వేరొక వ్యక్తి రక్షణ కలిగిలేదని.

**మార్చి 1**

బి– అనే వ్యక్తి తన ఆదాయ వ్యయ పత్రాలను పూర్తిచేసి ఆదాయపు పన్ను శాఖకు అందచేసినది. అట్లు చేయుటలో నేను ఆమెకు సహాయము చేసితిని.

**మార్చి 15**

మేమిద్దరము ఒకే రోజు మాకు ప్రభుత్వము నుండి రావలసి డబ్బును పొందినాము. బి– అనే వ్యక్తి తనకు ప్రభుత్వము నుండి వచ్చిన డబ్బును దశాంశమును ఇచ్చుటకు నిర్ణయించుకొనినది. నేను కూడా మొట్టమొదట దేవుని దశాంశమును ఇచ్చుటకు నిర్ణయించినాను, కానీ ఆ విధముగా చేయలేకపోయినాను.

**ఏప్రిల్ 16**

నా డబ్బును కాన్సాస్ రాష్ట్రములోని ఒక బ్యాంకులో జమచేసినాను. బి– అనే వ్యక్తి ప్రభుత్వము నుండి వచ్చు డబ్బు కొరకు ఎదురుచూచుచూ దేవుని అడుగుచున్నది. ఆమె నా కన్నా 17 రోజులు ముందుగా పన్నుకు సంబంధించిన కాగితములు దాఖలు చేసినది. తరువాత ఆమె, నన్ను, నా భార్యను ఆమె డబ్బును గురించి ఏమి జరుగుచున్నదని అడుగుచున్నది. బి– అనే వ్యక్తి చిట్టచివరకు ఒక సమాధానమును పొందినంది. "ఆయన తీసుకొనినాడు" అని ఆమెకు చెప్పబడినది. ఈ విషయము నా భార్యకు ఆమె చెప్పి ఆశ్చర్యపడినది.

**ఏప్రిల్ 23**

బి– అనే వ్యక్తికి ఒక కల ఈయబడినది. నేను దానిని తగ్గించి చెప్పుచున్నాను, కానీ మీరు బొమ్మలో ఇందును గురించి విపులముగా చూడగలరు. ఆ కలలో ఒక వ్యక్తి, పెండ్లిగాని, దశాంశమును ఇవ్వనివాడు వేరొకరితో ఒక బండిలో నివసించుచున్నారు. ఆ దృశ్యములో బి– అనే వ్యక్తి వారు




నివసించు బండి ఇంటి లోనికి వెళ్లినది, దానికి సరియయిన నేల గాని, నివసించు గది సక్రమముగా లేదు. ఆ దృశ్యములో ఆమె ఆ బండి ఇంటిని నివాసమునకు ఉపయోగకరముగా చేయుటకు ఏమి చేయవలెనో చెప్పినది.

నా భార్య బి– అనే వ్యక్తిని, ఏమి చేయవలెనో ఆమెకు తెలిసియుండినట్లయితే ఆ విధముగా ఆమె చేయవచ్చును, అందువలన ఆమెకు రావలసిన డబ్బు ఆలస్యమగును. బి–అనే వ్యక్తి తన దశాంశమును చెల్లించకుండుటయే ఇందులకు కారణమని తెలుసుకున్నది. ప్రజలు దశాంశములు చెల్లించకపోవుట వలన తమ జీవితములలో కొన్ని విషయములు జరుగుటను ఇష్టపడుట లేదు. వారు గోడలను నిర్మించినారు.

**ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 30 మధ్య :**

బి– అనే వ్యక్తి మా యింటికి వచ్చి ప్రభుత్వము వారి నుండి రావలసిన చెక్కును గురించి మాట్లాడుచున్నది. ఆ చెక్కు ఇంకనూ ఎందుకు రాలేదో దానికి కారణములు వెదకుచున్నది. తాను కన్న కల గురించి ఆమె నాకు చెప్పినది. ఆ కల యొక్క అర్థమును నేను ఆమెకు చెప్పినాను. (ఆమెకు నేను చెప్పిన ఆ కల యొక్క అర్థమును కొంచెముగా ఇచ్చట చెప్పుచున్నాను). ఆ బండి ఇంటికి ఏ మాత్రము రక్షణ లేదని. ఆ కలలో ఆమెకు కలిగిన సమస్యలనన్నింటిని ఏ విధముగా పరిష్కరించుకొనవలెనో చూపబడినది. దశాంశములు చెల్లించలేదని ఆమెకు తెలియును. మనము ఆలోచించు విషయములు సరియయినవని రూఢిపరచుకొనుటకు దేవుని నుండి సమాధానము రావలెనని, నేను ఆమెకు చెప్పినాను.




**ఏప్రిల్ 30**

ప్రభువు ఒక దృశ్యములో రెండు దూసర వర్ణముగల రెండు బొమ్మలు కలసి వచ్చుటను చూపినాడు. ఆ రెండు బొమ్మలు కలసి ఒకే బొమ్మవలె రూపాంతరము చెందినవి. దూసరి వర్ణముగల ఆ బొమ్మ పదునుగా తేలి, దాని వెనుక గల దూసరి వర్ణమును కోల్పోవుచున్నది. ఆ విధముగా అది స్పష్టమైన ఆకృతిలో కనిపించుచున్నది. ఆ బొమ్మకు పై భాగమున గల మా తండ్రిగారి పొలమును నేను ఇదివరలో ఉపయోగించినాను. మొత్తము బొమ్మను చిన్న అక్షరములతో ఒక శీర్షికవలె నేను చూపిన దానిని మీకు తెలుపుచున్నాను.

**శీర్షిక :**

శీర్షికలు తయారుచేయుటకు నిజముగా ఆయన చెప్పునది చాలా ముఖ్యము.

ఈ విషయము అనుభవములోనికి వచ్చుటకు ముందు ప్రభువు నాతో 'ఆయన దానిని పొందినాడు" అనే విషయాన్ని గూర్చి చర్చించినాడు.

నేను అదృశ్యము నుండి మేల్కొని అనుక్రమణ పట్టికను పరిశీలించినాను. నేను ఇవియన్నియు చూచుచుండగా దేవుడు, బి–అను వ్యక్తి పొందని, నేను పొందిన రక్షణను చూపాడు. అది బాధల నుండి, సమస్యల నుండి రక్షణ.

**మే 1వ తారీకు :**

బి– అనే వ్యక్తి ప్రభుత్వము నుండి డబ్బు పొందినది. నేను డబ్బును 30 దినములలో పొందగా, బి–అను వ్యక్తి 60 దినములలో పొందినది. బి– అను వ్యక్తికి రావలసిన డబ్బును, శత్రువు ఎందుకు ఆపినాడో తెలియదు. ఆవిడకు సంబంధించిన కాగితములు సమయమునకు అందుబాటులో లేకనా లేక వేరు కారణము వలననా తెలియదు. ఆ విషయము ఇక్కడ అంత ముఖ్యము కాదు. బొమ్మలో చూపబడిన రక్షణ అనే విషయము ముఖ్యము.

**ఆదివారము మే 2వ తారీఖు**

ఆ రోజు రాత్రి మూడు వాక్యములు వానిని చుట్టియున్న అగ్నిని నేను చూచాను. ఇవి నిబంధన సంబంధమైన వాక్యములు. ఇందును గురించి సామెతల గ్రంథం 26:1,2 వివరముగా తెలియపరచుచున్నది. ప్రభువు నాకు సమస్యల నుండి రక్షణ అను విషయమును సంఘములో నేను పంచుకొనవలసియున్న విషయము నాకు తెలియును.

సామెతల గ్రంథం 26:1,2

*"ఎండాకాలమునకు మంచు గిట్టదు. కోత కాలమునకు వర్షము గిట్టదు. అటువలె బుద్ధిహీనునికి ఘనత గిట్టదు. రెక్కలు కొట్టుకొనుచు తారాడుచున్న పిచ్చుకయు దాటుచుండు వానకోవలెయు దిగకుండునట్లు హేతువు లేని శాపము తగులకపోవును గుర్రమునకు చబుకు గాడిదకు కళ్లెము"*

శాపమనగా నేమి?

ఎండాకాలము మంచు, కోతకాలము నందు వర్షము... ఇవి కోతకాలము గాని, ఎండాకాలము గాని మీరు కలిగియుండరని చెప్పుట లేదు. వాని వలన మీరు సమస్యల నెదుర్కొనగలరని అవి చెప్పుచున్నవి. పక్షి తిరుగుచూ, ఎగురుచూ, తినుచూ... ఈ ఉపద్రవములన్నింటికి ఒక కారణము కలదని దేవుడు చెప్పుచున్నాడు. అవి వచ్చుటకు కూడా ఒక కారణమున్నది.

ఈ విషయములనినంటి యందు బి– అను వ్యక్తికి, ఆమె కుమార్తెకు ఏమి జరిగినది? బి– అను వ్యక్తిని గూర్చి దేవుడు నాకు చెప్పిన విషయమును గుర్తుంచుకొనుడి.

**ఫిబ్రవరి 23**

బి– అను వ్యక్తి, ఆమె కుమార్తె దృశ్యము కాని శక్తికి బరువును చూచుటకు పోవుచున్నారని నాకు చూపబడినది. ఆ బరువు కూడా రక్షణయే.

దశమ భాగమును సక్రమముగా విమోచించుట కొరకు బరువు అదనముగా చేర్చబడినది. ఆ బరువు దృశ్యము కాని శక్తి యొక్క రక్షణను గూర్చి చెప్పుచున్నది.

మన దినసరి జీవితములో దేవుడు ఏ విధముగా మనకు రక్షణ కలుగజేయుచున్నాడో ఈ వ్యాసము తెలుపుచున్నది. ఆయనను మనము నమ్ముటకు ఇది సమయము. సాతాను యొక్క దొంగిలు ఆలోచనలు నాకు గాని, మీకు గాని తెలియవు. ఔను, దేవుడు మనకు అపవాది యొక్క ఆలోచనలపై మనకు అధికారము నిచ్చినాడు. కాని మనకు ఆయన యొక్క దినసరి కార్యక్రమములు గూర్చి తెలియకుండినట్లయితే, మనము ఏ విధముగా మనకు తెలియని వాని నుండి బయటపడగలము? మనము పునాదిపై నిర్మాణము చేసుకొనిన విశ్వాసము, మనకు రక్షణ కలుగచేయుటకు దేవుని యందున్నది. మనము సరియయిన మార్గములో నిబంధన లోనికి రావలెను. ఆయన మనలను రక్షించగోరుచున్నాడు.



# అధికము, అధికము

## హైవే రహదారిపై ఆపద సంభవించినపుడు స్త్రీ ఆత్మ సంబంధమైన కారణాన్ని కనుగొంటుంది.

ఆయన రక్షణకు సంబంధించి చక్కని గీతలను చూపమని నేను దేవుని కోరిన విషయము మీకు తెలుసును. క్లుప్తముగా చెప్పవలెనంటే, జరుగుటకు ఏమి అనుమతించబడినవి, ఏమి అనుమతించబడనివి?

ఇంటర్నెట్‌లో ఆయన హృదయమును తీసుకొని రండి అనునది ఒక తురుపు ముక్క అది ఏమి చెప్పుచున్నదంటే అధికము, అధికము. పరలోకములో నమ్మిక గలవారు కనుబడుట లేదు. ఈ తురుపు ముక్క ఒక దర్శనంలో నాకు 15 ఆగస్టు, 1999న వచ్చినది. ఆ దృశ్యమేమంటే

నేను ఒక పుస్తకము కొరకు అందుగల మొదటి కవరుపేజి కొరకు చూచుచున్నాను. "అధికము, అధికము. 48 శాతం మంది నమ్మికపొందిన వారు పరలోకములో కనిపించుట లేదు మరియు అధికము, అధికము– హైవే రహదారిపై ఆపద సంభవించినపుడు స్త్రీ ఆత్మ సంబంధమైన కారణాన్ని కనుగొంటుంది" అనే విషయాలు ప్రభువు నా దృష్టికి తెచ్చాడు.

ఇందలి రెండు విషయాలు తెలుసుకోదగినవి అంతేకాక ఈ వ్యాసంలో మిమ్ములను కూడా చేర్చుటమైనది, ఎందుకంటే ఆయన చెప్పాడు. 'అధికము, అధికము – హైవే రహదారిపై ఆపద సంభవించినపుడు స్త్రీ ఆత్మ సంబంధమైన కారణాన్ని కనుగొంటుంది' అనేవి వార్తలు తెలియచేసే విషయాలు. దేవుడు దీనిని చాలా తేలికగా సామెతల గ్రంథం 26:1,2లో తెలియచేశాడు. శాపమునందున్నపుడు ఆయన రక్షణ మామూలుగా 'ఆత్మ సంబంధమైన విషయాలు' వలన దేవుడు మనకు తెలియని విషయాలు తెలియచేస్తాడని, నేను వేరొక వ్యాసంలో తెలియపరచిన విధముగా బి– అను వ్యక్తిని మీకు సూచిస్తున్నాను.

ఈ బొమ్మ నుండి మొదలు పెట్టుటకు ముందు ప్రభువు నాకు 25 జూలై 1999న ఇచ్చిన ఒక దృశ్యాన్ని గూర్చి మీకు తెలియచేయాలనుకొంటున్నాను.

నేను, జాన్ మరియు డో వెనుక కారులో పోతున్నాను. వారి కారు కుడి, వెనుకవైపున గల రెండు టైర్లు పేలిపోయినవి. జాన్‌కు ఏమి చేయవలెనో తెలియక నాతో మాట్లాడుచున్నాడు. ప్రేలిపోయిన రెండుటైర్లు (బాధలు) ఎక్కువ ఖర్చు కాగలవని ఆయన నాతో చెప్పుచున్నాడు.


ఈ దృశ్యము నాకు చిన్నదే. దశాంశమును గురించి నేను ప్రభువును మరింత సమాచారాన్ని ఇవ్వమని అడుగుతున్నాను. మనము బాధలను అంతగా లెక్కలోనికి తీసుకొనక త్రోసిపారేస్తాము, ఎందుకంటే మనము వాటిని దశాబ్దాలుగా అనుభవిస్తున్నాము కాబట్టి, వాటిని సాధారణ విషయాలుగా.

సామెతల గ్రంథం 26:1,2

*"ఎండాకాలమునకు మంచు గిట్టదు. కోత కాలమునకు వర్షము గిట్టదు. అటువలె బుద్ధిహీనునికి ఘనత గిట్టదు. రెక్కలు కొట్టుకొనుచు తారాడుచున్న పిచ్చుకయు దాటుచుండు వానకోవలెయు దిగకుండునట్లు హేతువు లేని శాపము తగులకపోవును"*

నిజ జీవితంలో జాన్ వ్యవసాయదారుడుగా ప్రభుత్వము నుండి రావలసిన డబ్బు కొరకు ఎదురుచూచున్నాడు. నాకు తెలిసినంత వరకు ఆయన ఒక్కడు మాత్రమే ప్రభుత్వము నుండి రైతులు పొందు ప్రయోజనముల కొరకు ఎదురుచూచుచున్నాడు. దేవుడు జాన్‌ను ఉపయోగించు కున్నాడు, ఎందుకంటే ఆయన నడవడికను గురించి నాకు తెలుసునని ఆయనకు తెలుసును గనుక, దృశ్యములో విమానము ద్వారా పోవుటయే సరియయిన మార్గము (విశ్వాసము వలన దేవుని మార్గము). విశ్వాసము కనిపించుట లేదు. దూర ప్రయాణములో, సక్రమముగా దశాంశమున ఇవ్వకపోయి యుండినట్లయితే అది మిక్కిలి వ్యయమును కలుగజేయును. అపవాది నీకు వ్యతిరేకముగా ప్రాపంచిక జాగ్రత్తల ద్వారా, నీకు ఎంత డబ్బు ఉన్నప్పటికి, లేకపోయినప్పటికి, అది నిజముగా డబ్బు సంబంధమైనది కాదు, అది దొంగిలుటను గురించి సాతానునకు నీవు దేవుని రక్షణలోయుండుట ఇష్టము లేదు.

దేవుని సమయపాలన గొప్పది. ఆయన నన్ను సిద్ధపరచుచున్నాడు. ఎందును గురించి అంటే బి- అను వ్యక్తి విషయంలో ఏమి జరగనున్నదో తెలుసు కొనమని బి- అను వ్యక్తి మరల దశాంశమును ఇచ్చుట మానినది. ఏ విధముగా ఇవ్వవలెనో ఆమెకు తెలియుట లేదు, ఎందుకంటే ఆమెకు రావలసిన డబ్బు అందలేదు.




రెండు రోజుల తరువాత అనగా జూలై 27న ఆ దృశ్యము తరువాత, నాకు మరియొక దృశ్యము ఇవ్వబడినది. ఆ దృశ్యము పెద్దది మరియు అది బి- అను వ్యక్తికి సంబంధించినది. మీరు అర్ధము చేసుకొనుటకు అందలి కొంత భాగమును మీతో పంచుకొనదలచినాను.

ఆ దృశ్యములో బి- అను వ్యక్తి వ్యవసాయ క్షేత్రములోని ఇంటిలో నివసిస్తున్నది. ఈ ఇల్లు ఆ భూమిలో ఒక పల్లపు ప్రదేశములో ఉన్నది. వర్షము కురిసినపుడు ఆ యింటి ముందలి భాగము, వెనుక పెరటి భాగము అంతయూ వర్షపు నీటితో నిండి సమస్యలు కలుగజేయును. ఈ ప్రదేశము సాధారణంగా వరదలు వచ్చే ప్రదేశము కాదు. పెద్ద వర్షమునకు అసౌకర్యము కలుగజేస్తుంది. ఆ దృశ్యములో ఒక కొత్త బాట కొత్త రంగుతో వేయబడి ఆ యింటి ముందలి తలుపు వరకు వేయబడినది. ఆ ఇంటికి వేయబడిన నీటి పైపులో చిల్లు ఏర్పడినది. ఆ దృశ్యములో క్రొత్తగా వేయబడిన రహదారి మార్గము వాహనములు నిలుపుటకు ఉపయోగించు స్థలముగా ఉపయోగపడినది. అది ఇంటికి ముందరి భాగమును పూర్తిగా కప్పియుంచినది. ఈ రహదారి ఒక అడుగు మందముతో వేయబడి పెద్ద వాన కురిసినప్పటికి నీటి సమస్య లేకుండా యుండుటకు, వాన నీరు పోవుటకు ఏటవాలుగా వేయబడినది. ఆ దృశ్యాన్ని గూర్చి మీకు అంతవరకు చాలును.

ఆగస్టు 24వ తారీఖున, బి- అను వ్యక్తి కాన్సాన్ హైవే మార్గముపై ఒక ప్రమాదమునకు గురియయినట్లు నాకు సమాచారము వచ్చినది. ఒక చిన్న తుఫాను వలన ఏర్పడిన పెద్ద వాన ఎక్కడ నుండి వచ్చినదో తెలియదు.



ఆ వర్షమునకు ఆమె కారు పల్టీలు కొట్టినందున, ఆమె వెనుకనున్న వ్యక్తి ఆమెతో 'ఆమె ఖచ్చితముగా చనిపోయెను' అనినాడు.

ఈ విషయములు తెలిసిన తరువాత, నాకు కలిగిన కల గుర్తుకు వచ్చింది. అందులో, అనగా ఆమెకు కలిగిన అసలు దృశ్యములో, మొదటి సారి ఆమె సందేశమును వినలేదని, ఆమె విషయములో మరి యొకసారి జరగవసియున్నదని తెలుపబడినది.

నేను అప్పుడు అర్ధము చేసుకొనినాను. ఆ దృశ్యములో ఆమె పునాది లేని ఇంటియందు నివసించుచున్నది. ఆ పునాది ఖచ్చితముగా దశాంశమును ఇచ్చుచున్నది, ఎందుకంటే ఈ వ్యాసములన్నింటికి నేను సాక్షిని గనుక. ఆ క్రొత్త హైవే మార్గము చక్కగా గుర్తించబడి, దేవుడు ఆమెకు దశాంశమును, దాని యొక్క ప్రాధాన్యతను అందువలన ఆయన రక్షణను గూర్చి తెలుపుచున్నది.

ఆమెకు చెందిన నీటి పైపులైను ఉత్తరము నుండి వచ్చి, దాని జాయింటు వద్ద చిల్లుయున్నది. ఈ విషయము దేనిని తెలియజేస్తున్నదంటే, ఆ నీరు దేవుని సింహాసనము నుండి వచ్చుచున్నదని, అది నేరుగా ఆమె వద్దకు పైపు ద్వారా ఆయన నుండి చేరుచున్నదని.

ఆ ఇంటి పెరడు భాగము ఒక పెద్ద వాన వచ్చినట్లఇయతే సమస్యలు కలుగజేస్తుంది. ఈ విషయము దేనిని తెలియచేస్తున్నదంటే సమస్యలను గురించి ఆమెకు రహదారి మార్గముపై జరిగిన ప్రమాదమనును గురించి

సామెతల గ్రంథం 26:1,2 (బాధలు - సమస్యలు)

"ఎండాకాలమునకు మంచు గిట్టదు. కోత కాలమునకు వర్షము గిట్టదు. రెక్కలు కొట్టుకొనుచు తారాడుచున్న పిచ్చుకయు దాటుచుండు వానకోవలెయు దిగకుండునట్లు హేతువు లేని శాపము తగులకపోవును"

బి- అను వ్యక్తికి పెద్ద వానకారిని, హైవే రహదారిపై ప్రమాదము జరుగుట వలన బాధలు కలుగుట ప్రారంభమైనవి. ప్రత్యేకమైన ఈ స్థలములో వర్షము కురియుట వలన సాధారణముగా సమస్యలు వచ్చును.

ఇచ్చట నేను నిజాయితీగాయుండి, మీకు చెప్పునదేమనగా ఈ విషయములన్నిటియు జరిగిన తరువాత బి- అను వ్యక్తి గతమునందువలె దశాంశములనిచ్చుటకు మరల సిద్ధపడినది. "ఆత్మ సంబంధ విషయమైన" పెక్కుబొమ్మలను మీరు తెలుసుకొనవచ్చు. నేను మీకు తెలియపరచిన వ్యాసనములన్నిటి యందు ఇది నిజము. దశాంశములనిచ్చుట తప్ప మనకు వేరొక మార్గము లేదని నేను ఆలోచించాను. ఆగస్టు 15వ తారీఖున నేను ఈ దర్శనాన్ని కలిగినపుడు, దేవుడు తెలియపరచిన విషయములు తప్పక తెలియజేయుచున్నవి. దేవుడు ఈ విధంగా తెలియజేయుచున్నాడు. 'ఈ విషయాలు పెద్దవైన శీర్షికలతో ప్రపంచములోని క్రైస్తవులకు ఈయవలసియున్నది"

# అధికము, అధికము

## హైవే రహదారిపై ఆపద సంభవించినపుడు ఆ స్త్రీ ఆత్మ సంబంధమైన కారణాన్ని కనుగొంటుంది.

మనము తెలుసుకోవలసిన విషయమేమిటంటే దేవుడు ప్రజలకు రక్షణ కలుగజేయు సామర్థ్యము కలవాడు. యుద్ధములో దేవుడు ఇశ్రాయేలీయుల విషయములో దీనిని చేసెను. మనము చేతులతో పోరాడు విషయమును గురించి మాట్లాడుకొనుచున్నాము. ఇతర దేశముల వారు ఇశ్రాయేలును గురించి భయపడుటకు ఇదియొక కారణము. దేవుడు ఇశ్రాయేలీయులు ఎడారిలో పాదరక్షలు ధరించుటను వారించెను. ఇశ్రాయేలు ఆ సమయములో దేవునికి విధేయతగా యుండుట వలన ఈ క్రియలన్నియు జరిగెను. దేవుడు తప్పనిసరిగా మనలను రక్షించును. అందుకే ఆయన దేవుడు.

## దేవుడు నన్ను అడిగాడు "గడచిన సంవత్సరము కన్నా నీవు ఆరోగ్యముగా ఉన్నావా? అని

బదులుగా నేను లేదు అన్నాను. ఆ సమయములో నా ఎడమ చెవి బిరడాతో మూసియుంచినట్లు, అందులకు నేను ఫరో మందు తీసుకొనినట్లు భ్రాంతిలో యున్నాను. ఈ సంఘములోని ఒక స్త్రీ అది ఆత్మ సంబంధమైన స్థితి అని చెప్పినది. ఆమె ఏమి చెప్పినదో అందును గురించి నాకు ఎటువంటి సమస్య లేదు, ఎందుకంటే దేవుడు ఎన్నోసార్లు భౌతిక రుగ్మతలకు మరియు ఆత్మ సంబంధమైన విషయములు ఎటువంటి సంబంధము లేదని. నేను 'లేదు' అని సమాధానము చెప్పుటకు కారణము ప్రభువు నా ఆరోగ్యమును గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడు. ఏదో జరుగుచున్నదని నాకు అనిపించింది. అయితే ఆయన చెప్పిన విధముగా నేను చేయటలేదు, ఎందుకంటే నా తల ఎడమ వైపున బిరడాతో మూసివేయబడినది. నా ఆరోగ్యము విషయమున ఏమి జరుగుచున్నదో ప్రజలకు చెప్పుట నేను తెలివితక్కువగా భావించినప్పటికి, నేను నా ఎడమ చెవి నుండి నాకు ఏమియు వినబడుట లేదు.

తరువాత మూడురోజులు నాయంతట నేను ప్రభువు ముందు పశ్చాత్తాపము చెందాను, ఎందుకంటే ఒక సంవత్సరం క్రితం నా ఆరోగ్యము ఎలా వున్నదో గుర్తుకు తెచ్చుకొన్నాను. ఇంతకుముందు దేవుడు ఏమైతే చూపుచున్నాడో, చివరిగా ఆయన ఈ ప్రశ్న వేశాడు. ఆయన నన్ను లేఖనములోనికి దశాంశమునకు సంబంధించి తీసుకుపోయినాడు. దశాంశమును సక్రమముగా ఇచ్చుటను గూర్చి ఆయన నాకు బోధించుట మొదలుపెట్టినాడు. దేవునికి విధేయులముగా యుండుట వలన వచ్చు రక్షణల విషయమై మనము ఇది వరలో మాట్లాడుకొని యున్నాము. ఆయన పట్ల నీతిమంతముగా యుండుట వలన కలుగు మరియొక ప్రయోజనమును నేను గుర్తుకు తెచ్చుకొన్నాను. నీ ఆరోగ్యము వేగముగా తగ్గును.. ఆ ప్రయోజనమే ఆయన నాకు చెప్పునది.

యెషయా గ్రంథం 58:6-8

"దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు
కాడిమాను మోకులు తీయుటయు



బాధింపబడినవారిని విడిపించుటయు
ప్రతి కాడిని విరగగొట్టుటయు
నీ ఆహారము ఆకలిగొనువారికి పెట్టుటయు నీ రక్తసంబంధికి ముఖము
తప్పింకుండుటయు
దిక్కుమాలిన బీదలను నేయింట చేర్చుకొనుటయు
వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రము లిచ్చుటయు
ఇదియేగదా నాకిష్టమైన ఉపవాసము
ఆలాగున నీవు చేసిన యెడలనే వెలుగు వేగువ చుక్క వలె ఉదయించును
స్వస్థత నీకు శీఘ్రముగా లభించును
నీ నీతి నీముందర నడచును
యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలి కాయును".

ఈ దిగువ వానిని పరిశీలించవలసినదిగా నేను మిమ్మలను కోరుచున్నాను. గత సంవత్సరం నా ఆరోగ్యము విషయములో కోరుచున్నాను. గత సంవత్సరం నా ఆరోగ్యము విషయములో ఏమి జరిగినదో వాస్తవ విషయములు అన్నియు నాకు తెలియునప్పటికి నేనుకొన్ని ఆలోచనలకు సాక్షిగా యున్నాను. యేసు ఎన్నడును జబ్బుపడడని నాకు తెలుసు, ఎందుకంటే ఆయన దేవుడు. దేవుడు స్థాపించిన నిబంధనల యందు ఆయన భూమిపై నడచి లేక పూర్తిచేసినందున ద్వితీయోపదేశకాండము 28వ అధ్యాయములో దేవుడు కొన్ని సూచనలను చూపాడు.

ద్వితీయోపదేశకాండము 28:22

"యెహోవా క్షయ రోగము చేతను, జ్వరము చేతను, మంట చేతను, మహా తాపము చేతను, ఖడ్గము చేతను, కంటి కాటుక చేతను, బూజు చేతను నిన్ను కొట్టును"

ద్వితీయోపదేశకాండము 28:28

"వెర్రితనము చేతను, గ్రుడ్డితనము చేతను, హృదయ విస్మయము చేతను యెహోవా నిన్ను బాధించును"

వ్యభిచారిణితో దేవుడు లేఖనములో ఈ విధముగా చెప్పుచున్నాడు. 'మనము కలసి కారణమును వెదుకుదుము'. కాబట్టి మనము కారణమును వెదకాలి. మనము శాపములో యుండి యున్నట్లయితే అది ఆరోగ్యమును గూర్చిన ఇట్టి సూచనలనిచ్చును.

యేసు ఎన్నడును జబ్బుపడలేదు. ఆయన వడ్రంగిగా యున్నప్పుడు ఆయన తన వ్రేలు దెబ్బతినినదా? లేక ఆయన చేయి నక్కు పడినదా? ఆలాగునే ఆయన కాలి చీలమండ మడత పడినదా? నాకు తెలియదు. సిలువ వేయబడు సమయములో ఆయన చర్మము ఒలవబడినదా? లేక శరీరముపై గాయము లేర్పడినవా? దేవుడు యేసుక్రీస్తు ద్వారా వాగ్దాన నిబంధనలను యేర్పరచినాడని బైబిలు చెప్పుచున్నది? రక్షణ పొందిన ప్రజలు నరకము నందలి పై భాగమునకు ఎంతమాత్రమును పోరు. దేవునితో పరలోక జీవితమును వారు పొందినారు. అయితే అది పాత నిబంధనలలో వ్రాయబడియుండలేదు.

అయితే పాతనిబంధన గ్రంధము, క్రొత్త నిబంధన గ్రంధము కన్న ఈ భూమిపైన మంచి జీవితాన్నిచ్చింది. యేసు నామమున రోగములను గద్దించుటను నేను చూచాను, కొన్ని సమయములలో

అవి పనిచేసినవి, కొన్ని సమయములలో పనిచేయలేదు. ఇందుకు వివరణ విశ్వాసము లేకపోవుటయే.

చివరకు యదార్థంగా నేను తెలుసుకొన్నదేమంటే, పాత నిబంధనలకు మరికొన్ని వాగ్దానాలను చేర్చినట్లయితే మరి ఇంకనూ బాగుంటుందని.

ఒక సంవత్సరము క్రిందట నా చేతి క్రింద కర్ర లేకుండా కొంతమేర కూడా నడవలేకపోయేవాడిని. నాకు ప్రోస్టేట్ గ్రంధి వలన సమస్యలు కూడా ఉన్నవి. నేను నా మొదటి భార్యను వివాహమాడినపుడు, ఆమె ఔషధి మొక్కలు దేవునిచే ఈయబడిన మందులని బైబిలు చెప్పుచున్నదని, అందువలన నేను నా ప్రోస్టేట్ గ్రంధి వలన వచ్చు సమస్యలకు వానిని ఔషధముగా వాడుచున్నాను. మా వివాహమైన తరువాత నాకు విటమినులతో కూడిన ఆహారమును ఇచ్చుట ప్రారంభించినది. నమ్మికలేని క్రైస్తవులు ఎందరో రోగములతో చనిపోయినారని నేను తెలుసుకున్నాను. నా తల్లిగారు కూడా వారిలో ఒకరు. ఆమె విశ్వాసము కలది. కానీ క్యాన్సరు వ్యాధి వలన చనిపోయినది.

మనుష్యుల ముందు నిజాయితీగా యుండవలెనని దేవుడు నాతో చెప్పాడు. అందువలన నేను నా ఆహారపు అలవాట్లు కూడా మార్చుకున్నాను. ప్రాపంచిక జ్ఞానానుసరించి ప్రోటీనులు కలిగిన ఆహారాన్ని తీసుకొనవలెనని నేను దృష్టి పెట్టినాను. తరువాతి కాలములో బైబిలు ఇందును గురించి హెచ్చరించినది. (తరువాతి కాలములో వారు మాంసాహారములను విడవవలెనని తిమోతి పత్రిక 4:1-3లో తెలియపరచినారు) ఇది మనకు ఒక హెచ్చరిక వంటిది.

పాత నిబంధనల కాలములో యాజకులు క్రొవ్విన మాంసమును తినినారు. వారు వాగ్దానము చేయబడిన భూమికి ప్రయాణమైనపుడు ఒత్తిడిలో ఉన్నప్పుడు మాత్రమే నీటిని, మాంసమును కొనమని చెప్పినాడు. ప్రాపంచిక జ్ఞానాన్ని అనుసరించి ప్రోటీనులతో కూడిన ఆహారమే మన శరీరములకు క్రొత్త శక్తిని ఇచ్చును. మీ శరీరము శక్తిమంతము కాకపోయి యుండినట్లయితే మీరు జీవకణముల లేమితో బాధపడుదురు.

నేను సక్రమముగా దశాంశములను దీర్ఘకాలము ఇచ్చుచుండి, నా ఆరోగ్యము కుదుటపడుట ప్రారంభించునా? దానిని నేను నిరూపించలేను. వైద్యుని యొక్క నివేదికకు అర్థము లేదు. నా తల్లిగారి విషయములో వైద్యుడు ఖచ్చితమైన నివేదికను ఇచ్చి, ఆమె శరీరములో ఎటువంటి క్యాన్సరు లక్షణములు లేవని తేల్చిచెప్పినాడు. కాని, కొద్ది వారాలలో అదే వైద్యుడు ఆమెతో సహాయము చేయలేని విధముగా ఆమె శరీరము క్యాన్సరుతో నిండియున్నట్ల చెప్పినాడు. నివేదికలు సాక్ష్యమునకు నిలబడవు.

నేను చెప్పిన మాదిరిగా నేను దేనిని నిరూపించలేను. కానీ నేను ఇప్పుడు చెప్పగలను, కొంత మేర పరుగెత్తగలను, ప్రస్తుతము ప్రోస్టేటు సమస్యలు కూడా లేవు. గత సంవత్సరము వలె ఈ విషయము నేను నిజాయితీగా చెప్పగలను. ప్రోస్టేటు సమస్యల కొరకు ఔషధ మొక్కలను వాడుట లేదు. దేవుడు ఏమి చేయగలడు? ఆయన నన్ను నీ ఆరోగ్యము వేగవంతముగా నయమగును అను చోటికి తీసుకుపోయి అది ఆయన నాకు బోధించిన దశాంశము వలె పండువంటిదని. అది ఆయనను దొంగిలించు పండు కాదు. దేవుడు చెప్పిన వ్యభిచారము అనునది మరణమునకు మార్గము అనుటలో ఆశ్చర్యము ఏమియు లేదు.

హైవే మార్గములో వ్యాసమును గూర్చి ప్రార్థిస్తూ కారు నడుపుచుండగా నేను నా ఆహారపు అలవాట్లలో మార్పును గూర్చి చెప్పవలసియున్నది. కొద్ది దూరము పోయిన పిదప నాకొక దర్శనము



కలిగినది. ఒక మనిషి పాముచే కరవడినాడు. అతడు కొద్దిగా విదిలించినాడు. అతడు గద్దించ లేదు. ప్రార్థించ లేదు, నాక తెలుసు అతడు పౌలువలె ఉన్నాడు. అతడు దేవునితో నడుచుటను, నీతిమంతముగా పనిచేయుటను మీరు చూడగలరు. కాబట్టి విషముల నుండి ఆరోగ్య రక్షణ పొందినాడు. దేవుడు మనకు చెప్పునదేమంటే, మనము నిబంధనలో నడచినట్లయితే అది దేవుని సామ్రాజ్యమునకు చెందిన మాటలో నడచినట్లు కాగలదు. ఈ భూమిపైన ఏర్పడిన ప్రతి ప్రభుత్వము, ఆ దేశ పౌరుల రక్షణ కొరకు ఏర్పరచబడినది. కానీ ఈ విషయము తెలుసుకోండి, భూమిపై ఏర్పడిన ఏ ప్రభుత్వము, పౌరులు ఎవరైనా దొంగతనమునకు పాల్పడి చట్ట వ్యతిరేకముగా ప్రవర్తించినచో అట్టి ప్రజలను రక్షించదు. అపోస్తలుడైన పౌలు అన్నాడు, క్రైస్తవులమైన మనము ఈ చట్టములను స్థాపించినాము. అనగా మనము దేవుని మాటను ఈ భూమిపై స్థాపించినాము. ఆత్మ సంబంధమైన వాటితో మనలను రక్షించవలెనని దేవుడు కోరుకొనుచున్నాడు.

ఈ విషయములన్నియు మనము పాములు నివసించు గుడారము లోనికి నడవమని చెప్పుచున్నావా? కాదు. అపవాది యేసుక్రీస్తును పర్వతము క్రిందికి వెళ్లగొట్టమని కోరినట్లు. దేవుడు చాలా తేలికగా చెప్పుచున్నాడు, మీరు నిబంధనలకు బద్ధులై ఆయనతో నడచినయెడల, మీరు రక్షించబడుదురు. ఆయనను మనము దొంగిలించినంత కాలము ఆయన నిబంధనలలో యుండలేము.

దేవుడు నన్ను అడిగాడు “గత సంవత్సరము కన్నా నీవు ఆరోగ్యముగా ఉన్నావా”? నేను ఆరోగ్యముగా ఉన్నాను. దానిని కాదనటకు వీలులేదు.

ఈ వ్యాసము ముగించుటకు ముందు ఒక స్త్రీ కొద్ది సంవత్సరముల క్రిందట పొందిన దర్శనమును గూర్చి మీతో పంచుకొనదలచినాను. ఆ దర్శనములో క్రైస్తవులును ప్రాపంచిక ప్రజలు వైద్యశాలకు తీసుకుపోతారు. ఎందుకంటే వారు ఎందుకు జబ్బు పడినారో తెలుసుకొనుటకు, వధువు వ్యభిచారము నుండి వేరుచేయబడినట్లయితే అది యెంత మహిమగల మార్గము. ప్రపంచము ప్రభువు యొక్క మహిమను చూచుట ఎంతటి మహిమకరము.

యెషయా గ్రంథం 58:8

*“సంబంధికి ముఖము తప్పింపకుండుటయు*
*దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు*
*వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రము లిచ్చుటయు*
*ఇదియేగదా నాకిష్టమైన ఉపవాసము*
*ఆలాగున నీవు చేసిన యెడల నీ వెలుగు వేగువ చుక్కవలె ఉదయించును*
*స్వస్థత నీకు శీఘ్రముగా లభించును*
*నీ నీతి నీముందర నడచును*
*యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలి కాయును”.*

## మలాకీ 3 మన కాలానికి సంబంధించి భవిష్యత్తును తెలుపుతుంది.

మలాకీ గ్రంథము నుండి ప్రభువు నాకు ఏమి చెప్పెనో నన్ను మీతో పంచుకొననివ్వండి. ఎందుకంటే

ప్రపంచంలో మన పరిస్థితులకు అది వర్తిస్తుంది. ఆయనకు నీతిమంతమైన కానుకను ఇచ్చిన ప్రజలు దేవుని రక్షణ కలిగియున్న విషయము మీరు చూచియున్నారు. ఎవరైతే ఆయనకు నిజముగా సేవ చేయుచున్నారో ఆయన వారిని రక్షించుటను గూడా మీరు చూచియున్నారు.

ఈ రోజులకు వర్తించు విధముగా మలాకీ గ్రంథములో ఒక మాట చెప్పబడినది. మనలో ఎవరు నమ్మినప్పటికి, నమ్మనప్పటికి మనము దానిలో నివసించుచున్నాము.

### మలాకీ – 3వ అధ్యాయము

1.“ఇదిగో నీకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచున్నాను. మీరు వెదకుచున్న ప్రభువు, అనగా మీరు కోరు నిబంధన దూత, తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును, ఇదిగో ఆయన వచ్చుచున్నాడని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు అయితే ఆయన వచ్చు దినమును ఎవరు సహింపగలరు”.

ఆ దూత బాప్తిస్మమిచ్చు యోహాను. ప్రభువు యేసుక్రీస్తు. ఆయన తన శరీరమైన ఆలయమునకు వచ్చి క్రొత్తది చిట్ట చివరిది అయిన నిబంధనను గూర్చి చెప్పినాడు.

2.ఆయన అగుపడగా ఎవరు ఓర్వగలరు? ఆయన కంసాలి అగ్నివంటివాడు, చాకలివాని సబ్బువంటివాడు, వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చుని యుండును”.

ప్రభువు ఇప్పుడు శుద్ధిపరచబడినవానిగా కూర్చునియుండెను. మనము లేవీయుల కుమారులమై యున్నాము. లేవీయులు యాజకులు, మనము క్రీస్తు శరీరము నందు భాగమైనందున యాజకులు అని పిలువబడుదుము.

3.“అప్పుడు మునుపటి దినములలో ఉండినట్లును, పూర్వపు సంవత్సరములలో ఉండినట్లును, యూదావారు యెరుషలేము నివాసులును చేయు నైవేద్యములు యెహోవాకు ఇంపుగా ఉండును”.

మీరు చూశారా? సంఘము మాత్రమే నిజముగా సహాయము చేయునది. ఏ విధంగా సంఘము, దేవుని దొంగిలించుటను మానమని కోరుచున్నది. అప్పుడు దేవుడు ఈ జాతిని మార్చును. చెప్పువారలలో మీరును అందురు. “నేను నా దశాంశములను చెల్లించుచున్నాను” అని. మీరు ఇచ్చిన దశమ భాగము భవనమునకు, ఇష్టము పెంచు లేక శీతలము గలిగించు యంత్రములు కొనుగోలు వెచ్చించినట్లయితే దేవుడు దానిని దశాంశముగా స్వీకరించజాలడు. నీతిమంతము కాని కానుకను ఆయన ఎన్నడూ ఆమోదించడు. అందుకనే, ఆయన నాకు దశాంశమును గూర్చి బోధించునపుడు ఆయన అన్నాడు “నీవు నాకు ఇవ్వగలిగిన మార్గము ఏమనగా, వారికిచ్చుట”. లేఖనములో తెలియపరచబడిన ప్రజలను గురించి ఆయన మాటలాడుచున్నాడు.

*10.“నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసుకొని రండి. దీనిచేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములక అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు”.*

ఈ లేఖనములో మనము సంఘము వలె యున్నాము. దేవుడు చెప్పుచున్నాడు. “నా కొరకు ప్రయత్నించుడి, సక్రమముగా చేయుడి అప్పుడు నేను పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించనా? దీనిని చేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించనా?



11.“మీ పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను. అవి మీ భూమి పంటను నాశనము చేయవు, మీ ద్రాక్ష చెట్లు ఆకాశ ఫలములను రాల్చక యుండునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు”.

12.“అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు”.

13.“యెహోవా సెలవిచ్చునదేమనగా –నన్ను గూర్చి మీరు బహు గర్వపు మాటలు పలికి –నిన్ను గూర్చి యేమి చెప్పితిమని మీరు అడుగుదురు”.

మనము ఈ లేఖనము వద్దనే యున్నాము. క్రైస్తవులు చెప్పుకొనుచుండగా నేను విన్నాను. “నేను దశమ భాగమునిచ్చుటకు ప్రయత్నించాను, కానీ అది పనిచేయలేదు”. ఎందరో వదిలి వెళ్లినారు. కొందరు ఇచ్చుచున్నారు ఎందుకంటే అది సరియయినదని వారు నమ్ముచున్నారు.

15.“గర్విష్టులు ధన్యులగుదురనియు యెహోవాను శోధించు దుర్మార్గులు వర్ధిల్లుదురనియు, వారు సంరక్షణ పొందుదురనియు మీరు చెప్పుకొనుచున్నారు”.

ఇదే క్రైస్తవులు దేవునికి సేవ చేయుట వ్యర్థమని చెప్పినారు. “వారు నాకన్ననూ సుఖముగా యున్నారు” అని దేవుని ఎవరు శోధించుచున్నారు? ఎవరైతే ఆయనను సేవించుట వ్యర్థమని చెప్పుచున్నారో వారు. కానీ చూడండి

16.“అప్పుడు యెహోవా యందు భయభక్తులు గలవారు ఒకరితో ఒకరు మాటలాడు కొనుచుండగా యెహోవా చెవియొగ్గి ఆలకించెను. మరియు యెహోవా యందు భయభక్తులు కలిగి ఆయన నామమును స్మరించుచుండు వారికి జ్ఞాపకార్థముగా ఒక గ్రంథము ఆయన సముఖము నందు వ్రాయబడెను”

ప్రభువును గురించి భయపడినవారు వెళ్లుచున్నారు, ప్రభువు అది చూచి మరచిపోయిన ఒకదానిని తెచ్చుటకు కదిలెను. వేరు మాటలలో, మరచిపోయిన కొన్ని విషయములను తిరిగి చెప్పుబోవుచున్నాడు. గడచిన రోజులలో దేవుడు దీనిని తేలికగా నెరవేర్చినాడు.

17. “నేను నియమింపబోవు దినము రాగా వారు నావారై నా స్వకీయ సంపాద్యమై యుందురు, తండ్రి తన్ను సేవించు కుమారుని కనికరించునట్లు నేను వారిని కనికరింతునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు”.

ప్రకటన గ్రంథం 21:9–27 నందు దేవుడు గొర్రెపిల్ల వధువును గూర్చి మాటలాడతాడు, గొర్రెపిల్ల వధువు ఏదనగా మచ్చలేని సంఘము. ఇక్కడ దేవుడు వధువు ఒక నగరముగా, నగరమును ‘ఆమె’ అనియు చూపుచున్నాడు. నవంబరు 1999 సంవత్సరములో ఒక దర్శనములో దేవుడు ఇప్పుడు ఆభరణములను చేయుచున్నాడు.

### ప్రకటన గ్రంథం 21:10

“ఆత్మ వశుడైనయున్న నన్ను యెత్తయిన గొప్ప పర్వతము మీదికి కొనిపోయి యెరుషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట నాకు చూపెను”.

మిక్కిలి విలువైన రాళ్లను గురించి ఇదే అధ్యాయం 19 మరియు 20 వచనములలో వివరముగా వ్రాయబడియున్నది. ప్రభువు తన ఆభరణములను సిద్ధపరచుకొను రోజు, దేవుడు మచ్చలేని వధువును

తీసుకువచ్చిన రోజు, పవిత్రమైన యెరుషలేము నగరం. అది ఇప్పుడు

తిరిగి మలాకీ లేఖనములకు : 17

'నేను నియమింపబోవు దినము రాగా వారు నా వారై నా స్వదేశీయ సంపాద్యమై యుందురు, తండ్రి తన్ను సేవించు కుమారుని కనికరించునట్లు నేను వారిని కనికరింతునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు".

17. వాక్యాన్ని నేను మరల ప్రస్తావించాను. ఎందుకంటే అది ప్రభువు కనికరించువారిని గురించి తెలియపరచుచున్నది. "తనను సేవించువారు ఎవరైతో ఉన్నారో వారు". వేరు మాటలో చెప్పవలెనంటే నిజముగా ఆయనను సేవించనివారిని ప్రభువు కనికరించవద్దని అర్థము. ఇది యంతయు నీతిమంతమైన కానుకను గురించి మీరు ఆయనను దొంగిలించుచున్నట్లయితే, మీరు నిజముగా ఆయనను సేవించుచున్నవారు కారు.

18. అప్పుడు నీతిగలవారెవరో, దుర్మార్గులెవరో, దేవుని సేవించువారెవరో, ఆయనను సేవించనివారెవరో మీరు కనుగొందురు.

ఈ 18వ వాక్యము నీతిమంతులకు మరియు దుర్మార్గులకు మధ్యగల తేడాను చూపుతుంది. మనము ఇచ్చట రక్షణను గూర్చి మాట్లాడుట లేదు. ఒక దుర్మార్గమైన ఒక పనిని చేసినట్లయితే అతడు దుర్మార్గుడు అనబడతాడు, అతడు రక్షింపబడినప్పటికి, రక్షింపబడిన ఒక వ్యక్తి కూడా దుర్మార్గమైన పనిని చేయును.

బైబిల్ పుస్తకమునందంతయు దేవుడు నీతిమంతము కాని కానుకలను అవి ఎట్టివైనా, తిరస్కరించెను.

మలాకీ 3:3

"వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చుని యుండును. లేవీయులు నీతిని అనుసరించి యెహోవాకు నైవేద్యములు చేయునట్లు వెండి బంగారములను నిర్మలము చేయు రీతిని ఆయన వారిని నిర్మలము చేయును. అప్పుడు మునుపటి దినములలో ఉండినట్లు, పూర్వపు సంవత్సరములలో యుండినట్లును, యూదావారును, యెరుషలేము నివాసులను చేయు నైవేద్యములు యెహోవాకు ఇంపుగా ఉండును"

పరిశుద్ధము చేయుటెందులకు, నిర్మలము చేయుటెందులకు?

...యాజకులమైన మనము ప్రభువునకు కానుకను నీతిమంతముగా సమర్పించవలెను.

మీరు ప్రభువు సొమ్మును నీతిమంతముగా ఖర్చుచేయు ఒక సంఘమునకు వెళ్లినపుడు అది మీకు కష్టమనిపించదు. అందుకే "పరిశుద్ధము" ఉపయోగించినది.



## ప్రకృతిలో పాపరహితమైన వెండితో తయారుచేసిన ఒక మనిషిని నేను చూశాను

**(రోమీయులకు వ్రాసిన పత్రిక 8:4 , యెహెజ్కేలు 33:12-16)**



నేను ఒక వేదికకు ఎదురుగా కూర్చునియున్నాను. ఆ ఉన్నత వేదికపై ఒక మనిషి నిలబడియున్నాడు. దశాంశములను ఇవ్వకుండుట ద్వారా ప్రజలు దేవుని దొంగిలించుట లేదని, కాబట్టి అది దేవుని హృదయమునకు సరిగా చేసినట్లు కాగలదని అతడు చెప్పుచున్నాడు. తరువాత అతడు నేను కూర్చుండియుండిన బల్లవద్దకు వచ్చినాడు. తరువాత నా దృష్టి వేదికపై యున్న ఇద్దరు పెద్దల మీదకు వెళ్లింది. ఒకరు తెల్లవారు, మరియొకరు నల్లవారు. సభలోనివారు వారిని "ఇప్పుడు మనము ఏమి చేయుదుము" అని అడిగారు. మాకు తెలియదు అని వారు రెండు, మూడు మార్లు సమాధానమిచ్చారు. తరువాత ఇరువురు వేదిక దిగిపోయినారు. తరువాత వేరొక పెద్ద వ్యక్తి తెలుపు రంగు దుస్తులు ధరించి వేదికపైకి వచ్చాడు. అతడు ఈ విధంగా అన్నాడు "ఏమి చేయవలెనో నాకు తెలుసు, మనము ఒక ప్రదర్శన చేయుదుము". స్వస్థపరచుటను మరియు చట్టమును కలిపియుంచుటను గూర్చి మీరు వినలేదా? కొందరు ప్రజలు విచిత్రమైన వేషధారణములతో వేదికపైకి వెళ్లారు. వారు స్వస్థతను మరియు చట్టాన్ని కలిపియుంచు విషయమై ఏదో ప్రదర్శన చేయబోవుచున్నారని నేను తెలుసుకొన్నాను. ఆ దృశ్యము నుండి నేను బయటకు వెళ్లనున్న సమయములో, పరిశుద్ధాత్మ నాకు ఒక లేఖనాన్ని గుర్తుచేసింది (మత్తయి సువార్త 9:5). అందులో యేసుక్రీస్తు ఏమని చెప్పినాడంటే "చెప్పుటకు తేలికగా యున్ననూ, మీ పాపములు క్షమింపబడినప్పటికి, మీరు చెప్పవలసినదేమనగా మేల్కొనండి, నడవండి? కొత్త నిబంధనలలో ఆయన ఆయన చట్ట నిబంధనలను గురించి వ్రాసియుండినాడని నేను ఆలోచించాను.

ఆ దృశ్యము నుండి మరియు గడిచిన అనుభవముల నుండి, పరిశుద్ధాత్మ అనుక్రమణ పట్టికను భౌతికముగా ఉపయోగించి ఒక బొమ్మను చిత్రించి నేను తెలుసుకున్నాను. ఏ విధముగా, ఏమి జరుగనున్నదో నాకు ఒక ఆలోచన లేదు.

జెకర్యా 13:9

"ఆ మూడవ భాగమును నేను అగ్నిలో నుండి వెండిని తీసి శుద్ధపరచినట్లు శుద్ధపరతును. బంగారమును శోధించినట్లు వారిని శోధింతును, వారు నా నామమును బట్టి మొరపెట్టగా నేను వారి మొరను ఆలకింతును. వీరు నా జనులని నేను చెప్పుదును. యెహోవా మా దేవుడని వారు చెప్పుదురు".

ఈ బొమ్మ పరిశుద్ధాత్మచే ఈయబడినదై, ఒక విశ్వాసి దేవుని అగ్నిలోనికి పోవుచుండుటను తెలుపుతుంది. ఈ బొమ్మ చట్టము యొక్క వేరొక ఆలోచనను గూర్చి తెలుపుతుంది. నేను మీకు చెప్పువానిని గురించి అనుభవము పొందియున్నందున, కొంత సమయమును చట్టము, న్యాయము, మాదిరిలు కొరకు చూచుచున్న ప్రవక్తలను గురించి వెచ్చించినాను. చట్టముపై దృష్టి పెట్టుట వలన వారు ప్రభువు యొక్క మార్గములను తెలుసుకొనినారు.

ద్వితీయోపదేశకాండము 17:18,19

'మరియు అతడు రాజ్య సింహాసనమందు ఆసీనుడైన తరువాత లేవీయులైన యాజకుల స్వాధీనములోనున్న గ్రంథమును చూచి ఆ ధర్మశాస్త్రమునకు ఒక ప్రతిని తనకొరకు వ్రాసి కొనవలెను. అది అతని యొద్ద ఉండవలెను. తన రాజ్యమందు తానును తన కుమారులను ఇశ్రాయేలు మధ్యను దీర్ఘాయుష్మంతులగుటకై"

వెండిచే శుద్ధిచేయబడిన ఈ వ్యాసములో తెలియపరచిన వ్యక్తికి ప్రభువు పట్ల ఎటువంటి భయము

లేదు. కానీ అది మారినది.

దేనిని అనుసరించాలి, కొన్ని సంఘటనలను పొందుపరచిన ఒక నివేదిక మరియు “ఆత్మ సంబంధ విషయములు, నా వ్యక్తిగత మరియు మా సంఘ అనుక్రమణ పట్టిక. దశాంశములను సక్రమముగా ఇచ్చుటవలన పొందు రక్షణలను గురించి దేవుడు చెప్పుచున్నాడు.

అనుక్రమణ పట్టికకు వెళ్లుటకు ముందు, మనకు ప్రభువు ఏమి చూపినాడంటే అగ్నిపై ఒక కొయ్యతో చేసిన వంతెన దానిపై యున్నట్లు, ఆ వంతెన వెడల్పుగా యుండి, బలముగా యుండినది. కొయ్య అనగా సంఘము. వంపుగా ఉంచినది నిబంధన. ఈ బొమ్మ మీకు ఏమి తెలియచేస్తున్నదంటే సంఘ పరముగా నిబంధనలను అనుసరించినట్లయితే మీరు అగ్నిలో గుండా పోనవసరము లేదని, ఇప్పుడు నేను తెలుసుకొనినదేమంటే ఇది విధేయత వలన (దేవుడు చేయమని చెప్పిన క్రియలు) మరియు యేసుక్రీస్తు శరీరము పైన గల మూడు పెద్ద మచ్చలను గూర్చి ఆయన మనకు చెప్పినాడు. పరిశుద్ధాత్మ ఈ కొయ్య వంతెనను ‘ఒక వ్యక్తి’గా చూపినది. ఈ వ్యక్తి లోతులేని నీటిలో వేరొక వ్యక్తి సహాయముతో దాటి అగ్ని మధ్యలో నుండి బయటకు వచ్చుచున్నట్లు చూపినది.

ఈ వ్యక్తి దశాంశముల నిచ్చుట ఆపివేసి, “ఆత్మ సంబంధ విషయములను” పాటించు చున్నాడు. దేవుడు బి– అను వ్యక్తికి స్వయముగా దశాంశములను ఇవ్వమని చెప్పినాడు. ఆ విషయము ఈ వ్యాసములో మీరు చదివియున్నారు. దేవుడు చాలా తేలికగా ప్రదర్శించి చూపుతున్నాడు. సామెతల గ్రంథం 26:1,2. బాధల నుండి ఆయన రక్షణ అధికము, అధికము హైవే రహదారిపై ఆపద సంభవించినపుడు స్త్రీ ఆత్మ సంబంధమైన కారణాన్ని కనుగొంటుంది. 1999 సంవత్సరం చివరలోను, 2000వ సంవత్సరం మొదటిలో దేవుడు మరల ఆ స్త్రీని గూర్చి శోధించినాడు. ఆమె పశ్చాత్తాపపడి పాత బాకీని చెల్లించినది. 15–02–2000 ఆమె తన పాతబాకీని చెల్లించిన పిదప, దేవుడు మరుసటి ప్రార్థనా సమావేశములో, కొందరు ప్రజలు ఆమె వెనుక తట్టున యుండి ఎన్నో విషయముల కొరకు ప్రార్థించినారు. ప్రభువు నాతో ఏమి చెప్పినాడంటే “శ్రద్ధ వహించుము”. నేను ఒక అడుగు వెనుకకు వేసి జరుగుచున్నదంతయు చూచుచూ, ప్రభువు ఏమి కోరుకొనుచున్నాడో, ఏమి చేయుచున్నాడో చూచుచున్నాను. బి– అను వ్యక్తి రక్షణ అను బొమ్మలోనికి ప్రవేశించుటను అతడు స్పష్టము చేయుచున్నాడు.

నేను ఒక విశ్రాంతి తీసుకొను గదికి తీసుకొని పోబడినాను. అది ఒక ఆడిటోరియం వలె చాలా పెద్దది. ఉత్తర–తూర్పు గోడలకు ద్వారములున్నవి. దీర్ఘచతురస్రాకారము గలవి, చదరముగా నుండి తలుపులు 15 నుండి 16 అడుగుల ఎత్తున ఉన్నవి. తలుపులన్నియు మూసివేయబడియున్నవి. వాటిని తెరచుటకు ఒకటే మార్గము. లోపల నుండి భౌతికంగా, అదృశ్యంలో సంఘములో పనిచేయు వారలకు అటువంటి గది ఉందన్న విషయము తెలియదని నాకు చూపబడినది.

బి– అను వ్యక్తిని గూర్చి ప్రార్థించుట అయిన పిమ్మట నేను వివరించి చెప్పుచున్నాను. ఏమనగా, ఇవియన్నియు దేవుడు చేసినాడని, అవి ప్రతివారికి స్పష్టముగా తెలియుట కొరకు, ఆమె రక్షణ అను ఆ ప్రదేశమున ప్రవేశించినదని అక్కడ ఉండుటకు ఏమియు చెల్లించనవసరము లేదని, శత్రువు ప్రవేశించవలెనన్న అతడి కొరకు తలుపు తీయవలసియున్నదని నేను బి– అను వ్యక్తికి వివరించి చెప్పినాను, ఏమనగా ఆమె ఆ గదిలో యుండవలెనన్న తన యొక్క మనస్సును ఉపయోగించవలెనని, రక్షణ చట్టపరమైనదని దేవుని పట్ల అవిధేయతల వలన ఆమె అపవాదికి



తలుపు తీయవలసియున్నదని దీనిని చేయుటకు, ఆమె తన పాత బాకీని తీర్చుటకు దేవుడు వేచియుండవలెనని కూడా ఆమెకు వివరించాను.

దీని తరువాత దేవుడు ఆమెను బహుగా ఆశీర్వదించెను. తరువాత కొద్ది కాలమునకు ఆమె దశాంశములిచ్చుట మానివేసినది, కారణము దేవుడు అది సక్రమమని చెప్పినాడని చెప్పినది. నా భార్య, నేను ఈ విషయము తెలిసి విచారించినాము. ఎందుకంటే దేవుడు దశాంశమును గురించి ఎక్కువగా వివరించాడని ఒకసారి దేవుడు నాతో ఆయన నాకు బోధించిన వాని లోనికి రమ్మని చెప్పినాడు.

ఈ విషయము బి– అను వ్యక్తి ప్రార్థనా సమావేశమునకు రాగా నా భార్య ఆమెను దశాంశమును చెల్లించుటను గురించి ప్రోత్సహించినది. ఇచ్చట నుండి నేను అనుక్రమణ పట్టికలోని భాగములను వివరించెదను.

8–1–2000– బి అను వ్యక్తి ప్రార్థన చేయుచుండగా, ఈ సంఘము యొక్క కావలివాడు ఒక తెల్లని బాణము, ఎగురుటను, ఒక కర్ర బి– అను వ్యక్తి తలపై ఉన్నట్లు చూచినాడు.

బాణము చట్టాన్ని సూచిస్తుంది. మనము చేయు విధముగా యూదులు చట్టాన్ని గూర్చి ఆలోచించరు. వారి విషయములో చట్టమనేది దేనినో చేయుటవలె భావించెదరు. ఆయన మార్గములు సరియయినవి. క్రైస్తవులు చట్టమునకు లోబడి లేరని చెప్పినపుడు వారు సరియయిన మార్గములో లేరని తెలుసుకొనవచ్చును.

### రోమీయులకు వ్రాసిన పత్రిక 3:3

‘విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రము నిరర్థకము చేయుచున్నామా? అట్లనరాదు ధర్మశాస్త్రమును స్థిరపరచుచున్నాము. బాణము వెండి, దేవుడు ఏదో చేయబోవుచున్నాడు అనుదానికి ఇది ఒక గుర్తు. ఆయన ధర్మశాస్త్రము ప్రకారం బి– అను వ్యక్తిని శుద్ధిపరచవలెనని ఆయన కోరుచున్నాడు.

14–08–2000. ఈ దినమున దేవుడు ‘వెండి మనిషిని’ నాకు చూపినాడు. దీనిని గూర్చి మీరు గత వ్యాసములలో చదివియున్నారు. ఆయన అన్నాడు “నేనేమి చేయవలెనో నాకు తెలియును, మనము ఒక ప్రదర్శనను నిర్వహించుదుము” స్వస్థతను చట్టముతో జతచేయుటను గురించి మీరు వినియుండలేదా?

నేను చేయవలసినదేమనగా తరువాత వచ్చు ‘ఆత్మ సంబంధ విషయములు’ కొరకు ఎదురుచూచుచూ, భౌతికముగా ఏమి జరుగుచున్నదో శ్రద్ధవహించుట.

తరువాతి దృశ్యము దేవుడు మనకు బోధించుటయందు తీవ్రత

9–1–2000. (తగ్గించి వ్రాయబడినది)

ఒక వ్యాపార ప్రదర్శన జరుగుచున్న హాలు లోనికి నేను ప్రవేశించాను. అక్కడ ఆసనాలలో ప్రజలు కూర్చొనియున్నాను. ప్రజలు ఆ హాలులో అంతటా కలయ తిరుగుతున్నారు. ఆ హాలులో నేలపైన నాలుగు అడుగుల ఎత్తుగల ఒక డివైడరు నేలను శుభ్రపరుస్తున్నది. అది సరిగా జన సమర్థమున్న చోట సరిగా పెట్టబడియుండలేదు. నేను ఆ డివైడరు వద్దకు వెళ్లి వెండి చారలు గల ఒక గుడ్డతో దానిని కప్పినాను. ఆ గుడ్డ 16 నుండి 26 అడుగుల వెడల్పు ఉన్నది. అది వెండితో చేసిన గుడ్డ, అందులో వెండి లోహమున్నది. అది ఒక రక్షణ. డివైడరు అంచులు బ్లేడు అంచులకన్నా పదునుగా ఉన్నవి. ఎవరైనా దాని పైభాగంలో చేయి పట్టినా లేక దానిని తాకినా వెంటనే వారి

చేయి తెగిపోతుంది. ఆ రేజర్ బ్లేడు అంత పదునుగా ఉంది. ఎవరైనా, వారిని రక్షించు లోహపు గుడ్డ తెంచుకొనుటకు సిద్ధపడరన్న విషయము నాకు తెలుసు. నేను ఆ గుడ్డను డివైడరు పై భాగమున ఉంచుట వలన నేను దృశ్యమునకు పై భాగమున ఉన్నాను.

ఈ దృశ్యము చూపించు తీవ్రతను మీరు చూచియున్నారని నేను అనుకొనుచున్నాను. ఎందుకంటే వధువు ధరించిన నిలువుటంగీని నేను చూచాను. ఈ బొమ్మ చూపు ఒక విషయమేమంటే ఎంతో తొందరగా బాధపడటము లేక తొందరగా చావును కొనితెచ్చుకోవటం. ఇంకా ఒక విషయమేమిటంటే దేవుని ఈ ప్రమాదమును గురించి తెలుసుకోకుండా ఉన్నారు.

9-5-2000 ఒక ప్రార్ధనా సమావేశంలో ఈ సమూహపు ప్రజలను ఆ గదిలో ఒక ఎత్తయిన ప్రదేశమునకు తమ కుర్చీలను తీసుకొని పొమ్మని చెప్పినాను. ఇది మెరక ప్రదేశము 10 అంగుళముల ఎత్తు, 10 అడుగుల × 10 అడుగుల కొలతలో యున్నది. మేమంతా చిన్న వేదికపై కూర్చోనుటకు వెళ్లుచుండగా దేవుడు నాతో ఎడమ వెనుక భాగములో కూర్చొనమనినాడు. మేము అచ్చట కూర్చొనియుండగా ఒక మధ్యవర్తి వర్షపు చుక్కలు పడుచుండుటను చూచాడు. అవి నీటి చుక్కలు కాదు, విలువైన రాళ్లు, తెలుపు, నీలం రంగులు కలవి. అది ఏమో మాకు తెలియదు, కానీ దేవుడు తాను ఏమి చేయబోవుచున్నాడు అందులకు సిద్ధపడుచున్నాడు. నేను వెనుక తట్టు మూలలో కూర్చొని యుండగా దేవుడు నన్ను ఎందుకు అక్కడ కూర్చొనినావు అని ప్రశ్నించినాడు. 10-8-2000 దృశ్యము. నేను ఒక పెద్ద రక్షణ దుర్గము వలె వెండితో తాపడము చేయబడిన ప్రహరీ గోడను చూచినాను. దాని ప్రవేశ ద్వారాము వెండి తాపడముతో చేయబడినది. దాని గుండ్రముగా నున్న కప్పులు నిబంధనలు అని తెలుసుకొనవలెను.

అక్టోబరు నెల మధ్యలో బి- అను వ్యక్తి సంఘమునకు హాజరై ఒక బలమైన మాటను పొందినది. "కుమార్తె, నేను నీకు చెప్పుచున్నాను, తిరుగుబాటు, తిరుగుబాటు, తిరుగుబాటు, విదేయత, నీ మనస్సులో నీవు అనుకొనుచున్నావు. నేను నా మార్గములో చేయుదును. కానీ, నేను నీకు చెప్పునదేమంటే, అది చాలా తేలిక, చాలా మృదువైనది, నీవు నా మార్గములో నడచినట్లయితే రహదారి చాలా మృదువుగా నుండును. నా ప్రేమ నీపై మిక్కుటము. ఓ, నేను లాగుచున్నాను, నేను బ్రతిమాలుచున్నాను, కానీ నీవు నా వైపు చూచుట లేదు, కానీ నేను చెప్పుచున్నాను, నా కుమార్తె, నా వైపు తిరుగు, నేను నిన్ను ప్రేమించుచున్నాను".

30-10-2000 వైద్యుడు ఆమె పరీక్షించి, ఆమెకు జబ్బు ఏమియును లేదని, కానీ 31వ తారీఖున వేరొక పరీక్ష చేయవలెనని చెప్పినాడు.

31-10-2000 బి- అను వ్యక్తికి వేరొక పరీక్షను నిర్వహించినారు, జబ్బు తీవ్రత ఎక్కువగా యున్నదని, చాలా జాగ్రత్తగా యుండవలెనని చెప్పినారు. బి- అను వ్యక్తి ప్రార్ధనా సమావేశమునకు హాజరై ఈ మాటను పొందినది. అవిధేయతల వలన ఆమె తలుపులు తీసినది- ఆమె విధేయురాలుగా యున్నందున జబ్బు తీవ్రత తగ్గినది.

11-1-2000: నేను ప్రభువును, బి- అను వ్యక్తిని గురించి నిజము చెప్పమని కోరినాను, ఎందుకంటే ఆమె చాలా కాలము నుండి దశాంశములనిచ్చుట మానివేసినది. ఆమె శరీరముపై ఏర్పడిన గులాబి రంగు మచ్చలు, ఆమె నిబంధనలో యుండుటకు అవకాశము కలదని తెలుపుచున్నది.

11-2-2000 బి- అను వ్యక్తికి జీవాణువులకు సంబంధించిన పరీక్ష జరిగినది. ఆ పరీక్ష



జరిపిన వైద్యుడు అది క్యాన్సరు వ్యాధి అని రూఢిపరచి మూడవ దశలో ఉన్నదని తెలిపినాడు. నేను, నా భార్య, బి- అను వ్యక్తి ఎదుర్కొనబోవు సమస్యను ఆమెకు చెప్పగల బలము, ధైర్యము మనకు ఉన్నవా అని మాట్లాడుకొనినాము. బి-అను వ్యక్తి తన రక్షణ కొరకు ఒక గోడను నిర్మించుకొనవలసియున్నదని, ఆమె ఏమి చేయుచున్నదో దానిని గూర్చి మనము మరింతగా చెప్పుట మంచిది కాదనిపించినది.

11-8-2000: నాకు దేవుని నుండి ఒక మాట వచ్చినది ఆ రాత్రి ఒక దృశ్యములో దానిని గూర్చి నాకు అర్ధమగుట లేదు. "నీవు వారికి ఒక ఉత్తరము నిచ్చినట్లయితే మంచి వాతావరణంలో, వారు పిచ్చివారగుదురు. నీవు వారికి వాతావరణము సరిగా లేని సమయములో ఇచ్చినట్లయితే వారు సంతోసించెదరు, ఖర్చు రెండింటికి ఒకటే"

11-9-2000: బి- అను వ్యక్తి కుట్టుపని చేయుచుండగా మణికట్టుపై వెండి దారాన్ని చూచింది. ఆ దారం $1^1/_2$-2 అంగుళముల వెడల్పు ఉన్నది. ప్రతిదానిపై ఒక వెండి ఆకు ఉన్నది. దీని నుండి నేను తెలుసుకొనినదేమంటే ఆ వెండితో చేసిన మనిషి ప్రదర్శించిన కార్యక్రమము స్వస్థత మరియు చట్టము కలసియున్నవని తెలిపినది.

కాలము గడుస్తున్న కొలదీ, నేను బి-అను వ్యక్తిని గూర్చి ప్రార్ధించుచున్నాను. ఎందుకంటే ఏమి జరుగబోవుచున్నది అనే విషయము నేను తెలుసుకొనుచున్నాను.

నవంబరు 18, 2000: నేను బి- అను వ్యక్తియొక్క దిగంబరమైన ఆమె వెనుక భాగమును చూచాను. ఆమె వెనుక భాగము నుండి అడ్డముగా ఒక కఱ్ఱ వచ్చియున్నది. అది ఆమె మాంసమును 1/8 అంగుళములు లేక అంతకంటే ఎక్కువ భాగమును కోసినది. ఆ గాయము ఎర్రగా యుండి ఆమె కుడి చంక భాగము నుండి ఎడమ నడుము వరకు వ్యాపించినది. ఈ విధముగా లేఖనము నెరవేరినది.

లూకా 12:47,48:

"తన యజమానుని చిత్తమెరిగి యుండియు సిద్ధపడక, అతని చిత్తము చొప్పున జరిగింపక ఉండు దాసునకు అనేకమైన దెబ్బలు తగులును. అయితే తెలియక దెబ్బలకు తగిన పనులు చేసినవానికి కొద్ది దెబ్బలే తగులును. ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వాని యొద్ద ఎక్కువగా తీయజూతురు, మనుష్యులు ఎవనికి ఎక్కువగా అప్పగింతురో వాని యొద్ద ఎక్కువగా అడుగుదురు".

బి- అను వ్యక్తి విషయములో ఇది చక్కగా సరిపోవును. ఒక్క చార ఏమి? బి- అను వ్యక్తి విధేయతను గూర్చి తెలుసుకొనవలెనని నేను ఆశించినాను. నవంబరు 21, 2000: ఒక దృశ్యములో జీవన మార్గాన్ని గురించి చూస్తున్నాను. ఆమె దారి ఎత్తులో యున్నది, అది క్రిందకు వెళ్లి పల్లములో యున్నది. (అనుక్రమణ పట్టికలో దీనిని ఎత్తయిన మార్గముగాను, పల్లములోయున్న మార్గముగాను) ఈ దృశ్యాన్ని త్రిప్పి చూడమని నాకు చెప్పబడింది, ఇది ఆమెను పల్లములోయున్న మార్గము నుండి ఎత్తయిన మార్గమునకు తీసుకుపోబడినది. ఈ విధముగా రెండు మార్లు జరిగినది. అనగా దీని అర్ధము దేవుడు త్వరగా ఆయన తెలియజేసినవానిని జరగనున్నవని.

21-11-2000 : బి- అను వ్యక్తి ఒక ప్రార్ధనా సమావేశమునకు హాజరైనది. ఒక మధ్యవర్తి ఆమె వెనుక తట్టున "అహంకారి" అని వ్రాయబడియుండుటను చూచాడు. ప్రభువు ఆమె పైకి వెళ్లి ఆమెను తెల్లని మేఘముతో హాజరుపరచాలని కోరుకొన్నాడు. ఆ తెల్లని మేఘములో స్వస్థత, విడుదల

యుండులాగున. బి– అను వ్యక్తి జాగ్రత్తగా యుండవలెనని చెప్పబడినది.

కొద్దిగా వివరముగా చెప్పవలెనంటే, కొద్ది సంవత్సరముల క్రింద దేవుడు బి– అను వ్యక్తితో అహంకార స్వభావము నుండి ఆమెను విడుదల చేయవలెనని చెప్పినాడు. అదే సమయములో దేవుడు నాతో, అందులకు కొంత సమయం పట్టవచ్చునని చెప్పాడు. మనము అర్థము చేసుకోవలసినదేమంటే మనము దేవునికి భయపడక, ఆయన చెప్పినవానిని చేసినపుడు మనము అహంకారముగా ఉండవచ్చును. కానీ నేను మీకు చెప్పునదేమంటే బి– అను వ్యక్తికి తగిలిన దెబ్బ, క్యాన్సరు వ్యాధికి తలుపు తట్టింది. బి– అను వ్యక్తి గతములో లేనంతగా దేవునికి భయపడుటను నేను చూచాను.

బి– అను వ్యక్తికి సంబంధించి దశాంశములనిచ్చు విషయములో ఆమెను ప్రక్కన పెట్టినట్లు, ఈ విషయము నాకు బాధ కలిగించినది, ఎందుకంటే ఆమె మంచి ప్రవర్తన కలిగియుండలేదు. బైబిలు ప్రకారముగా ఆమె వడ్డీ బాకీ పడియున్నదని కూడా నేను తెలుసుకొన్నాను. నేను మరల బి– అను వ్యక్తిని గూర్చి ప్రార్థించుచున్నాను. పరిశుద్ధాత్మ ఈ దిగువ తెలిపిన సమాచారాన్ని నాకు ఇచ్చింది.

14-12-2000 దృశ్యం: దశమ భాగమును గురించి నేను ఇరువురు బోధకులతో మాట్లాడుచున్నాను. వారు దిగువ భాగమున కూర్చుండినారు. ఒక గోధుమ వర్ణముగల ఉన్ని వస్త్రములు ధరించియున్నాడు. నేను చెప్పునది ఆయనకు ఇష్టముగా లేదు. అతడన్నాడు “దేవుడు ఏమియు చేయలేదని నేను నమ్ముతున్నాను” చివరిగా నేనన్నాను “ఆయన చేయగలడని నేను నమ్ముతున్నాను, అతడు న్యాయాధీశుడైన దేవుడు” నేను దశమ భాగముల గురించి మాట్లాడుచున్నాను, ఎందుకంటే నా ఆలోచన సరియయినదని నాకు తెలుసు.

గోధుమ వర్ణము భౌతిక ప్రాపంచిక సంబంధమైనది. ప్రాపంచిక ఆలోచనలు కలిగి యుంటుంది. ఆ దృశ్యము, నాకు తెలిసియున్న బి– అను వ్యక్తి దేవుని దశమ భాగము విషయములో దేవుని నిబంధనలో లేదని, నీతిమంతము అనేది ఒక క్రియ, చేయునంతవరకు చేయనిది. దేవుడు మరల నా మీదకు వచ్చినాడు.

17-12-2000 దృశ్యము : ఆయుధము లేని ఒక రక్షక భటుడు నా వద్దకు వచ్చి ఈ విధముగా అడిగాడు “శరీరము విషయములో మీరు ఏమి చేయబోవుచున్నారు”.

అది న్యాయ సంబంధ విషయమని నాకు తెలుసు. ఆ విషయము ప్రభువు నాకు బోధించాడు. నేను బి– అనువ్యక్తి వద్దకు వెళ్ళి నా దృశ్యాలను గూర్చి చెప్పాను. నేను చేయగలిగినది చేయగలనని చెప్పినాను. తాను దేవునికి చెల్లించవలసిన పాత ఋణమును గూర్చి ఆయనను అడగమని చెప్పినాను. నేను ఆమెకు సలహా ఇచ్చుచుండినంత వరకు ఆమె నిర్లక్ష్యము వహించినది. (ఆమె ఒక ప్రత్యేక కార్యక్రమము పనిచేయుచున్నందున, అందునుండి ఆమె బయటకు రాలేదు).

ఆ రోజు రాత్రి బి– అను వ్యక్తి నన్ను పిలిచి, ప్రభువు ఆమెకు ఒక అంకెను చెప్పినాడని చెప్పినది. నేను ఆశ్చర్యపడి ఆమెకు మేము ఎంతమేర సహాయము చేయగలమని ఆలోచించాను. నేను ఈ విషయము బి– అను వ్యక్తితో చెప్పగా, ఆమె అర్థము చేసుకొనినది. కాలము గడుచుచుండగా పరిశుద్ధాత్మ మరల నాతో సంబంధము పెట్టుకొనినది.

23-12-2000: మేము ఒక కొట్టులో ఉన్నాము (అక్కడ మేము సంఘ సమావేశముగా కూడుకుంటాము) అందులోని కుర్చీల వరుసలను చూచుచున్నాము. రెండు కుర్చీలు కనబడుట లేదు. ఒక వ్యక్తి ఒక కుర్చీని ఒక సమావేశ ప్రవేశ మందిరము వద్ద ఉంచినాడు. వారు అన్నారు “మేము ఈ కుర్చీలు నిండాలని కోరుకొనుచున్నాము”. ఆ దృశ్యము నన్ను ఇబ్బంది పెట్టుచున్నది, ఎందుకంటే కనిపించని వేరొక కుర్చీలో బి– అను వ్యక్తి కూర్చుని యున్నది.

24-12-00: నాకు తెలియదు, బి– అనువ్యక్తి ఆమె వివాహము చేసుకొనబోవుచున్నట్లు కల కనినది.

26-12-00: ఒక అంతస్తులో నేనొక దృశ్యాన్ని చూస్తున్నాను. నేను ఇద్దరు అందులైన స్త్రీలతో యున్నానను. ఏమైనప్పటికి, మా మధ్య ఏమి జరగకుండినప్పటికి, ఆ ఇద్దరు స్త్రీలు ఒక జీపు లోనికి ఎక్కి వెళ్ళిపోయినారు. నేను ఒక కారణముపై వారిని కలుసుకోవాలని వారిని కలుసుకొనుటకు వేగంగా వెళ్ళుచున్నాను. ఒకచోట చతురస్రాకారంలో పూర్తిగా చీకటి ఒక నోరువలె నేరుగా నా వద్దకు వచ్చుచున్నది. నేను కొద్ది దూరము నుండి దానిని గమనించు చున్నాను. రెండు వైపుల పదునైన అంచులు గల ఒక ఖడ్గాన్ని నేను చూచాను, అది నా చేతిలో ఉండగా, చీకటి వెనుదిగిరింది, అది రెండు పదునైన అంచులు గల ఖడ్గము వద్దకు వచ్చుట లేదు. ఆ ఖడ్గము మాయమయింది. ఆ సమయంలో చీకటి దాని దిక్కులను మార్చుకొని నా నుండి సాధ్యమైనంత వేగంగా, అది నా వద్దకు వచ్చునపుడు ఎంత వేగంగా వచ్చినదో అంతవేగంగా వెళ్ళిపోయినది. నేను జీపులో ఉన్న ఆ ఇద్దరు అంధ స్త్రీల కొరకు కేకలు పెట్టాను, నాతో వారికి అవసరమున్నందున వారు నా కొరకు ఎదురుచూచుట మంచిది. నేను పాట పాడుతూ నిద్ర మేల్కొన్నాను. “యేసుక్రీస్తు, పెండ్లి కుమారుడా, ఆయన ఎప్పటికి జీవించియున్నాడు”.

వివరించాలంటే, యేసుక్రీస్తును గురించిన పాట, పెండ్లి కుమారుడు మరియు ఆయన ఎప్పటికి జీవించియుండుట నా మనస్సులో గంటకొట్టినట్లు మ్రోగుచూ ఈ విధముగా చెప్పుచున్నది. “యేసుక్రీస్తు ఆయన భార్యను గూర్చి జాగ్రత్త తీసుకొనును; ఆమెను రక్షించును, కానీ వ్యభిచారివలె కాదు. జీపు దేనికి సంకేతమంటే, “ఎక్కడికైనా వెళ్ళు, ఏమైనా చెయ్యి, నేను చేయాలనుకొనుచున్నాను”. ఆ చీకటి నోళ్ళు తక్షణ చావునకు గుర్తులు. ఆ రెండంచులు గల ఖడ్గము దేవుని వాక్యము లేక దేవుని వాగ్దానము. మనలను శత్రువు నుండి రక్షించుటకు, ఆయనను మనము దొంగిలికుండనట్లయితే (మలాకీ 3:9-11). ఆ దృశ్యంలో ఆ రక్షణను నేను కలిగియున్నాను. నాకు అది అవసరమైనపుడు, కానీ ఆ ఇరువురు అంధ స్త్రీలు దానిని పొందియుండలేదు.

ఈ దృశ్యములో నేను, నా భార్య విషయాన్ని ఎంతో దూరం పొడిగించదలచలేదు. మేము బి– అను వ్యక్తి ఇంటికి వెళ్లి వారు కొంత డబ్బును గ్యాసు కొనుగోలునకు ఖర్చు చేసినారని తెలుసుకొనినాము. అప్పుడు నాకు తెలిసింది ఆ అంధ స్త్రీలు, బి– అను వ్యక్తి మరియు ఆమె కూతురు. ఎవరైనా మీకు డబ్బు చెల్లించక, మీరు న్యాయస్థానమునకు వెళ్లినట్లయితే మీ న్యాయవాది (యేసుక్రీస్తు), మీరు ఆయనకు కొంతమేర చెల్లించినట్లయితే మీ తరుపున వాదించును, న్యాయాధిపతి మీ తరుపున నేరుగా తీర్పు తీర్చును, మీరు చెల్లించకుండనట్లయితే మేము ఆమె పాత బాకీ తీర్చాలనము చేయుటకు నిర్ణయించుకొనినాము. ఎందుకంటే, అది న్యాయ సమ్మతము కాబట్టి, ఆయన సాతానును గద్దించి ఆయన మాటను నెరవేర్చగలడు. అది నిబంధన విషయము, దేవుడు మనిషి కాదు, ఆయన అబద్ధము చెప్పడు, ఆయనతో మన నడక ఆయన మాట, అది చట్ట

నిబంధన. అది తేలిక.

నా మధ్య, నా భార్య మధ్య మరియు బి- అను వ్యక్తి మధ్య మేము తగినంత డబ్బుతో వచ్చి బి- అను వ్యక్తి యొక్క పాత బాకీని తీర్మానము చేయ నిశ్చయించినాము.

02-01-2001: ఒక ప్రార్ధనా సమావేశం జరిగింది, ఆ సంఘము యొక్క కావలివాడు బి- అను వ్యక్తి యొక్క తలను, దానిపై వెంట్రుకలు త్వరగా పెరుగుటను చూచాడు. కెమోథెరపీ వలన బి- అను వ్యక్తి తన జుట్టును పోగొట్టుకొనినది. ఆ సమయంలో, దాని అర్ధమేమిటో నాకు ఆశ్చర్యమేసింది. నాకు తెలిసిందేమంటే వెంట్రుకలు లేఖనములలో దేనినో సూచిస్తున్నవి. 06-01-2001: బి- అను వ్యక్తి యొక్క మనుమరాలు, ఆమె యొక్క వెంట్రుకలు త్వరగా పెరుగుటను గమనించినది.

కాబట్టి చట్టాలు, నిబంధనలు లేక మాదిరిలు లోని ఏ భాగాలును బి-అను వ్యక్తి పూర్చి చేయవలసియున్నది.

యెహెజ్కేలు 33:12 "మరియు నరపుత్రుడా, నీవు నీ జనులకు ఈ మాట తెలియజేయుము - నీతిమంతుడు పాపము చేసిన దినమున అది వరకు అతడు అనుసరించిన నీతి అతని విడిపించదు. దుష్టుడు చెడుతనము విడిచి మనస్సు త్రిప్పుకొనిన దినమున తాను చేసియున్న చెడుతనమును బట్టి వాడు పడిపోడు, అలాగున నీతిమంతుడు పాపము చేసిన దినమున తన నీతిని బట్టి అతడు బ్రదుకజాలడు.

13. నీతిమంతుడు నిజముగా బ్రదుకునది నేను చెప్పినందున అతడు తన నీతిని ఆధారము చేసుకొని పాపము చేసిన యెడల అతని నీతి క్రియలన్నిటిలో ఏదియు జ్ఞాపకమునకు తేబడదు, తాను చేసిన పాపమును బట్టి అతడు మరణము నొందును.

14. మరియు నిజముగా మరణము నొందునని దుర్మార్గునికి నేను సెలవియ్యగా అతడు తన పాపము విడిచి నీతి న్యాయములను అనుసరించును. కుదువ సొమ్మును మరల అప్పగించును.

15. తాను దొంగిలించిన దానిని మరల ఇచ్చివేసి పాపము జరిగింపకయుండి, జీవాధారములగు కట్టడలను అనుసరించిన యెడల అతడు మరణము నొందక అవశ్యముగా బ్రదుకును.

16. అతడు చేసిన పాపములలో ఏదియు అతని విషయములో జ్ఞాపకమునకు తేబడదు, అతడు నీతి, న్యాయములను అనుసరించెను కనుక నిశ్చయముగా అతడు బ్రదుకును".

గ్రీన్, జె.పి., ది ఇంటర్లేనియర్ బైబిల్, హెబ్రు-గ్రీక్-ఇంగ్లీష్-హెంద్రిక్సన్ పబ్లిషర్స్, పీబడి, మెస్సోచుసెట్స్, 1986 కాపీరైట్ 1985- జే గ్రీన్ నుండి అనుమతితో,

న్యాయవిధిలో కనుగొనిన మాదిరిల నుండి బి- అను వ్యక్తి బయటకు వెళ్లెను. పరిశుద్ధాత్మ "ఆత్మ సంబంధ విషయముల వలన" మనలను నీతిమంతమైన దారులలోనికి చట్ట విధులను నీతిమంతముగా నెరవేర్చుటకు మనలను నడుపును. చట్టము యొక్క నీతిమంతమైన క్రియలను మనము నెరవేర్చవలెను.

రోమీయులకు వ్రాసిన పత్రిక 8:4

"శరీరమునను సరింపక ఆత్మననుసరించియే నడచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని పాప పరిహార నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను".




పై లేఖనము నుండి మనము తెలుసుకోవలసినదేమంటే, పరిశుద్ధాత్మ మనము ఏమి చేయవలెనని నడుపునో దానిని మనము నెరవేర్చినట్లయితే, చట్ట విధులను మనము నీతిమంతముగా నెరవేర్చినవారమగుదుము. పరిశుద్ధాత్మ మనలను నీతిమంతమైన మార్గములోనికి నడుపును, ఆ మార్గములు, లేక మాదిరిలు నీతిమంతమైన మాదిరులను నెరవేర్చును.

మనము ఒక గుంపుగా బి- అను వ్యక్తిలోయున్న క్యాన్సరు వ్యాధిని గూర్చి ఎన్నడును మాట్లాడియుండలేదని మనకు తెలుసు. అనుక్రమణ పట్టిక ప్రకారం, బి- అను వ్యక్తి చట్ట విధులను నీతిమంతముగా పూర్తిచేసెను. దేవుని సామ్రాజ్యంలో ఇది ఒక చట్ట విధి. కనిపించని ఆ సామ్రాజ్యాన్ని మొట్టమొదటగా చూడమని దేవుడు చెప్పుచున్నాడు.

09-01-2001: మేమొక ప్రార్ధనా సమావేశమునకు కూడుకొనినాము. క్యాన్సరు వ్యాధి యున్న ఒక వ్యక్తి వేరు తీసుకురాబడింది. మేము ప్రార్థించుటను మొదలు పెట్టి క్యాన్సరు వ్యాధితో మాటాలడుచున్నాము. ఆ విధముగా కొన్ని సంవత్సరాలు చేశాము. నాకేమనిపించిందంటే, మనము ఆ వ్యక్తికి సాక్ష్యముగా యుండి, ఆశాజనకంగా వారు గనుక దోషము మోపబడినవారయితే దేవుని దొంగిలించి వారి ఋణమును తీర్మానము చేసినట్లయితే, వారు బి- అను వ్యక్తివలె లేఖనమును పూర్తిచేసినవారగుదురు.

10-01-2001: నేను ఒంటి గంట సమయములో లేచి వివరణ వ్రాశాను. ఈ సంఘమును అందలి సమూహమును చూచుచుండగా వారు ఈ విధంగా మార్పు చెందింది. పై భాగము క్రిందకు త్రిప్పినట్లుగా 'ఎల్' ఆకారములో ఉన్నారు. నేనొక విధమైన ప్రకటనను




చూచాను, అది ఎల్ ఆకారము క్రింది భాగము నుండి వేగముగా ఆ గుంపు నుండి బయటకు పోవుటను నేను చూచాను. నాకు ఈ విధముగా చెప్పబడినది. "వారు దీనిని వెనుక తట్టున కలిగియున్నారు". నేను అప్పుడు ఎల్ ఆకారము దాని గతులను మార్చి కుడి వైపునకు వెళ్లవలసియుండగా ఎడమ వైపునకు వెళ్లినది. (ఎడమ-భౌతికమైనది మరియు కుడి - ఆత్మ సంబంధమైనది).

"వెండితో చేసిన మనిషి" ఏమని చెప్పెనో దానిని నేను తెలుసుకున్నాను. "మీరు స్వస్థతను చట్ట క్రియలను కలుపుటను గురించి మీరు వినియుండలేదా? క్యాన్సరు వ్యాధితో బాధపడుచున్న ఆ వ్యక్తితో దేవుని దొంగిలించుట మానుమని చెప్పుచున్నాను. ఆ విధముగా చేసినట్లయిన దేవుడు అపవాదిని గద్దించునని, ఆయన ఆయన మాటలో చెప్పినట్లు అతనితో చెప్పినాను. నేను నిద్రకు ఉపక్రమించినాను, కాని పరిశుద్ధాత్మ మరల ఆ విధముగా చేయలేదు. దృశ్యము : నేను నాకు తెలిసిన ఒక వ్యక్తి వైపు చూస్తున్నాను, కానీ నేను కొద్దిగా సంశయిస్తున్నాను. కానీ చివరిగా మాట్లాడాను. నేనన్నాను" దశమ భాగములను సక్రమముగా ఇచ్చుట లేక మీ దశాంశము సక్రమమయిన ప్రదేశములకు వెళ్లునట్లు చూచుట, నిన్ను క్యాన్సరు బారినుండి రక్షించును. ఈ విషయము అతనికి బాధ కలిగింది ఏదో నాతో మాట్లాడుటకు ప్రయత్నించు చుండగా, నేను మరల వివరించుచున్నాను. అంతటితో ఆ దృశ్యము అంతమైంది.

దేవుడు మనకు ఆయన సామ్రాజ్యము నందు చేరమని, ఆయన విధుల యందు నడవమని

చెప్పుచున్నాడు. ఎందుకంటే అవి జీవితాలను ఉత్పత్తి చేయును. యూదులు పూర్తి బైబిల్ నందు దేవిడ్ సైరన్స్ వ్రాసిన 686వ పేజిలో చట్ట సంబంధమైన జీవితము వాస్తవంగా "జీవితమునిచ్చు సూత్రములు"

యెహెజ్కేలు 33:15

"తాను దొంగిలిన దానిని మరల ఇచ్చివేసి పాపము జరిగింపకయుండి, జీవాధారములగు కట్టడలను అనుసరించిన యెడల అతడు మరణము నొందక అవశ్యముగా బ్రదుకును. అతడు చేసిన పాపములలో ఏదియు అతని విషయమై జ్ఞాపకమునకు తేబడదు".

గ్రీన్ జే.పి., ది. ఇంటేరియర్ బైబిల్, హెబ్రూ-గ్రీక్-ఇంగ్లీష్-హెండ్రిక్సన్ పబ్లిషర్స్ పీబడి, మెస్సాచుసెట్స్, 1986, కాపీరైట్ 1985, జే.గ్రీన్ నుండి అనుమతితో

మనము రక్షింపబడిన తరువాత మన మనస్సులను పున:ప్రారంభము చేయవలెను అని దేవుడు మనకు చెప్పుచున్నాడు.

రోమీయులకు వ్రాసిన పత్రిక 8:7

"ఆత్మానుసారమైన మనస్సు జీవమును, సమాధానమును అయియున్నది. ఏలయనగా శరీరానుసారమైన దేవునికి విరోధమై యున్నది. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు".

ఈ ఒక్క లేఖనాన్ని మనము పరిశీలిస్తే, మనము నీతిమంతమును గూర్చి తెలుసుకొని దేవుని కట్టడలతో నడుచుకొనుటకు దేవుడు కోరుకొనుచున్నాడు. క్రొత్త నిబంధనలో ఆయన ఆ కట్టడలను మన హృదయములపై వ్రాయుదునని దేవుడు చెప్పుచున్నాడు.



హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 8:8-10

"అయితే ఆయన అపేక్షించి వారితో ఈలాగున చెప్పుచున్నాడు. ప్రభువు ఇట్లనెను- ఇదిగో ఒక కాలము వచ్చుచున్నది. అప్పటిలో ఇశ్రాయేలు ఇంటివారితోను యూదా ఇంటివారితోను నేను కొత్త నిబంధన చేయుదును అది నేను ఐగుప్తు దేశములో నుండి వీరి పితరులను వెలుపలికి రప్పించుటకై వారిని చెయ్యి పట్టుకొనిన దినమున వారితో నేను చేసిన నిబంధన వంటిది కాదు. ఏమనగా వారు- నా నిబంధనలో నిలువలేదు గనుక నేను వారిని అలక్ష్యము చేసితిని ప్రభువు చెప్పుచున్నాడు. ఆ దినములైన తరువాత ఇశ్రాయేలు ఇంటివారితో నేను చేయబోవు నిబంధన వారి మనస్సులో నా ధర్మ విధులను ఉంచెదను. వారి హృదయముల మీద వాటిని వ్రాయుదును. నేను వారికి దేవుడనై యుందును వారు నాకు ప్రజలై యుందురు" దోషము లేని "వెండితో చేసిన మనిషి" తన తలతో వెండి కిరీటములు పూర్చిన వస్త్రములతో మీ జీవితములలో ప్రవేశించి, మీకు బోధించనున్నాడా, నీతిమంతమైన దేవుని మార్గముల గురించి.

జెకర్యా 13:9

"ఆ మూడవ భాగమును నేను అగ్నిలో నుండి వెండిని తీసి శుభ్రపరచినట్లు శుద్ధపరతును. బంగారమును శోధించినట్లు వారిని శోధింతును. వారు నా నామమును బట్టి మొర్రపెట్టగా నేను వారి మొరను ఆలకింతును. వీరు నా జనులని నేను చెప్పుదును. యెహోవా మా దేవుడని వారు చెప్పుదురు".



## దయ్యముల సంబంధమైన వాటిని యేసుక్రీస్తు శోధించాడు

### -మరియు ప్రభువు సంపదను విమోచించు విషయములో చిన్న సలహా మరియు సహాయము.

మీ దశమ భాగములు మరియు కానుకల గురించి ఏమి వ్రాయబడినది. చర్చి వెస్ట్ ఆఫ్ డాల్టన్ అనే సంఘము" ఆయన హృదయమును తీసుకొనుడి' అను సంఘమును తనలోకి ఒక భాగముగా తీసుకుని, అందలి ప్రజలు దేవుని దశమ భాగము విమోచించు విషయమున వారు యీయనైన బహుమానమును దశమ భాగముగా పిలిచినారు. సాతానుకు తలుపు తీయు విషయములో వారు బాధ్యత తీసుకొనుటకు ఇష్టపడి యుండలేదు. ఎందుకంటే చర్చి వెస్ట్ ఆఫ్ డాల్టన్ అనే సంఘము వేరొకరి దశమ భాగమును సరియయిన అవసరమునకు సరియయిన మార్గములో వినియోగించదు.

దేవుడు దశమ భాగమును గూర్చి ఆయన చేసిన బోధనను ప్రదర్శించినాడు. అందును గురించి ఇచ్చిన సాక్ష్యాలు నిజంగా ఎంతో సంతోషముగా ఉండినది. ఎందుకంటే దేవుడు ఆయన దశమ భాగమును గురించి మనతో సంబంధమేర్పరచుకొనినాడు. మనము మన చుట్టూ ఒక కంచెను ఏర్పాటు చేయమని మనము కోరవలసియున్నది. అది అపవాది ప్రపంచంలో చేయుచున్న వినాశమును సరియయిన పద్ధతిలో ఎదుర్కొనును. మీరు ఉన్న ప్రదేశము నుండి మీరు ప్రారంభించ గలందులకు మేము కోరుచున్నాము.


యేసుక్రీస్తు సాతానును శక్తిమంతముగా ఎదుర్కొన గలదని మేము నమ్ముచున్నాము. అతడు ఇతరుల జీవితములో అపవాది చేయు దుష్ట క్రియలను నాశనము చేయగల శక్తి గలవాడు. మనము ఇచ్చుట ఉండగా 'ఆ మార్గము'ను చూచెను. అతడు 'మార్గము, సత్యము, జీవము'. దేవుడు నీ తరుపున సాతానుతో చెప్పుటకు శక్తిగలవాడు.

దేవుని దశమ భాగమును సక్రమముగా విమోచించవలెను. మీరు మీ దశమ భాగములను దేవునికి ఈయకున్నచో వెంటనే ఈయవలసినది. కొన్ని సమయాలలో వేరు వేరు ప్రజలు వేరు వేరు సమయములలో ఇచ్చుదురు. మీ తల్లిగారితో వాదించుటకు ఇది సమయము, వ్యభిచారిని ఆమె దొంగతనములో పాలుపంచుకొనినది. దేవుడు చెప్పుచున్నాడు.

### దేవుని ధనాగారము

హోషేయ 2:2-9

"నేను దాని బట్టలను పెరికివేసి పుట్టిన నాటివలె దానిని దిగంబరురాలినిగా చేసి పాడుపెట్టి, యెండిపోయిన భూమి వలెను ఉంచి దప్పిచేత లయపరచకుండునట్లు"




### చిన్న సలహా మరియు సహాయము

దేవుని దశమ భాగములను మరియు కానుకలను సక్రమముగా ఇచ్చుట ఒక గొప్ప క్రియ, అది దేవుని సేవకుని అనుభవము నిచ్చును. మీరు, మీ సంఘము దేవుని దశమ భాగమును సక్రమముగా ఇచ్చుటకు మొదలుపెట్టినట్లయితే, నేను మీకు ఈ సలహా ఇస్తున్నాను. దారము లేకుండా ఇచ్చుటను నేర్చుకొనండి. దేవుని దశమ భాగమును వసూలు చేయుట ప్రారంభించినపుడు ఆతురత పడక ఎవరికి ఎంత ఈయవలెనో తెలుసుకొని చేయవలసినది. అది పొందు వ్యక్తి తెలిసియున్నట్లయితే,

ముందునకు పోవలసినది. దశమ భాగమును ఇచ్చునంతవరకు దేవుడు ఆమోదించడు. పరిశుద్ధాత్మకు జవాబు దారులైయుండి, అది చెప్పిన విధముగా ఎంత మొత్తము, ఎవరికి అను విషయములు తెలుసుకొని చేయవలెను.

కొన్ని సందర్భాలలో దశమ భాగములనిచ్చుట ముఖ్యము. దేవుని విశ్వసించుడి. ప్రతిసారి గొప్ప అనుభవాన్ని ఆశించకండి. ఆయన సమయంలో విమోచించుచూ ఆయనను పనిచేయనీయుడి. ఈ ఖాతాకు సంబంధించి వెస్ట్ ఆఫ్ డాల్టన్ సంఘము వారు ఉపయోగించు చెక్కులకు సంబంధించిన ఒక బొమ్మను ఇక్కడ ఈయటమైనది. ఇది మీరు మొదలుపెట్టుటకు సహాయకారిగా ఉంటుంది.

కొన్ని సమయాల్లో చెక్కులను స్వయముగా ఇచ్చేటప్పుడు దానిని ఒక కవరులో ఉంచి ఇస్తాము. మనము దానిని కవరులో పెట్టి ఇచ్చినపుడు అది ఏమి చెప్పుచున్నదంటే "ప్రభువు దీనిని నీకిమ్మని చెప్పినాడు".

నేను మిమ్ములను, మీ సంఘమును అందలి సభ్యులను అడుగు బయటకు వేయమని ప్రోత్సహమిస్తున్నాను. ఆయన నామమున ఆయన నిధులను ఏవిధముగా ఈయవలెను అని తెలుసుకొనుటకు ప్రయత్నించుడి.

100 శాతం దేవుని దశమ భాగములు మరియు కానుకలు ఒక వ్యక్తికి గాని, ఒక సంఘమునకు గానీ ఈయవలసియున్నది. దేవుడు చెప్పునదేమంటే, ఎవరైతే బైబిలు నందు తమ చేతుల నుంచుదురో, అనగా అణచివేయబడినవారు, విధవరాండ్రు, లేవీయులు (నిజమైన అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, సేవకులు మరియు బోధకులు, ఆగంతకులు క్రీస్తు ఎవరో తెలియనివారు. తండ్రి లేనివారు, గాయకులు దేవుడు ఆయనకు ఈయవలసిన మార్గాన్ని గురించి నాకు చెప్పాడు. (దశమ భాగములు, కానుకలు భవనములను నిర్మించుట కొరకు గాని వాటి సంరక్షణ కొరకు గాని ఉపయోగించరాదు. శుభ సందేశాన్ని ప్రచారము చేయుట మన బాధ్యత అయియున్నది. దేవునిది కాదు. గుర్తుంచుకొనండి, క్రొత్త నిబంధనలోని క్రైస్తవులమైన యూదులు సంఘములో తమ అవసరములను కొనియున్నారు. ఈ సంఘము వద్ద ఒక కానుకల పెట్టె ఉంచబడినది ముఖ్యముగా ఖర్చులు మొదలగువాని నిమిత్తం.

వ్యాపారస్తులారా, పరిశుద్ధాత్మ ద్వారా ప్రభువు నాకు చూపినదేమనగా మీరు మీ పెంపుదలను తగ్గించు విషయములో ఏమాత్రము శ్రద్ధ వహించుట లేదని.

టేక్ హిజ్ హార్ట్ సంఘానికి దశమ భాగమని చెక్కులు పంపినవారు ఎవరైతే ఉన్నారో వారికి నేను చెప్పునదేమనగా, అని ప్రభువు ఖాతాకు సక్రమముగా జమచేయబడుదని.

మీకు సహాయకారిగా యుండగలందుకు మమ్ము గురించి తెలుసుకొనండి. 'రక్షణ పనివారలు' అను ఉచిత పుస్తకమును పొందండి. ఎందుకంటే సక్రమముగా ఇచ్చిన దేవుని దశమ భాగము ఒక ఆత్మకు సంబంధించి తలుపు తెరుస్తుంది. ఈ పుస్తకంలో ఎన్నో విషయాలు ముఖ్యముగా పరిశుద్ధాత్మ ఒక వ్యక్తి ఏ విధముగా రక్షించబడును, ఏ విధముగా పరలోకమునకు వెళ్లును అనే విషయాలు ప్రదర్శించి చూపుతుంది.



# మీరు ఇంకనూ నన్ను విశ్వసించుచున్నారా?

25-02-2009న ప్రభువు చెప్పాడు. "రక్షణలు, అవి నా ఆధీనమున ఉన్నవి" ఈ వ్యాసం ప్రభువు చూపిన కొన్ని విషయాలు మీకు తెలుపుతాయి. ఎందుకంటే దేవుని నిబంధనలకు, కట్టడలకు సంబంధించిన కొన్ని చిత్రములు అందులో ఉన్నవి.

## దశమ భాగమిచ్చుట

దశమ భాగమును సక్రమముగా ఇచ్చుట అనే విషయం మన ముఖ్య ఉద్దేశ్యము. ఎందుకంటే మనము ఆయనను మొట్టమొదటి ఆజ్ఞ వలన ప్రేమించుచున్నాము. చిత్రాలలో ఈ విషయాలు చూపబడినవి. ఆయన అవసరతల కొరకు, ఆయన చెప్పిన చొప్పున ఈయవలెనని మనము కోరుకొనుచున్నాము. ఎందుకంటే అది ఆయన ప్రణాళికకు సరిపోవును.

రెండవ విషయము రక్షణ కొరకు, అది ప్రభువు నాకు చెప్పాడు. చిత్రంలో రక్షణ విభాగములో చూపబడినది. కొందరు ఆలోచించునట్లు, అది అభ్యుదయముగాని, భాగ్యవంతులగుట గాని లేక ఋణ విమోచనగాని వంటి పథకములు కావు. ప్రభువు ఈ విధంగా కదిలాడు, కానీ అదే మా ఉద్దేశ్యమై నట్లయితే, అది సరియయిన ఉద్దేశ్యము కాదు. ఆర్థిక విషయమలకు సంబంధించి దేవుడు శత్రవునకు తలుపులు మూయును. కానీ మన విధేయత కూడా పాలుపంచుకోవాలి. ఒక సంఘ సమావేశములో వేరొక సంఘటన చిత్రాలకు సంబంధించి జరిగింది.

**పైకెత్తబడిన కంచె** : కొద్ది కాలము క్రిందట ఇక్కడ ఉన్న ఒక వ్యక్తికి టేక్ హిజ్ హార్ట్ సంఘం వద్ద ప్రభువు చెప్పాడు, ఆయన తాను కంచెను ఎత్తుచున్నాడని "నీవు నన్ను నమ్ముదువా?" ఆమె నాకు ఈ విషయం చెప్పినపుడు, నేను ఆలోచించాను. "వవ్, ఇది చాలా శ్రద్ధతో కూడ యున్నది" నేను వివరాలలోనికి వెళ్లలేదు, కానీ ఈ విషయము చాలా కాలము కొనసాగింది, అది ఆమె కుటుంబమును బాధించినది.

విషయాలు ఈ విధముగా జరుగుచుండగా, ప్రభువు అడుగుచున్నాడు "నీవు నన్ను ఇంకనూ విశ్వసించుచున్నావా" ఆయన కొనసాగింపుగా ఇంకనూ అడుగుచున్నాడు. "నీవు నన్ను ఇంకనూ విశ్వసించుచున్నావా" మేము ఒక పెద్ద ప్రయోజనముతో కంచెను ఎత్తాలని చూచుచున్నాము. అది యోగ్యమైనదేనా? అవును. అది ప్రజలలో శత్రువును పెద్దదిగా చేసి చూపి, దాచియుంచబడిన చెడుగులను గురించి ప్రజలలో మార్పులు తీసుకువచ్చుటకు అది ఒక మార్గమని నేను ఆలోచించుచున్నాను. ఈ మార్పులు కుటుంబ సరిహద్దులకు ఆవలి వైపున ఇతర ప్రజలను నష్టపరచుచున్నవి. దేవుడు కదులుచున్నాడు, పరిస్థితుల ద్వారా, చీకటి నుండి మంచిని వెలికి తీయుచూ.

కాబట్టి దేవునిలో మార్పు లేదు, ఆయన నేటికి మన చుట్టూ యున్న కంచెలను ఒక గొప్ప ఉద్దేశ్యముతో యోబు విషయమున ఆయన చేసిన మాదిరి ఎత్తుచున్నాడు. ఒక పైకెత్తబడిన కంచె ఒక మంచి ఉదాహరణ "రక్షణలు, అవి నా యాధీనమున ఉన్నవి" ప్రశ్న ఏమంటే "మనము ఆయనను నమ్ముచున్నామా?".

ప్రియ పాఠకులారా!
ఈ పుస్తకం మీ ఆధ్యాత్మిక జీవితాలకు ఎంతవరకు ఉపయోగకరంగా ఉంది?
దీని పట్ల మీ అభిప్రాయాన్ని తెలియజేయండి!
మా తదుపరి పుస్తక ప్రచురణల కొరకు ప్రార్థించండి.
**ప్రతుల కొరకు మా చిరునామాకు వ్రాయండి.**


**బ్రదర్ అనిల్‌కుమార్ అద్దేపల్లి**
**ఫెయిత్ వే కమ్యూనిటి ఔట్‌రీచ్ మిషన్ ఇండియా**
**డోర్ నెం. 7-97 సి, కాజిపాలెం (మండె)-522 329**
**పిట్టలవానిపాలెం మండలం, గుంటూరు జిల్లా**
**ఫోన్ : (08643) 258131**
**సెల్ : 9951183960**
ఇ మెయిల్ : zionfaith6@gmail.com